ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం


తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
శనివారం, 19 ఏప్రిల్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 120
పేజీలు: 08 | వెల: రూ.2:00

WWW.SAKSHYAM.COM



## జగదీప్ ధన్‌ఖడ్ వ్యాఖ్యలు అభ్యంతరకరం

### సుప్రీం తీర్పులపై కపిల్ సిబల్

న్యూఢిల్లీ,ఏప్రిల్18(సాక్ష్యం): సుప్రీంకోర్టు అథారిటీని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ప్రశ్నించడంపై కపిల్ సిబల్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ధన్‌ఖడ్ నుంచి ఇలాంటి వ్యాఖ్యలు రావడం తనను విచారానికి, దిగ్భ్రాంతితికి గురిచేసిందని అన్నారు. తమిళనాడు బిల్లులను క్లియర్ చేస్తూ సుప్రీంకోర్టు ఇటీవల కొన్ని కీలక వ్యాఖ్యలు చేసింది. గడువులోగా గవర్నర్లు, రాష్ట్రపతి బిల్లులు

మిగతా 2 లో..



## చారిత్రక కట్టడాలకు నష్టం చేయకూడదు

### పాతబస్తీలో మెట్రో నిర్మాణ పనులపై హైకోర్టు తదుపరి విచారణ 22వ తేదీకి వాయిదా

హైదరాబాద్,ఏప్రిల్18(సాక్ష్యం): హైదరాబాద్ లోని పాతబస్తీలో మెట్రో నిర్మాణ పనులపై హైకోర్టులో దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారణ జరిగింది. యాక్ట్ ఫర్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ అధ్యక్షుడు మహ్మద్ రహీం ఖాన్ వేసిన పిటిషన్‌పై

మిగతా 2 లో..

# ప్రపంచానికి అద్భుతమైన భవిష్యత్ నిర్మిద్దాం



జపాన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి బృందం హైదరాబాద్‌లో భారీ పెట్టుబడులను సాధించింది. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఐటీ సర్వీసుల్లో ప్రపంచంలో పేరొందిన ఎన్‌టీటీ డేటా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫస్ట్ క్లౌడ్ ప్లాట్‌ఫాం సంస్థ నెయిసా నెట్ వర్క్స్ సంయుక్తంగా హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ముందుకొచ్చాయి. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి దాదాపు రూ.10,500 కోట్ల పెట్టుబడితో ఈ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు త్రైపాక్షిక ఒప్పందం (ఎమ్ఓయూ) కుదుర్చుకున్నాయి.

- డేటా సెంటర్ హబ్‌గా బలపడుతున్నాం
- రాష్ట్రంలో అందుబాటులో ప్రతిభావంతులైన నిపుణులు
- డిజిటల్ సేవల్లో రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుంది
- భారీ పెట్టుబడుల ఒప్పందంపై సీఎం రేవంత్ రెడ్డి
- తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి
- ఇండియా-జపాన్ ఎకనామిక్ పార్టనర్‌షిప్
- జపాన్ పారిశ్రామిక, వ్యాపారవేత్తలతో రేవంత్ పిలుపు

## జపాన్ పర్యటనలో భారీ పెట్టుబడుల సాధన

- రూ. 10,500 కోట్లతో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు
- సీఎం రేవంత్ సమక్షంలో కుదిరిన ఒప్పందం

హైదరాబాద్,ఏప్రిల్18(సాక్ష్యం): జపాన్ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి బృందం హైదరాబాద్‌లో భారీ పెట్టుబడులను సాధించింది. రూ. 10,500 కోట్లతో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఎన్‌టీటీ-డేటా, నెయిసా సంస్థలు సంయుక్తంగా ఈ డేటా సెంటర్ క్లస్టర్‌ను ఏర్పాటు చేయనున్నాయి. టోక్యోలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో త్రైపాక్షిక ఒప్పందాలపై ప్రభుత్వ అధికారులు, సంస్థల ప్రతినిధులు సంతకాలు చేశారు. మరోవైపు రుద్రారంలో

మిగతా 2 లో..

హైదరాబాద్,ఏప్రిల్18(సాక్ష్యం): భారీ పెట్టుబడుల ఒప్పందంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయని అన్నారు. నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా, సింగిలో విండో అనుమతులను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. వీటితో పాటు రాష్ట్రంలో ప్రతిభావంతులైన నిపుణులు అందుబాటులో ఉండటంతో ఏఐ సంబంధిత డిజిటల్ సేవల్లో రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుందన్నారు. ఎడబ్ల్యూఎస్, ఎస్‌టీటీ, టిల్‌మన్ హెూల్డింగ్స్, సీటీఆర్ఎల్ఎస్ వంటి పెద్ద కంపెనీల డేటా సెంటర్ ప్రాజెక్టుల వరుసలో ఎన్‌టీటీ భారీ పెట్టుబడుల ఒప్పందంతో దేశంలో ప్రముఖ డేటా సెంటర్ హబ్‌గా హైదరాబాద్ స్థానం మరింత బలపడిందని అన్నారు. హైదరాబాద్‌లో నిర్మించబోయే ఈ సదుపాయం 400 మెగావాట్ల డేటా సెంటర్ క్లస్టర్, 25,000 జీపీయూలతో దేశంలోనే అత్యంత

మిగతా 2 లో..

# భగవద్గీత, నాట్యశాస్త్రానికి అంతర్జాతీయ గుర్తింపు

- యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు
- కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ పోస్ట్
- భారతీయులు గర్వించే విషయమన్న ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,ఏప్రిల్18(సాక్ష్యం): భారతీయ సంస్కృతి, వారసత్వానికి చరిత్రాత్మక గుర్తింపు లభించింది. శ్రీకృష్ణుడి బోధించిన భగవద్గీతతో పాటు భరతముని రచించిన నాట్యశాస్త్రానికి యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు లభించింది. ఈ విషయాన్ని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. భారతీయ జ్ఞాన సంపద, కళాత్మక ప్రతిభను యావత్ ప్రపంచం గౌరవిస్తోంది. ఈ రచనలు మన దేశంపై ప్రపంచ దృక్పథానికి, మన జీవన విధానానికి పునాదులు. ఇప్పటివరకు మన దేశం నుంచి 14 శాసనాలు.. యునెస్కో రిజిస్టర్‌లో చోటు దక్కించు కున్నాయని కేంద్రమంత్రి తన పోస్ట్‌లో వెల్లడించారు. దీనిపై ప్రధాని మోదీ స్పందించారు. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయం. గీత, నాట్యశాస్త్రాన్ని యునెస్కో రిజిస్టర్‌లో చేర్చడం.. మన జ్ఞాన సంపద, సంస్కృతికి లభించిన ఘనమైన గుర్తింపు. ఇవి శతాబ్దాలుగా మన నాగరికత, ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించాయి. ప్రపంచానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని మోదీ సంతోషం వ్యక్తం చేశారు. యుద్ధరంగంలో సోదరులు, గురువులు, బంధు జనులందరినీ చూసి ధనుర్బాణాలు విడిచి చతికిల పడిపోయిన అర్జునుడికి శ్రీకృష్ణుడు చేసిన బోధ- భగవద్గీత. ఇందులో 18 అధ్యాయాలు ఉన్నాయి. మనుషులు ప్రవర్తించవలసిన తీరు, పారలౌకికాన్ని పొందే విధానం రెండింటినీ శ్రీకృష్ణుడు బోధించాడు. ఇది ప్రతి భారతీయుడు గర్వించదగిన క్షణంగా అభివర్ణించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడూ గర్వించదగ్గ క్షణం. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

# భూభారతితో సమస్యలకు చెక్

- ధరణితో ఇష్టారీతిన భూ బదలాయింపులు
- పైసా ఖర్చు లేకుండా భూభారతిలో ఫిర్యాదులు
- తహసిల్దార్ పరిధిలో సమస్యలు పరిష్కారం
- ఉమ్మడి జిల్లాకు ఒక సిసిఎల్ఏ, ట్రిబ్యునల్ ఏర్పాటు
- భూభారతి అవగాహన సదస్సులో పొంగులేటి



ములుగు,ఏప్రిల్18(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం సామాన్య రైతులకు న్యాయం జరిగేవిధంగా ఉ ంటుందని, రైతుల కళ్లలో ఆనందం చూడటమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్మని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భూ భారతి కార్యక్రమంలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన భూ భారతి రెవన్యూ సదస్సుకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ, సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రామకృష్ణారావు, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ బుద్ధ ప్రకాష్ తదితరులు హాజరయ్యారు. భూ భారతి రెవెన్యూ సదస్సును ప్రారంభించిన అనంతరం మంత్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దేశానికి వెన్నముక రైతు అని, రైతు లేనిదే రాజ్యం లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైధరణి పోర్టల్ తీసుకువచ్చి గులాబీ నాయకులు ఇష్టా రీతిని వారి పేర్లపై వందల ఎకరాలు పట్టాలు చేయించుకుని, చట్టాన్ని చుట్టంగా మలుచుకుని రైతు బంధు

మిగతా 3 లో..

## మజ్లిస్ పార్టీ ఉచ్చులో కాంగ్రెస్, బీఆర్ఎస్

మూడు పార్టీలది తెలంగాణను ముంచే ఎజెండా

ఎమ్మెల్సీ సన్నాహక సమావేశంలో మంత్రి కిషన్‌రెడ్డి



హైదరాబాద్,ఏప్రిల్18(సాక్ష్యం): ప్రజలను దోపిడీ చేసి.. ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు పాల్పడి.. ప్రజల రక్తం తాగిన మజ్లిస్ పార్టీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు జీ హుజూరంటున్నాయని కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలపై కిషన్ రెడ్డి విర్శలు గుప్పించారు. ఈ మూడు పార్టీలు కలిసి తెలంగాణను ముంచే

మిగతా 3 లో..

# హైదరాబాద్‌లో వర్షబీభత్సం

- పలు ప్రాంతాల్లో భారీ వర్షం
- కొన్నిచోట్ల వడగళ్ల వర్షంతో ఈదురుగాలులు
- పలుచోట్ల కూలిన చెట్లు.. ట్రాఫిక్‌కు అంతరాయం
- అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం



హైదరాబాద్,ఏప్రిల్18(సాక్ష్యం): హైదరాబాద్ నగర పరిధిలో పలు ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం వర్షం కురిసింది. ఎస్ఆర్‌నగర్, బోరబండ, అమీర్‌పేట, పంజాగుట్ట, మధురానగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, కోఠి, సుల్తాన్‌బజార్, బేగంబజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, హిమాయత్‌నగర్, నారాయణగూడలో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వాన పడింది. మెహదీపట్నం, మాసబ్‌ట్యాంక్, కార్వాన్, బోయినపల్లి, తిరుమలగిరి, అల్వాల్, మారేడ్‌పల్లితో పాటు- కుత్బుల్లాపూర్ పరిసరాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం కురుస్తుంది. గుండ్లపోచంపల్లి, దుండిగల్, దూలపల్లి, బహదూర్‌పల్లి, మియాపూర్,

మిగతా 2 లో..



# సంపాదకీయం

## ప్రజా సమస్యలపై పోరాడేదెవరు ?

దేశంలో సమస్య ఏదైనా ఉద్యమించాల్సిన అసవరం ఏర్పడింది. ఆయా వర్గాలు తమ అవస్థలను తెలియ చేసేందుకు ఎక్కడిక్కడ ఉద్యమ రూపంలో ప్రభుత్వాలకు తెలియచేయాల్సి ఉంటుంది. ఎందుకంటే పార్లమెంట్, అసెంబ్లీలు అధికార పార్టీ, విపక్షాల సొంత ఎజెండాలతో నడుస్తున్నాయి. కేంద్రంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలతో పాటు, ఆయా రాష్ట్రాల్లో పాలక,ప్రతిపక్షాలు కూడా సొంత ఎజెండానే అనుసరిస్తున్నాయి. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై క్షేత్రస్థాయి పరిశీలన జరగడం లేదు. కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై అందరిదీ ఒకటేదారి. ఈ క్రమంలో జాతీయస్థాయి ఉద్యమం చేస్తేనే విపక్షాలను ప్రజలు నమ్ముతారు. అలాగే ఆయా రాష్ట్రాల్లో ప్రజారంజక పాలన అందిస్తేనే ఇది సాకారం అవుతుంది. తమ రాష్ట్రాల్లో నిరంకుశంగా వ్యవహరిస్తూ వస్తున్న ప్రాంతీయ పార్టీలు కేంద్రంపై యుద్ధానికి కదిలినా ప్రజలు నమ్మరని గుర్తించాలి. ఇడి కేసులపై ధర్నాలు చేస్తున్న కాంగ్రెస్ కూడా అసలు ప్రజా సమస్యలపై పోరాటం చేయడం లేదు. కేవలం తన రాజకీయ లబ్దికి అవసరమైన విషయాలపైనే పోరాటాలను, విమర్శలను ఎంచుకుంటోంది. అయితే ఇవన్నీ పక్కన పెట్టి ఉద్యమం చేయడానికి అడపాదడపా లెఫ్ట్ పార్టీలు రంగంలోకి దిగుతున్నా..వాటి బలం చాలడం లేదు. ఇప్పటికే లెఫ్ట్ పార్టీలతో పాటు, దాని అనుబంధ సంస్థలు,కార్మిక సంఘాలు వివిధరూపాల్లో పోరాటాలు చేస్తున్నాయి. ఆయా రాష్ట్రాల్లో సమస్యలను ఆధారం చేసుకుని ఉద్యమిస్తున్నాయి. ఈ దశలో ఇక ఉమ్మడిగా పోరు చేయడానికి అన్ని పార్టీలను కలుపుకుని పోవడానికి సిద్దం కావాలి. అయితే ఆయా రాష్ట్రాల్లో ఉన్న పరిస్థితుల కారణంగా కొంత వెనకడుగు తప్పడం లేదు. బెంగాల్లో మమతపై పోరాటం చేస్తున్న లెఫ్ట్ పార్టీలకు కాంగ్రెస్‌తో కలసిపోరాడలేక పోతున్నాయి. కేరళలో కూడా అలాంటి పరిస్థితులే ఉన్నాయి. అయితే స్థూలంగా స్థానిక సమస్యలపై పోరాటాలు చేసేలా ఆయా రాష్ట్రాల పరిస్థితులకు అనుగుణంగా నడుచుకోవడం అసవరమని అన్ని పార్టీలు గుర్తించాలి. అయితే ఆయా పార్టీల్లో ఉన్న అనైతిక్యతను క్యాష్ చేసుకోవాలని బిజెపి ఊస్తోంది. విపక్ష పార్టీలు పాలిస్తున్నా రాష్ట్రాల్లో నేతల అవినీతిపై కూడా బిజెపి కాచుకుని కూచుంది. ఇవన్నీ కూడా బిజెపికి కలసివచ్చేలా ఉన్నాయి. అయితే సమస్యల ఆధారంగా పోరాడాలని వివిధ పార్టీలు ముందుకు వస్తే ప్రజల మద్దతు తప్పకుండా లభిస్తుంది. ప్రధానంగా రైతాంగ, కార్మిక సమస్యలపై ఉద్యమించాల్సిన అవసరం దేశంలో ఏర్పడింది. ఎందుకంటే పెట్రో, గ్యాస్ ధరలు, నిత్యావసర ధరలు వంటివాటిపై పోరాడాల్సిన అసవరం నిరంతరంగా ఉంది. ఉత్తరాదిలో పది రాష్ట్రాల్లో రైతులు ఆందోళనకు దిగి కేంద్రానికి ముచ్చెమటలు పట్టించారు. గతంలో తమిళనాడు రైతులు కూడా ఢిల్లీ వేదికగా ఆందోళను దిగారు. అయితే రైతుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్రం విఫలమయ్యింది. సాగుచట్టాలను వెనక్కి తీసుకున్నా రైతు సంక్షేమానికి ఒక్క గట్టి నిర్ణయం కూడా తీసుకోలేదు. దీనిని ఆసరగా చేసుకుని రైతులను కలుపుకుని ఉద్యమించేందుకు రాజకీయ పార్టీలు ముందుకు వస్తున్నా..వారిలో నిజాయితీ కానరావడం లేదు. మోడీ పదేళ్ల పాలనలో దేశంలోని సామాన్య ప్రజల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ పరిస్థితులు దిగజారాయి. దేశంలో 50 శాతంపైబడి ప్రజానీకం వ్యవసాయంపై ఆధారపడుతున్నారు. అలాంటి వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టబడింది. రైతుల ఆదాయాలను రెట్టింపు చేస్తామని ప్రధాని మోడీ హామీలు అటకెక్కాయి. దేశంలో 42 శాతం రైతుల ఆత్మహత్యలు పెరిగాయని అంటున్నారు. గత పదేళ్ల యూపిఎ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలను బిజెపి ప్రభుత్వం మరింత దూకుడుగా అమలు చేస్తోందన్న విమర్శలు ఉన్నాయి. వ్యవసాయరంగం సంక్షోభంలో కూరుకు పోయిందన్న ఇమర్శలను రాజకీయ పార్టీలు పట్టించుకోవడం లేదు. దేశంలో రైతుల వద్ద భూములను వివిధ పరిశ్రమల అవసరాల కోసం బలవంతంగా లాక్కొంటున్న తీరును ఎండగట్టాల్సి ఉంది. దేశంలోని 80 శాతం కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికులున్నారు. ప్రజాస్వామ్య హక్కులపై దాడి కొనసాగుతోంది. ప్రజలను కుల, మత ప్రాతిపదికన విభజిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. కులగణన కూడా కేవలం రాజకీయ లబ్ది కోసం తప్ప మరోటి కాదు. నిరుద్యోగం పెరిగింది. ఉన్న ఉద్యోగాలు ఊడి పోతున్నాయి. విద్యా, వైద్యం, ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రైవేటీకరణ బలంగా నాటుకుంది. కార్పొరేట్ శక్తుల ప్రభావం ప్రభుత్వ పాలనలోకి చొచ్చుకొచ్చేందుకు తలుపులు తెరిచారు. మేక్ ఇన్ ఇండియా నినాదంలో పస లేదు. ఉన్న పరిశ్రమలే మూత పడుతున్నాయి. మొత్తంగా దేశంలో ప్రజలందరూ సమస్యలను ఎదుర్కొంటున్నారు. సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని ప్రజలు గుర్తించారు. ఈ మేరకు దగాపడ్డ వర్గాలను కలుపుకుని ఉద్యమించేందుకు ఉద్యుక్తులు కావాల్సి ఉంది. ప్రజలే తమ సమస్యలను ఎజెండాగా చేయాలి. ఆయా రంగాల్లో ఉన్న వారిని గుర్తించి సమస్యలపై జాతీయస్థాయి పోరాటాలు ఉధృతం చేయాలి. ఇందుకు కలసివచ్చే రాజకీయ పార్టీలను కూడా కలుపుకుని పోవాలి. ట్రంప్ సుంకాలు, ఉక్రెయిన్ యుద్ధం ఆర్థిక వ్యవస్థమీద తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఆర్థివేత్తలు అంటున్నారు. వృద్ధిరేటు తక్కువగా ఉండడం, ద్రవ్యోల్బణం అధికంగా ఉండడం, నిరుద్యోగం తీవ్రంగా ఉండడం నేటి పరిస్థితికి అద్దం పడుతోంది. ద్రవ్యోల్బణం కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు బాగా పెరిగాయి. మార్కెట్లమీద గుత్తాధిపత్యం కలిగివున్న బడా కార్పొరేట్లు ఆ పెరిగిన ధరలను వినియోగదారుల మీదకు నెడుతున్నారు. పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు ఊడిపోతున్నాయి. నిరుద్యోగం మరింత పెరుగుతోంది. పెరిగిన ధరల వలన కొనుగోలు శక్తి తగ్గుతోంది. పెట్రోలు, డీజెల్, గ్యాస్ వినియోగాన్ని తగ్గించకపోవడం వలన రవాణాఛార్జీలు పెరిగి ధరలు అమాంతంగా పెరిగి పోతున్నాయి. విపక్షాలు ఇప్పుడు ఈ సమస్యలపై దృష్టి సారించాలి.

## ప్రపంచానికి అద్భుతమైన భవిష్యత్ నిర్మిద్దాం



మొదటిపేజీ తరువాయి..

శక్తివంతమైన ఏఐ సూపర్ కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలను సమకూరుస్తుంది.



దేశంలో తెలంగాణను అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజధానిగా మార్చాలనే లక్ష్యానికి అనుగుణంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటుంది. ఎన్‌టీటీ డేటా, నెయిసా కంపెనీలు సంయుక్తంగా ఏఐ–ఫస్ట్ సొల్యూషన్స్‌ను అభివృద్ధి చేసేందుకు ఈ క్లస్టర్ కొత్త ఆవిష్కరణల కేంద్రంగా అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. రాష్ట్ర డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌కు ఇది దోహదం చేస్తుంది. హైదరాబాద్‌లో నిర్మించబోయే ఈ సదుపాయం 400 మెగావాట్ల డేటా సెంటర్ క్లస్టర్, 25,000 జీపీయూలతో దేశంలోనే అత్యంత శక్తివంతమైన ఏఐ సూపర్ కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలను సమకూరుస్తుంది. దేశంలో తెలంగాణను అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజధానిగా మార్చాలనే లక్ష్యానికి అనుగుణంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటుంది. ఎన్‌టీటీ డేటా, నెయిసా కంపెనీలు సంయుక్తంగా ఏఐ–ఫస్ట్ సొల్యూషన్స్‌ను అభివృద్ధి చేసేందుకు ఈ క్లస్టర్ కొత్త ఆవిష్కరణల కేంద్రంగా అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. రాష్ట్ర డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌కు ఇది దోహదం చేస్తుంది. మరోవైపు టోక్యోలో నిర్వహించిన ఇండియా – జపాన్ భాగస్వామ్య రోడ్‌షోలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. జపాన్‌లోని పలు దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో రాష్ట్ర బృందం సమావేశం అయింది. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని జపాన్ పారిశ్రామికవేత్తలను సీఎం ఆహ్వానించారు. వివిధ రంగాల్లో పెట్టుబడులకు అనుకూలతలను వివరించారు. లైఫ్ సైన్సెస్, జీసీసీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఏఐ డేటా సెంటర్లు, ఈవీ, టెక్స్‌టైల్స్, లాజిస్టిక్స్‌లో పెట్టుబడులు పెట్టాలని కోరారు.

ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవనం ప్రచార వీడియోలను రేవంత్ రెడ్డి బృందం ప్రదర్శించింది. భారత్, జపాన్ కలిసి ప్రపంచానికి అద్భుతమైన భవిష్యత్ నిర్మిద్దామని ఆయన పిలుపునిచ్చారు. మరోవైపు వికారాబాద్ జిల్లా రుద్రారంలో రూ.562 కోట్లతో మరో పరిశ్రమ ఏర్పాటుకు తోషిబా ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలోనే తోషిబా అనుబంధ సంస్థ టీటీడీఐ ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు చేశారు. విద్యుత్ సరఫరా, పంపిణీ రంగంలో పెట్టుబడులు, ఆవిష్కరణలకు ఈ ఒప్పందం జరిగింది. రుద్రారంలో ఇప్పటికే ఈ సంస్థ రెండు ఫ్యాక్టరీలను నిర్వహిస్తోంది.

తెలంగాణలో పెట్టుబడులు పెట్టి అభివృద్ధి చెందాలని జపాన్ పారిశ్రామిక, వ్యాపారవేత్తలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం పలికారు. టోక్యోలోని హోటల్ ఇంపీరియల్‌లో జరిగిన ఇండియా– జపాన్ ఎకనామిక్ పార్టనర్‌షిప్ రోడ్‌షోలో తెలంగాణ రాష్ట్ర అధికారిక బృందం పాల్గొని, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించింది. వివిధ రంగాలకు చెందిన దాదాపు 150 మందికి పైగా జపాన్ పారిశ్రామికవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ రోడ్ షోలో మాట్లాడిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జపాన్ పారిశ్రామికవేత్తలు తెలంగాణలో పెట్టు–బడులు పెట్టేందుకు రావాలని సాదరంగా ఆహ్వానించారు. దేశంలోనే కొత్త రాష్ట్రం.. అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న తెలంగాణ మీకు హృదయపూర్వకంగా స్వాగతం పలుకుతోంది.. జపాన్‌ను ఉదయించే సూర్యుడి దేశం అని పిలుస్తారు. మా ప్రభుత్వ నినాదం 'తెలంగాణ రైజింగ్'. ఈ రోజు తెలంగాణ జపాన్‌లో ఉదయిస్తోంది,' అన్నారు.టోక్యో చాలా గొప్ప నగరం. ఇక్కడి మౌలిక సదుపాయాలు, పర్యావరణ పరిరక్షణ, ఆవిష్కరణలు అద్భుతం. జపాన్ ప్రజలు సౌమ్యులు, మర్యాదస్తులు, క్రమశిక్షణ కలిగినవారు. మీ నుంచి నేను ఎంతో నేర్చుకున్నాను. హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడానికి టోక్యో నుంచి చాలా నేర్చుకున్నాను,..' అని అన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నైపుణ్యం గల ప్రతిభ, స్థిరమైన విధానాలను ప్రజా ప్రభుత్వం అందిస్తుందని జపాన్ వ్యాపారవేత్తలకు మాటిచ్చారు. లైఫ్ సైన్సెస్, గ్లోబల్ కెపాబులిటీ– సెంటర్లు, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ వెహికిల్స్, టె–క్స్‌టైల్స్, ఏఐ డేటా సెంటర్లు, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో పెట్టు–బడులు పెట్టాలని.. భారత్, జపాన్ కలిసికట్టు–గా ప్రపంచానికి అద్భుతమైన భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భారత రాయబారి సిబి జార్జ్ భారత్–జపాన్ మధ్య బలపడుతున్న ఆర్థిక సంబంధాల గురించి మాట్లాడారు. జెట్రో (జపాన్ ఎక్స్‌టర్నల్ ట్రేడ్ ఆర్గనైజేషన్) బెంగళూరు డైరెక్టర్ జనరల్ తోషిహిరో మిజుటానీ మాట్లాడుతూ.. తెలంగాణతో సహకారాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలోనే మొదటి నెట్ జీరో ఇండస్ట్రియల్ సిటీ–గా హైదరాబాద్లో నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ, దేశంలోనే అద్భుతంగా నిర్మించ తలపెట్టిన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ పై ప్రచార వీడియోలను రాష్ట్ర ప్రభుత్వం ఈ వేదికపై ప్రదర్శించింది. ఎలక్ట్రానిక్స్, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎలక్ట్రిక్ వెహికిల్స్, టెక్స్ టైల్స్, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాల్లో జపాన్ కంపెనీలకు తెలంగాణలో పెట్టు–బడులకు ఉన్న అనుకూలతలు, అవకాశాలను రాష్ట్ర వాణిజ్య పరిశ్రమల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ వివరించారు. రోడ్‌షో తర్వాత తెలంగాణ ప్రతినిధి బృందం మరియు జపాన్‌లోని పలు దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో ముఖాముఖి సమావేశమైంది.

## జపాన్ పర్యటనలో భారీ పెట్టుబడుల సాధన

మొదటిపేజీ తరువాయి..

రూ.562 కోట్లతో మరో పరిశ్రమ ఏర్పాటుకు తోషిబా ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలోనే తోషిబా అనుబంధ సంస్థ టీటీడీఐ ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు చేశారు. విద్యుత్ సరఫరా, పంపిణీ రంగంలో పెట్టుబడులు, ఆవిష్కరణలకు ఈ ఒప్పందం జరిగింది. రుద్రారంలో ఇప్పటికే ఈ సంస్థ రెండు ఫ్యాక్టరీలను నిర్వహిస్తోంది. ఈ భారీ పెట్టుబడులపై సీఎం రేవంత్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలు భారీగా పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయి. నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పెట్టు–బడులు వస్తున్నాయి. తెలంగాణలో సింగిల్ విండో అనుమతులను ప్రభుత్వం ఇస్తోంది. నిపుణులు ఉన్నందున ఏఐ డిజిటల్ సేవల్లో తెలంగాణ అగ్రగామిగా నిలుస్తోంది. ఎన్‌టీటి భారీ పెట్టుబడులతో డేటా సెంటర్ హబ్‌గా హైదరాబాద్ స్థానం సుస్థిరంగా ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఐటీ సర్వీసుల్లో ప్రపంచంలో పేరొందిన ఎన్‌టీటీ– డేటా, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫస్ట్ క్లౌడ్ ప్లాట్‌ఫాం సంస్థ నెయిసా నెట్ వర్క్స్ సంయుక్తంగా హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ముందుకొచ్చాయి. టోక్యోలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. దేశంలో అతిపెద్ద ఏఐ కంప్యూట్ మౌలిక సదుపాయం హైదరాబాద్‌లో నిర్మించబోయే ఈ సదుపాయం 400 మెగావాట్ల డేటా సెంటర్ క్లస్టర్. 25,000 జీపీయూలతో దేశంలోనే అత్యంత శక్తివంతమైన ఏఐ సూపర్ కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలను సమకూరుస్తుంది. దేశంలో తెలంగాణను అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజధానిగా మార్చాలనే లక్ష్యానికి అనుగుణంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటుంది. 500 మెగావాట్ల వరకు గ్రిడ్, పునరుత్పాదక విద్యుత్తు మిశ్రమంతో ఈ క్లస్టర్ నిర్వమిస్తారు. లిక్విడ్ ఇమ్మర్షన్ వంటి అత్యాధునిక కూలింగ్ టెక్నాలజీలను అవలంబిస్తారు. ఈ ప్రాజెక్టును అత్యున్నత ఈఎస్‌జీ (ఎన్విరాన్‌మెంటల్, సోషల్, గవర్నెన్స్) ప్రమాణాలతో అభివృద్ధి చేస్తారు. ఈ క్యాంపస్ తెలంగాణలోని విద్యా సంస్థల భాగస్వామ్యంతో ఏఐ ప్రతిభను పెంపొందిస్తుంది. రాష్ట్ర డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌కు దోహదం చేస్తుంది. ఈ భారీ పెట్టుబడుల ఒప్పందంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయని అన్నారు. నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా, సింగిలో విండో అనుమతులను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. వీటితో పాటు రాష్ట్రంలో ప్రతిభావంతులైన నిపుణులు అందుబాటులో ఉండటంతో ఏఐ సంబంధిత డిజిటల్ సేవల్లో రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుందన్నారు. ఎడబ్ల్యూఎస్, ఎస్‌టీటీ–, టిల్‌మన్ హోల్డింగ్స్, సీటీఆర్ఎల్ఎస్ వంటి పెద్ద కంపెనీల డేటా సెంటర్ ప్రాజెక్టుల వరుసలో ఎన్‌టీటీ భారీ పెట్టుబడుల ఒప్పందంతో దేశంలో ప్రముఖ డేటా సెంటర్ హబ్ గా హైదరాబాద్ స్థానం మరింత బలపడిందని అన్నారు. టోక్యోలో ప్రధాన కార్యాలయం కలిగిన ఎన్‌టీటీ– డేటా, ఐటీ సేవలు, డేటా సెంటర్లు, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ లో పేరొందిన కంపెనీ. 50 కంటే ఎక్కువ దేశాల్లో 193,000 మంది ఉద్యోగులతో, ప్రపంచంలోని టాప్ 3 డేటా సెంటర్ ప్రొవైడర్లలో ఈ కంపెనీ ఒకటి. పబ్లిక్ సర్వీసెస్, బీఎఫ్ఎస్ఐ, హెల్త్‌కేర్, మాన్యుఫాక్చరింగ్, టెలికాం వంటి రంగాలకు ఈ సంస్థ సేవలు అందిస్తుంది.

## చారిత్రక కట్టడాలకు నష్టం చేయకూడదు

మొదటిపేజీ తరువాయి..

న్యాయస్థానం విచారణ జరిపింది. మెట్రో నిర్మాణం వల్ల చారిత్రక కట్టడాలు దెబ్బతింటున్నాయని ఫౌండేషన్ తన పిటిషన్‌లో పేర్కొంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏఏజీ వాదనలు వినిపించారు. పురావస్తుశాఖ గర్తించిన చారిత్రక కట్టడాలకు నష్టం లేకుండా చూస్తున్నామని ఈ సందర్భంగా ఏఏజీ కోర్టుకు వివరించారు. చారిత్రక కట్టడాలను కూలగొట్టడం లేదని అన్నారు. పరిహారం చెల్లించాకే స్థలాలు సేకరించి నిర్మాణాలు చేపడతామని తెలిపారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయడానికి ఏఏజీ టైం కోరారు. ధర్మాసనం స్పందిస్తూ మెట్రో నిర్మాణ పనుల్లో భాగంగా చారిత్రక కట్టడాలకు ఎలాంటి నష్టం చేయకూడదని సూచనలు చేసింది. పురావస్తుశాఖ గుర్తించిన చారిత్రక కట్టడాల వద్ద ఎలాంటి పనులు చేపట్టకూడదని ఆదేశించింది. ఈ నెల 22 లోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించిన ఉన్నత న్యాయస్థానం పిటిషన్‌పై తదుపరి విచారణను 22కి వాయిదా వేసింది.మహాత్మాగాంధీ బస్ స్టేషన్ నుంచి చంద్రాయణ్‌గుట్ట వరకు చేపడుతున్న మెట్రో రైలు నిర్మాణం వల్ల చారిత్రక కట్టడాలకు ముప్పు ఏర్పడుతుందని మహ్మద్ రహీం ఖాన్ పేర్కొన్నారు. మెట్రో మార్గానికి సమీపంలో చార్మినర్, ఫలక్‌నుమా ప్యాలెస్‌తో పాటు పురానా హవేలీ, మొఘల్‌పుర సమాధుల వంటి చారిత్రక కట్టడాలున్నాయని ఆయన తెలిపారు. తెలంగాణ హెరిటేజ్ చట్టం 2017 ప్రకారం చారిత్రక కట్టడాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన పేర్కొన్నారు. మెట్రో రైలు నిర్మాణ పనులను ఆపేలా ఆదేశాలివ్వాలని ప్రజాప్రయోజన వ్యాజ్యంలో కోరారు.మెట్రో రైలు నిర్మాణానికి సంబంధించిన పూర్తి వివరాలను సమర్పించాలని, చారిత్రక కట్టడాలను పరిరక్షించడానికి ఎలాంటి చర్యలు చేపడుతున్నారో నివేదిక సమర్పించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని పిటిషనర్ కోరారు. హైకోర్టు లేదా నిపుణుల కమిటీ ఆమోదం తర్వాత మెట్రో రైలు పనులు ప్రారంభించేలా ఆదేశాలు జారీ చేయాలని మహ్మద్ రహీం తన ప్రజాప్రయోజన వ్యాజ్యంలో పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి, మెట్రో రైలు ఎండీ, వక్ఫ్‌బోర్డు సీఈఓను ప్రతివాదులుగా చేర్చారు.

## జగదీప్ ధన్‌ఖడ్ వ్యాఖ్యలు అభ్యంతరకరం

మొదటిపేజీ తరువాయి..

క్లియర్ చేయాలని పేర్కొంది. అయితే సుప్రీం వ్యాఖ్యలను ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ప్రశ్నించడం ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. ధన్‌ఖడ్ వ్యాఖ్యలపై సీనియర్ న్యాయవాది, రాజ్యసభ ఎంపీ కపిల్ సిబల్ తాజాగా కౌంటర్ ఇచ్చారు. అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఈ



సందర్భంగా ఆయన ప్రస్తావించారు. రాష్ట్రపతిని ఆదేశించే విధంగా న్యాయ వ్యవస్థ వ్యహరించడాన్ని జగ్‌దీప్ ధన్‌ఖడ్ వ్యతిరేకించారు. రాజ్యాంగంలోని 142వ అధికరణ ద్వారా సుప్రీంకోర్టుకు ప్రత్యేక అధికారాలు వర్తిస్తాయని, అయితే ఆ అధికరణ ప్రజాస్వామ్య వ్యవస్థలపై న్యూక్లియర్ మిస్సైల్స్ తరహాలో వాడుతున్నారని ఆరోపించారు. డెడ్‌లైన్ ప్రకారం పనిచేయాలని రాష్ట్రపతిని ఆదేశించడం సరికాదన్నారు. జడ్జీలే శాసనసభ వ్యవహారాలు చూస్తున్నట్టు-, ఎగ్జిక్యూటివ్ ఆదేశాలు అమలు చేస్తుటు-÷-న్న, సూపర్ పార్లమెంటు-ను నడిపిస్తున్నట్టు- ఉఒదన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 145(3) ప్రకారం మాత్రమే రాజ్యాంగాన్ని ప్రశ్నించే హక్కు ఉఒటు-ఒదని, ఇందుకు ఐదు, అంతకుమించి ఎక్కువ మంది జడ్జీలతో ధర్మాసనం ఏర్పాటు- చేయాలని అన్నారు.

## విద్యార్థుల వీసాల రద్దులో 50శాతం భారతీయులే

### ఆందోళన వ్యక్తంచేసిన కాంగ్రెస్ పార్టీ
### అమెరికా దృష్టికి తీసుకెళ్లాలన్న జైరామ్ రమేశ్

న్యూఢిల్లీ,ఏప్రిల్18(సాక్ష్యం): అమెరికాలోని విదేశీ విద్యార్థుల వీసాలను ట్రంప్ యంత్రాంగం పెద్ద మొత్తంలో రద్దు చేస్తున్న క్రమంలో కేంద్రం జోక్యం చేసుకోవాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అమెరికా ప్రభుత్వం రద్దు చేసిన వీసాల్లో 50 శాతం భారతీయ విద్యార్థులవేనని ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఈ అంశాన్ని కేంద్ర విదేశాంగశాఖ మంత్రి జై శంకర్ అమెరికా దృష్టికి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు 327 వీసా రద్దు కేసులు తమకు అందినట్లు అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ తాజాగా ప్రకటన జారీ చేసింది. ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ ఆందోళన వ్యక్తంచేసింది. అమెరికన్



ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్‌కు అందిన నివేదికల ప్రకారం ప్రభుత్వం రద్దు చేసిన 327 వీసాల్లో 50శాతం భారతీయులు ఉన్నారని.. అయితే వారి వీసా రద్దుకు సరైన కారణాలు పేర్కొనలేదని జైరాం రమేశ్ పేర్కొన్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తున్నారని అన్నారు. ఇటువంటి చర్యల వల్ల విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. నివేదిక ప్రకారం.. వీసాలు రద్దు చేసిన విద్యార్థుల్లో 50శాతం మంది భారత్‌కు చెందినవారు కాగా 14శాతం మంది చైనా దేశీయులు. తర్వాతి స్థానాల్లో దక్షిణ కొరియా, నేపాల్, బంగ్లాదేశ్ విద్యార్థులు ఉన్నారు. దీనిపై ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ మాట్లాడుతూ.. డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్, ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అంతర్జాతీయ విద్యార్థులను లక్ష్యంగా చేసుకున్నాయని పేర్కొంది. ఈవిషయంపై భారత విదేశాంగ శాఖ నుంచి ఎటు–వంటి స్పందన లేదు. చట్టబద్దమైన పత్రాలు లేని విద్యార్థులను దేశం నుంచి బహిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలుమార్లు పేర్కొన్నారు. తాజాగా ట్రంప్ యంత్రాంగం పలు యూనివర్సిటీలలోని విద్యార్థుల వీసాలను రద్దు చేసింది. విదేశాంగ శాఖ తీసుకున్న ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ విదేశీ విద్యార్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అకస్మాత్తుగా వీసాలు రద్దు చేయడంతో చదువులు కొనసాగించలేకపోతున్నామని.. తమ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. కాగా నిరసన కార్యక్రమాలలో పాల్గొనని వారి వీసాలు కూడా రద్దయినట్లు– కళాశాలలు పేర్కొంటున్నాయి. వీసాల రద్దుకు అధికారులు సరైన కారణాలు కూడా తెలియ జేయట్లేదని విద్యార్థులు వాపోయారు.

## హైదరాబాద్‌లో వర్షబీభత్సం



మొదటిపేజీ తరువాయి..

నానక్‌రామ్‌గూడలో వానపడుతున్నది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, చైతన్యపురి, దిల్‌షుఖ్‌నగర్, మియాపూర్, గచ్చిబౌలి, హైదరాబాద్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తుందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నాంపల్లి రెడ్‌హిల్స్‌లో రోడ్డుపై ఓ భారీ వృక్షం కూలిపోయి



వనస్థలీపురం తదితర ప్రాంతాల్లో వానకురిసింది. గాంధీ భవన్ ప్రాంతంలో భారీ చెట్టు నేలకూలింది. చంపాపేట, సైదాబాద్, సరూర్‌నగర్‌తో ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. వర్షం కారణంగా పలు ప్రాంతాల్లో కరెంటు సరఫరా నిలిచిపోయింది. మరో వైపు వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులుపడ్డారు. ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ట్రాన్స్‌ఫార్మర్‌పై పడింది. దీంతో అది ఒక్కసారిగా పేలిపోయింది. అస్మాన్‌గఢ్ విద్యుత్ డివిజన్ పరిధిలో 67 ఫీడర్లు ట్రిప్ అయ్యాయి. పలు ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో జాప్యం చోటు– చేసుకుంది. బషీర్‌బాగ్‌లో పీజీ లా కాలేజ్ ఎదుట రోడ్డుపై ఓ చెట్టు కూలిపోయింది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ట్యాంక్ బండ్ నుంచి లోయర్ ట్యాంక్‌బండ్ వెళ్లే రోడ్డులో చెట్టు– కూలిపోయి.. వాహనాలు భారీగా నిలిచిపోయాయి. లంగర్ హౌస్ బాపునగర్ కాలనీలో చెట్టు కూలి.. రెండు విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. వర్షానికి భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. కొన్ని చోట్ల గాలి వానకు చెట్లు విరిగిపడ్డాయి.దీంతో రోడ్డు మార్గాన వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ , ఖైరతాబాద్, లక్డీకపూల్, పంజాగుట్ట, సికింద్రాబాద్,కూకట్ పల్లి, బషీర్ బాగ్, అల్వాల్, బాల్ నగర్ , ఎరియాల్లో గాలి దుమారం, రాళ్ళ వాన పడింది. గచ్చిబౌలి, హైటెక్ సిటీ–, కొండాపూర్, భారీ వర్షానికి ఎక్కడిక్కడ నీళ్లు నిలిచిపోయాయి. భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఒక్కసారిగా మారిన వాతావరణంతో పలు చోట్ల గాలి వాన కురిసింది. నగరంపై క్యుములో నింబస్ మేఘాలు ఆవరించాయి. సాయంత్రం 5 గంటల వరకు ఎండగా ఉన్న వాతావరణం.. ఒక్కసారిగా మారిపోయింది. చిమ్మ చీకట్లు అలుముకున్నాయి. దట్టమైన మేఘాలతో పగలే చీకట్లు అన్నట్లుగా వాతావరణం మారిపోయింది. ఈ నేపథ్యంలో సహాయక చర్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జీహెచ్ఎంసీ అధికారులను అప్రమత్తం చేశారు. కూలిన చెట్లను వెంటనే తొలగించాలని డీఆర్ఎఫ్ సిబ్బందిని ఆదేశించారు. ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మరోసారి భారీ వర్షం పడే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో రోడ్లపై నీరు నిలిస్తే వెంటనే తొలగించాలని పొన్నం సూచించారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మంత్రి కోరారు.

## దివంగత అధ్యక్షుడు జిమ్మీకార్టర్‌పై ప్రేలాపన

### జో బైడెన్ చెత్త అధ్యక్షుడని గుర్తించాడని వ్యాఖ్య

వాషింగ్టన్,ఏప్రిల్18(సాక్ష్యం): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మాజీ అధ్యక్షుడి మరణంపై అనుచితంగా మాట్లాడారు. అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ పరిపాలన గురించి మాట్లాడుతూ ఇటీ–వల మరణించిన మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ మరణంపై ట్రంప్ అవహేళనగా మాట్లాడారు. జో బైడెన్ తన కంటే 'చెత్త' అధ్యక్షుడు అని తెలుసుకుని జిమ్మీ కార్టర్ సంతోషంగా కన్నుమూశారని వ్యాఖ్యానించారు. గురువారం ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీతో కలిసి ఓవల్ ఆఫీసులో విలేకర్లతో మాట్లాడుతూ ట్రంప్ ఈ అనుచిత వ్యాఖ్యలు చేశారు. జో బైడెన్ పరిపాలన చాలా భయంకరమైందన్నారు. ఎన్నికల్లో ప్రజలను మోసం చేయడంలో సమర్థులని వ్యాఖ్యానించారు. ఆ అసమర్థులు ప్రజలకు ఏమీ చేయలేకపోయారని ధ్వజమెత్తారు. అమెరికా చరిత్రలోనే బైడెన్‌ది చెత్త పరిపాలన అంటూ మండిపడ్డారు. జిమ్మీ కార్టర్ కంటే బైడెన్ అధ్వానంగా పరిపాలించారని.. ఈ విషయం తెలుసుకుని కార్టర్ సంతోషంగా కన్నుమూశారని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా 39వ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ బాధ్యతలు నిర్వర్తించారు. గతేడాది డిసెంబరు 29న ఆయన మరణించారు. జనవరిలో జరిగిన అంత్యక్రియలకు ట్రంప్‌తో సహా పలువురు మాజీ అధ్యక్షుల దంపతులు హాజరయ్యారు.

## మజ్లిస్ పార్టీ ఉచ్చులో కాంగ్రెస్, బీఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి..

ఎత్తుగడలు వేస్తున్నాయని ఆయన ఆరోపించారు. శుక్రవారం బేగంపేట హరిత ప్లాజాలో జరిగిన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని.. పార్టీ నాయకులు, శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎందుకు పోటీ– చేయడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మజ్లిస్ పార్టీకి వంగి వంగి సలాం కొడుతున్న రాహుల్ గాంధీ, కేసీఆర్‌లకు బీజేపీని విమర్శించే నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు. రజాకార్ల వారసత్వాన్ని పొందిన మజ్లిస్ పార్టీకి వ్యతిరేకంగా జాతీయ వాద భావనతో బీజేపీ పోటీ– చేస్తోందని వివరించారు. మజ్లిస్ పార్టీ,రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన స్వాతంత్య్ర సమరయోధులు, ఉ




ద్యమకారుల వారసత్వాన్ని బీజేపీ కొనసాగిస్తోందని గుర్తు చేశారు. మజ్లిస్ పాత బస్తీకే మాత్రమే పరిమితం కాలేదని.. ఆ పార్టీ ప్రస్తుతం తెలంగాణలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో చాప కింద నీరులా విస్తరిస్తోందంటూ ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీని ఓడించాలనే లక్ష్యంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మజ్లిస్ పార్టీకి విజయాన్ని కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఈ మూడు పార్టీలు ఒకే తానుముక్కలుగా కలిసి పని చేస్తున్నాయన్నారు. ఈ ఎన్నికల్లో మజ్లిస్‌ను గెలిపించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ ప్రజలు చైతన్యంగా ఆలోచించక పోతే,మళ్లీ రజాకార్ల పాలన లాంటి పరిస్థితులు దాపురించే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మజ్లిస్ పార్టీ నాయకులు.. పాత బస్తీలోని హిందువుల ఇళ్లను స్వాధీనం చేసుకుని ప్రజలను ఖాళీ చేయించిన ఘటనలు చాలానే ఉన్నాయన్నారు. తెలంగాణను, హైదరాబాద్‌ను బలి చేసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వెనుకాడడం లేదన్నారు. ప్రజలను జాగృతం చేయాలనే పవిత్ర ఉద్దేశంతోనే హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పోటీ– చేస్తోందని చెప్పారు. మాకు గెలుపు ఒక్కటే ముఖ్యం కాదని.. హైదరాబాద్‌ను రక్షించడం కూడా ప్రధాన లక్ష్యమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. మజ్లిస్ పార్టీ మతోన్మాదం, గూండాయిజాన్ని ఎదుర్కొంటూ బీజేపీ ధర్మయుద్ధం చేస్తోందన్నారు. బీఆర్ఎస్ హయాంలో హైటెక్ సిటీ–లో రంగులు వేసి అభివృద్ధి అంటూ ప్రచారం చేశారు. కానీ అభివృద్ధి పేరు చెప్పి ఎక్కడైతే రియల్ ఎస్టేట్ వ్యాపారం ఎక్కువ ఉందో అక్కడే పనులు జరిగాయని ఆరోపించారు. ఇరు–కై–న రోడ్లు సైతం నిర్మించారన్నారు. జీహెచ్ఎంసీ స్థితి దారుణంగా మారిందని.. వీధిలైట్లు– కొనడానికి డబ్బుల్లేని స్థితికి దిగజారి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పనితీరు అసమర్థంగా ఉందని.. పౌర సేవల మెరుగుదలకు నిధులు సైతం పెరగడం లేదన్నారు. మజ్లిస్ పార్టీ నుంచి నగరాన్ని రక్షించాలంటే.. చైతన్యంతో ఓటు– వేయాలని ప్రజలకు ఆయన సూచించారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వచ్చినపుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ నాయకులు విదేశీ పెట్టు–బడుల గురించి చెబుతున్నారు..కానీ అవి ఎక్కడికి వెళ్లాయని ప్రశ్నించారు. మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్థిక, పన్నుల సంస్కరణలు ఉగ్రవాదం, మతోన్మాదాన్ని అరికట్టడంతోపాటు– సమర్థవంతమైన విదేశాంగ విధానం.. ఇలా అన్నింటిలో ప్రగతి కనిపిస్తోందని చెప్పారు. గతంలో విద్యుత్ కోసం రైతులు మోటార్ల దగ్గర నిద్రించాల్సి వచ్చేదని..మోదీ పాలనలో విద్యుత్ కోతల్లేని దేశంగా మారిందన్నారు. సనత్ నగర్,మల్కాజ్‌గిరి,దిల్‌సుఖ్‌నగర్, గౌలిపుర,చార్మినార్,నాంపల్లి, సోమాజిగూడ, ఖైరతాబాద్,కూకట్ పల్లి తదితర ప్రాంతాల్లో ప్రజల సౌకర్యాలు మెరుగుపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గౌతం రావు గారిని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త ఐకమత్యంగా కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. మజ్లిస్ పార్టీ ఇప్పుడేం ఓల్డ్ సిటీ–కి మాత్రమే పరిమితం కాలేదని, తెలంగాణ వ్యాప్తంగా విస్తరిస్తూ కుట్రలు చేస్తున్నదని ఆయన ఆరోపించారు.

## దళిత విద్యార్థులు వివక్షను ఎదుర్కోరాదు

### రోహిత్ వేముల చట్టాన్ని రూపొందించండి
### కర్నాటక సీఎం సిద్దరామయ్యకు రాహుల్ లేఖ

న్యూఢిల్లీ,ఏప్రిల్18(సాక్ష్యం): ఆత్మహత్య చేసుకున్న సెంట్రల్ వర్సిటీ విద్యార్థి రోహిత్ వేముల పేరు అందరికీ గుర్తుండే ఉంటుంది. గతంలో పలు కారణాలతో హెచ్‌సీయూలో ఆత్మహత్యకు పాల్పడ్డ దళిత విద్యార్థి రోహిత్ వేముల పేరును చాలా కాలం తర్వాత కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రస్తావించారు. విద్యావ్యవస్థలో నేటికి బలహీన వర్గాలు కుల వివక్షను ఎదుర్కొంటున్నాయని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దళిత విద్యార్థులెవరూ అటువంటి వివక్షను ఎదుర్కోకుండా ఉండాలంటే 'రోహిత్ వేముల' చట్టాన్ని రూపొందించాలని.. రాష్ట్రంలో ఈ చట్టాన్ని అమలు చేయాలని కర్ణాటక సీఎం సిద్ధరామయ్యకు సూచించారు. ఈ మేరకు కర్ణాటక సీఎంకు రాహుల్ గాంధీ లేఖ రాశారు. నేటికి కూడా మన విద్యావ్యవస్థలో దళిత, ఆదివాసీ, ఓబీసీ వర్గాలకు చెందిన లక్షలాది మంది విద్యార్థులు ఇటువంటి వివక్షను ఎదుర్కోవడం సిగ్గుచేటు. వెనుకబడిన వర్గాల బిడ్డగా అంబేద్కర్ ఎదుర్కొన్న కష్టాన్ని మరే బిడ్డా ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవాలి. కొందరు వ్యక్తులు చూపిన వివక్షతో రోహిత్ వేముల, పాయల్ తడ్వి, దర్శన్ సోలంకి వంటి మంచి భవిష్యత్తు ఉన్న యువకులు



ప్రాణాలు కోల్పోయారు. ఇకనైనా ఈ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని రాహుల్ గాంధీ లేఖలో పేర్కొన్నారు. వేముల రోహిత్ 2016లో ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఆత్మహత్యకు యూనివర్సిటీ అధికారులు, ఇతర విద్యార్థి సంఘాలే కారణమనే ఆందోళనలు సాగాయి. దేశవ్యాప్తంగా అనేక రాజకీయపార్టీలు స్పందించాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ రెండుసార్లు హైదరాబాద్‌కు వచ్చి వెళ్లారు. పోలీసులు దర్యాప్తు చేసి 2023 నవంబరులో తుది నివేదిక రూపొందించారు.గతేడాది మార్చి 21న దర్యాప్తు అధికారి ఆ నివేదికను న్యాయస్థానానికి సమర్పించారు. అతని ఆత్మహత్యకు ఎవరూ కారణం కాదని హైకోర్టుకు పోలీసులు తెలియజేశారు. అలాగే అతను ఎస్సీ అనేందుకు ఎటువంటి ఆధారాలు కూడా లేవని, బీసీ వడ్డెర కులానికి చెందినవాడని పేర్కొన్నారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు పలు పిటిషన్లలో విచారణను ముగించింది. అనంతరం అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ ఈ కేసుపై పునఃదర్యాప్తు కొనసాగించాలని ఆదేశించింది. పోలీసులు విచారణ ప్రారంభించారు. ఈ క్రమంలో రాహుల్ కర్నాటక సిఎం సిద్దరామయ్యకు లేఖ రాయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

వెనుకబడిన వర్గాల బిడ్డగా అంబేద్కర్ ఎదుర్కొన్న కష్టాన్ని మరే బిడ్డా ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవడానికి సిద్ధరామయ్య కృషి చేస్తారని తాను నమ్ముతున్నట్లు రాహుల్ పేర్కొన్నారు. కొందరు వ్యక్తులు చూపిన వివక్షతో రోహిత్ వేముల, పాయల్ తడ్వి, దర్శన్ సోలంకి వంటి మంచి భవిష్యత్తు ఉన్న ఎందరో యువకులు ప్రాణాలు కోల్పోయారని.. ఇకనైనా ఇటువంటి హత్యలకు ముగింపు పలకాల్సిన సమయం ఆసన్నమైందని రాహుల్ అన్నారు.



# భూభారతితో సమస్యలకు చెక్

మొదటిపేజీ తరువాయి..

పొందారు తప్పా సామన్య పేదరైతుకు న్యాయం జరిగిన దాఖలాలు లేవన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఏర్పడగానే ధరణి పోర్టల్ ను బంగాళాఖాతంలో కలిపి సామాన్య రైతుకు శాశ్వత పరిష్కారం అయ్యే విధంగా భూ భారతి చట్టం తీసుకువస్తామని హామీ ఇచ్చిన మేరకు భూ భారతి చట్టం తీసుకువచ్చామని అన్నారు. పైలట్ ప్రాజెక్టుగా ములుగు జిల్లాలోని వెంకటాపూర్ మండలాన్ని ఎంచుకున్నట్లు– తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సాదా బైనామాద్వారా రైతులు పెట్టుకున్న దరఖాస్తులు రాష్ట్ర వ్యాప్తంగా 9 లక్షల 24 వేలు ఆన్‌లైన్ లో ఉన్నాయని, అన్నింటికీ భూ భారతిలో అవకాశం కల్పించి రైతులకు న్యాయం జరిగేవిధంగా కృషి చేస్తామన్నారు. పేదల ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా భూ భారతి చట్టం రూపొందించి, చట్టం చేసిన 90 రోజుల్లోనే విధి, విధానాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భూ భారతి పోర్టల్‌లో రైతు సమస్యలపై దరఖాస్తు చేస్తే ముందుగా తహశీల్దార్ పరిధిలో ఉంటుందని, తహశీల్దార్ చేయకపోతే ఆర్డిఓ, అదనపు కలెక్టర్ సరిచేయాలని, కలెక్టర్ చొరవ తీసుకుని పరిష్కారం చూపాలని అన్నారు. ఉమ్మడి జిల్లాకు ఒక సిసిఎల్ఏ, ట్రిబ్యునల్ ఏర్పాటు చేయనున్నట్లు– అందులో సమస్యలకు పరిష్కారం అయ్యే విధంగా ఉంటుందని అన్నారు. రైతుల సమస్యలు పరిష్కారం కాకపోతే హైదరాబాద్‌లోని రెవెన్యూ కార్యాలయంలో టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. చట్టాన్ని అమలు చేసే బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. అధికారులు నిబద్ధతతో పనిచేయాలని, గ్రామాల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల 30 నిమిషాల వరకు రెవెన్యూ సదస్సులు ఏర్పాటు– చేసి స్వయంగా కలెక్టర్లు వెళ్లి రైతుల సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. గత బిఆర్ఎస్ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు చెప్పిన మాట వినలేదని విఆర్వో, విఆర్ఏ వ్యవస్థను రద్దు చేసి, 23 వేల మంది ఉద్యోగులను రోడ్డు పాలు చేసారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వ భూములను కాపాడేందుకు ఒక అధికారి ఉండాలనే ఉద్దేశంతో తిరిగి గ్రామపాలనాధికారుల వ్యవస్థ తీసుకురావడం జరిగిందన్నారు. భూ భారతి కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామానికి రెవెన్యూ అధికారులు వచ్చి రైతుల సమస్యలు పరిష్కంచేందుకు కృషి చేస్తారన్నారు. ధరణి చట్టం చేసిన తర్వాత రెవెన్యూ సదస్సులు ఎందుకు పెట్టలేదని మంత్రి పొంగులేటి ప్రశ్నించారు. సదస్సులు పెడితే ధరణి బాధితులు మీ వీపులు పగలకొట్టేవారని బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి పొంగులేటి వ్యాఖ్యానించారు. నోరు ఉంది కదా అని ఏది పడితే అది మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సాగు చేసుకుంటున్న రైతుల పేర్లకు బదులు, పింక్ షర్ట్ వేసుకున్న వాళ్లకు పట్టా పాసు పుస్తకాలు ఇచ్చింది గత కేసీఆర్ సర్కార్ అని ఆయన ఆరోపించారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా రైతులు ఇప్పుడు దరఖాస్తు చేసుకోవచ్చని మంత్రి పొంగులేటి చేసిన వ్యాఖ్యలకు అక్కడున్న రైతులు హర్షం వ్యక్తం చేశారు. ధరణి పార్ట్ బీలో 18 లక్షల ఎకరాల భూములు ఉన్నాయని, పేదల ఆరున్నర లక్షల ఎకరాల భూమి అందులోనే ఉందని చెప్పారు. ఆ పేదల భూ సమస్యకు భూభారతి పరిష్కారం చూపుతుందని ఆయన హామీ ఇచ్చారు. భూముల మ్యాప్‌లు ఉంటేనే రిజిస్ట్రేషన్ జరుగుతుందని, భూముల కొలతలకు, 6 వేల మంది సర్వేయర్లను సిద్ధం చేస్తున్నామని చెప్పారు. భూభారతి చట్టానికి విధివిధానాలు ఖరారు చేశామని, ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజల అభిప్రాయం తీసుకుంటామని మంత్రి తెలిపారు.రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని కళ్లముందుంచుకుని పనిచేస్తుందని స్పష్టం చేశారు. పేదలకు నిత్యం తోడుగా నిలబడే సంకల్పంతోనే ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తోందని ఆమె తెలిపారు. పేదింటి బిడ్డలకు సన్నబియ్యం అందిస్తే.. ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు అసహనంతో రెచ్చిపోతున్నారని ఆమె మండిపడ్డారు. పేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను చూసి వారు ఓర్వలేకపోతున్నారని మంత్రి సీతక్క ధ్వజమెత్తారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలపై అన్యాయం చేసిందని, ముఖ్యంగా భూ వ్యవహారాల్లో పేదలపై వివక్ష చూపిందని ఆమె ఆరోపించారు. భూములపై జరిగే అక్రమాలను అరికట్టేందుకే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని, గతంలో 'ధరణి' పేరిట ప్రజలను మోసం చేశారని ఆమె వ్యాఖ్యానించారు. మేము తెచ్చిన కొత్త చట్టం ద్వారా భూములు అర్హులైన వారికే చేరేలా చర్యలు తీసుకుంటున్నామని, ఇది ఒక మంచి లక్ష్యంతో రూపొందించిన చట్టం అని సీతక్క వివరించారు. ఇల్లు లేని వారికి గృహ నిర్మాణం కల్పించాలన్నదే ప్రభుత్వం ముందున్న ముఖ్యమైన లక్ష్యమని, ప్రతి పేద కుటు–ంబం కుండపోత వర్షాల్లోనూ సురక్షితంగా ఉండేలా ఒక గుడిసె అయినా ఉండాలని అనుకుంటున్నామని మంత్రి సీతక్క తెలిపారు. గత ప్రభుత్వంలో వీఆర్వోలను తమ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారని, చివరికి వారినే నిందించారని మంత్రి ఆరోపించారు. ఇప్పుడు కొత్త చట్టం అమలులో అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, జిల్లా అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.రెవెన్యూ అధికారులు, రైతులకు భూ భారతి అమలు తీరు, విడి విధానాలపై అవగాహన కల్పించారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభలో మహిళలకు పెద్దపీట

గజ్వేల్,ఏప్రిల్18(సాక్ష్యం): ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరుగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభలో మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని పార్టీ అధినేత కెసిఆ÷– సూచించారు. మహిళల భాగస్వామ్యం ఎక్కువగా ఉండాలన్నారు. సభపై ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పార్టీ మహిళా నేతలతో పాటు పలువురు నాయకులతో పార్టీ అధినేత కేసీఆర్ సమావేశమయ్యారు. సభలో మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు–, సభ విజయవంతంలో వారి భాగస్వామ్యం, అనుసరించాల్సిన వ్యూహాలు, కార్యాచరణకు సంబంధించిన తగిన సూచనలు చేస్తూ కేసీఆర్ ఎర్రవెల్లి నివాసంలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత, ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలు, పార్టీ మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి హాజరైన వారిలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, హన్మకొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, వొడితెల సతీష్ కుమార్, పార్టీ మహిళా నేతలు మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, టీఎస్‌పీఎస్సీ మాజీ మెంబర్ సుమిత్రా తనోబా, గిడ్డంగుల శాఖ మాజీ ఛైర్ పర్సన్ రజినీ సాయిచంద్, నవీన్ ఆచారి, పార్టీ నేతలు మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గాదరి బాలమల్లు, కల్వకుంట్ల వంశీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ అసిస్టెంట్ పోస్టులపై జోక్యం చేసుకోలేం

### స్పష్టం చేసిన తెలంగాణ హైకోర్టు
### టీచర్ల పదోన్నతుల పిటిషన్‌ను విచారణ

హైదరాబాద్,ఏప్రిల్18(సాక్ష్యం): పదోన్నతులు, బదిలీలతోపాటు నియామకాల ద్వారా ప్రభుత్వం చేపట్టిన స్కూలు అసిస్టెంట్ పోస్టుల భర్తీ ప్రక్రియలో జోక్యం చేసుకోలేమని హైకోర్టు స్పష్టం చేసింది. ఎస్జీటీలకు పదోన్నతులు ద్వారా ఎంత నిష్పత్తిలో స్కూలు అసిస్టెంట్ పోస్టులు కేటాయించాలన్నది ప్రభుత్వ విధాన నిర్ణయమని తేల్చి చెప్పింది. స్కూల్ అసిస్టెంట్ పోస్టుల భర్తీలో సెకండరీ గ్రేడ్ టీచర్లకు పదోన్నతులు, ప్రత్యక్ష నియామకాలకు సంబంధించి సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పులను అమలు చేయకపోవడాన్ని సవాలు చేస్తూ కె.కిరణ్ కుమార్ మరో 19 మంది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ పి శ్యాంకోశీ, జస్టిస్ నందికొండ నర్సింగరావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. 1999 నాటి జీవో 108 కింద స్కూలు అసిస్టెంట్ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేస్తోందని అన్నారు. స్కూలు అసిస్టెంట్ పోస్టుల్లో పదోన్నతుల ద్వారా ఎస్జీటీలకు 20 శాతం అంతకంటే తక్కువగా ఉండేలా చూడాలని, అదే విధంగా ప్రత్యక్ష నియామకాల ద్వారా 80 శాతం అంతకంటే ఎక్కువగా ఉండేలా చూడాలని తెలిపారు. ఏర్పడిన ఖాళీలను నోటిఫై చేసి డీఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు.వాదనలను విన్న ధర్మాసనం ప్రస్తుత పిటిషనర్లు బీఈడీ పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేని నిరుద్యోగులని పేర్కొంది. ప్రస్తుతం స్కూలు అసిస్టెంట్ పోస్టులను ప్రత్యక్ష నియామకాల ద్వారా 33.33 శాతం, ఎస్జీటీలకు పదోన్నతులు, బదిలీల ద్వారా 66.66 శాతం భర్తీ చేయాలన్నది ప్రభుత్వ నిర్ణయమని తెలిపింది. ఎస్జీటీ పదోన్నతులు ప్రభుత్వ విధాన నిర్ణయమని స్పష్టం చేసింది. పాలసీ రూపకల్పనలో భాగంగా ఎస్జీటీలకు పదోన్నతుల కల్పనపై ప్రభుత్వం నిర్ణయించిన నిష్పత్తిని మార్చాలని ఆదేశాలు ఇవ్వలేమని పేర్కొంది. పిటిషనర్లు వ్యక్తిగతంగా కానీ, ప్రతినిధి ద్వారా గానీ తమ అభ్యర్థనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లవచ్చంటూ పిటిషన్‌పై విచారణను మూసివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.



# ఏసిబికి చిక్కిన నస్పూర్ ఎస్ఐ

మంచిర్యాల,ఏప్రిల్18(సాక్ష్యం): మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ నెల్కి సుగుణాకర్ శుక్రవారం ఎసిబికి దొరికిపోయారు. ఎస్ఐపై ఆర్‌టివో కేసు నమోదు చేసినట్లు ఎసిబి, ఎసిపి విజయ్‌కుమార్ తెలిపారు. ఎసిపి విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.... జనవరి 25వ తేదిన జరిగిన ఒక కేసు విషయంలో ప్రభంజన్ అనే వ్యక్తి నుండి 2 లక్షలు రుపాయలను ఎస్ఐ సుగుణాకర్ తీసుకొని సీజ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నేరంలో పాల్గొన్న వారిని అరెస్టు చేసి 2 లక్షల రుపాయలు స్వాధీనం చేసుకొని వారిని జ్యుడిషియల్ కస్టడికి తరలించడం జరిగిందన్నారు. ఈ విషయంలో ప్రభంజన్ కోర్టును ఆశ్రయించి తన డబ్బు విడుదల ఆర్డర్‌ను పొందడం జరిగిందన్నారు. నిందితుడు ఎస్ఐ సుగుణాకర్ ఈనెల 5వ తేదిన ప్రభంజన్‌ను పిలిచి అతని చేతిలో లక్షా 50 వేలు ఇచ్చి ఫొటోలు తీసుకొని మళ్లీ డబ్బులు గుంజుకోవడంతోపాటు డబ్బులు ముట్టినట్లు రైటర్ వద్ద సంతకం పెట్టాలని అనడంతో ఫిర్యాది ప్రభంజన్ పెట్టకపోవడంతో తరువాత రావాలని పంపించడాన్ని తెలిపారు. తిరిగి ఈనెల 8న ప్రభంజన్ పోలీస్‌స్టేషన్ వెళ్లగా డబ్బులు ఖర్చు అయ్యాయని 50 వేలు రూపాయలు మాత్రమే ఇస్తానని చెప్పడంతో ప్రభంజన్ ఎసిబి శాఖను ఆశ్రయించాడు. దీంతో ఈ నెల 10న ప్రభంజన్‌కు ఆడియో రికార్డు చేయడం కొరకు పంపించడం జరిగిందన్నారు. అన్యాయంగా వ్యవహరించడం వల్ల ఎస్ఐని అరెస్టు చేసి కరీంనగర్ ఎస్‌పిసి, ఏసిబి కేసుల ప్రత్యేక న్యాయమూర్తి ముందు హాజరుపర్చడం జరిగిందని ఆయన తెలిపారు.

## గ్రూప్ -1 నోటిఫికేషన్ రద్దు చేయండి..

### సీఎంకు ఎమ్మెల్సీ కవిత బహిరంగ లేఖ

హైదరాబాద్,ఏప్రిల్18(సాక్ష్యం): గ్రూప్ -1 నోటిఫికేషన్ రద్దు చేసి తిరిగి పరీక్ష నిర్వహించాలని కోరుతూ ఎమ్మెల్సీ కవిత సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. "తెలంగాణ యువతకు, మరీ ముఖ్యంగా నిరుద్యోగులకు అనేక ఆశలు చూపి అధికారంలోకి వచ్చిన మీరు వారి జీవితాలతో చెలగాటమాడుతున్న తీరు ఆక్షేపనీయం. గ్రూప్ %-% 1 పరీక్ష నిర్వహించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వేలాది మంది నిరుద్యోగుల జీవితాలు అగాధంలోకి నెట్టివేయబడ్డాయి. గ్రూప్ %-% 1 పరీక్ష నిర్వహించిన తీరు, ఫలితాల వెల్లడిలో అనేక లోపాలు, అవకతవకలు ఉన్నాయని అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వం కనీసం స్పందించడం లేదంటే పారదర్శకంగా ఉద్యోగ నియామకాల పట్ల మీకు ఏ మేరకు చిత్తశుద్ధి ఉందో తేటతెల్లమవుతుంది. ఉద్యోగాల నియామకాల్లో పారదర్శకత, జవాబుదారి లోపించిందన్న విమర్శలు వస్తున్నాయి.తెలంగాణ ప్రభుత్వం గ్రూప్ -1 పరీక్ష నిర్వహించిన తీరు, ఫలితాల వెల్లడిపై నిరుద్యోగుల్లో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షలకు ఒక హాల్ టికెట్ ఇష్యూ చేసిన టీజీపీఎస్సీ అధికారులు, మెయిన్స్ పరీక్షకు వేరే హాల్ టికెట్ జారీ చేశారు. సాధారణంగా ప్రిలిమినరీ పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులు అదే హాల్ టికెట్ నంబర్ తో మెయిన్స్ పరీక్షలకు అప్పియర్ అయ్యే అవకాశం ఉంటుంది. కానీ ప్రిలిమినరీ పరీక్షల హాల్ టికెట్లు కాకుండా కొత్తగా జారీ చేసిన హాల్ టికెట్లతో మెయిన్స్ నిర్వహించడంపై మొదటి నుంచే అనేక సందహాలు నెలకొన్నాయి. వాటిని నివృత్తి చేయకుండానే మెయిన్స్ పరీక్షల తంతు ముగించారు. గ్రూప్ -1 పరీక్షలపై అభ్యర్థులు దాఖలు చేసిన కేసులు న్యాయస్థానాల పరిధిలో ఉండగానే గౌరవ ముఖ్యమంత్రి గారైన మీరు, మీ కేబినెట్ లోని పలువురు మంత్రివర్యులు గ్రూప్ -1 నియమకాల గురించి పలు సందర్భాల్లో మాట్లాడారు. త్వరలోనే ఈ నియామకాల ప్రక్రియ ముగించబోతున్నట్టు ప్రకటించారు. ఇలాంటి ప్రకటనలు కూడా అభ్యర్థుల్లో అనుమానాలు పెరగడానికి కారణమయ్యాయి.గ్రూప్ -1 పరీక్షలపై పలువురు అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్లను విచారించిన గౌరవ తెలంగాణ హైకోర్టు తాము తుది ఆదేశాలు ఇచ్చే వరకు ఎంపికైన అభ్యర్థులకు నియామకపత్రాలు ఇవ్వొద్దని కీలక ఆదేశాలు జారీ చేసింది. 563 గ్రూప్ -1 పోస్టుల భర్తీకి ప్రిలిమ్స్ పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించిన అభ్యర్థులను 1 : 50 నిష్పత్తిలో ఎంపిక చేశామని టీజీపీఎస్సీ ప్రకటించింది. వారిలో 21,075 మంది మెయిన్స్ పరీక్షలకు హాజరయ్యారని పరీక్షల అనంతరం ప్రకటన చేసింది. ఫలితాలు ప్రకటించే సరికి ఆ అభ్యర్థుల సంఖ్య 21,085 మందికి చేరింది. అంటే మెయిన్స్ పరీక్షకు హాజరయ్యారని చెప్పున్న వారి సంఖ్య పదికి పెరిగింది. ఈ పెరిగిన పది మంది ఎక్కడి నుంచి వచ్చారనే సందేహాలు అభ్యర్థుల్లో నెలకొన్నాయి. ఉర్దూ మీడియంలో 9 మంది పరీక్షకు హాజరయ్యారని మొదట చెప్పిన టీజీపీఎస్సీ ఆ తర్వాత ఆ సంఖ్యను 10కి పెరిగింది. బయోమెట్రిక్ హాజరు విధానం అమలు చేసినా కూడా అభ్యర్థుల హాజరు విషయంలో ఎందుకు వ్యత్యాసాలు ఏర్పడ్డాయి..? సదరు అభ్యర్థులు నిజంగానే మెయిన్స్ పరీక్షలకు అప్పియర్ అయ్యారా లేదంటే తర్వాత వారిని తెచ్చి చేర్చారా అనే సందేహం మిగతా అభ్యర్థుల్లో నెలకొన్నది. అభ్యర్థులు రాసిన జవాబు పత్రాల మూల్యాంకనంపైనా అనేక సందేహాలు లేవనెత్తుతున్నారు. దేశంలోని ప్రముఖ యూనివర్సిటీల్లో పని చేస్తున్న నిపుణులైన ప్రొఫెసర్లతో వ్యాల్యుయేషన్ చేయిస్తామని మొదట ప్రకటించిన టీజీపీఎస్సీ రిటైర్డ్ ప్రొఫెసర్లతో మూల్యాంకనం చేయించడంపైనా అభ్యర్థుల్లో అనుమనాలున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా 45 సెంటర్లలో పరీక్ష నిర్వహిస్తామని ప్రకటించిన టీజీపీఎస్సీ తర్వాత ఒక సెంటర్ పెంచి 46 కేంద్రాల్లో మెయిన్స్ పరీక్షలు నిర్వహించింది. కేవలం రెండు పరీక్ష కేంద్రాల్లో మెయిన్స్ పరీక్షలకు హాజరైన రెండు కోచింగ్ సెంటర్లకు చెందిన 71 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు అర్హత సాధించడం వెనుక ఏదో జరిగి ఉందని అభ్యర్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఆ రెండు పరీక్ష కేంద్రాల్లో 71 మంది ఉద్యోగాలకు ఎంపికైనది నిజమేనని టీజీపీఎస్సీ కూడా అంగీకరించింది. అభ్యర్థులు వ్యక్తం చేస్తున్న ఆందోళన ధర్మబద్ధమని గౌరవ తెలంగాణ హైకోర్టు కూడా గుర్తించి నియామకాల ప్రక్రియకు బ్రేకులు వేసింది. "నీళ్లు – నిధులు – నియామకాలు" తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లక్ష్యమనే విషయాన్ని గౌరవ ప్రభుత్వ పెద్దలు గుర్తించాలని కోరుతున్నాను. అభ్యర్థుల్లో నెలకొన్న అనేక సందేహాల నేపథ్యంలో గ్రూప్ -1 నోటిఫికేషన్ ను పూర్తిగా రద్దు చేసి తిరిగి నోటిఫికేషన్ ఇచ్చి ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అభ్యర్థుల్లో నెలకొన్న ఆందోళనను ప్రభుత్వం సహృదయంతో అర్థం చేసుకోవాలని కోరుతున్నాను." అని ఆమె లేఖలో పేర్కొన్నారు.

ఫారం నెం. INC-26
[కంపెనీల (ఇన్‌కార్పొరేషన్) నియమాలు, 2014లోని నియమం 30 ప్రకారం]
కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయాన్ని ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి మార్చడానికి వార్తాపత్రికలో ప్రచురించాల్సిన ప్రకటన.
**కేంద్ర ప్రభుత్వం ముందు, రీజినల్ డైరెక్టర్, సదరన్ రీజియన్**
కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) మరియు కంపెనీల (ఇన్‌కార్పొరేషన్) నియమాలు, 2014లోని రూల్ 30లోని సబ్-రూల్ (5)లోని క్లాజ్ (ఎ) విషయంలో
**మరియు**
**ఏవియేషన్‌స్కైబిజ్ ప్రైవేట్ లిమిటెడ్,** రిజిస్టర్డ్ కార్యాలయం LIG B 282, డాక్టర్ ఎ ఎస్ రావు నగర్, కాప్రా, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా, 500062 విషయంలో
......... **పిటిషనర్**
కంపెనీ తన రిజిస్టర్డ్ కార్యాలయాన్ని "తెలంగాణ రాష్ట్రం" నుండి "కర్ణాటక రాష్ట్రం"కు మార్చడానికి 2025 మార్చి 20వ తేదీ గురువారం జరిగిన ఎక్స్‌ట్రా ఆర్డినరి జనరల్ మీటింగ్‌లో ఆమోదించబడిన ప్రత్యేక తీర్మానం ప్రకారం కంపెనీ అసోసియేషన్ మెమోరాండం మార్పును ధృవీకరించాలని కోరుతూ కంపెనీ చట్టం, 2013లోని సెక్షన్ 13 కింద కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవాలని కంపెనీ ప్రతిపాదిస్తున్నట్లు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది.
కంపెనీ రిజిస్టర్డ్ ఆఫీస్ ప్రతిపాదిత మార్పు వల్ల ప్రభావితం అయ్యే అవకాశం ఉన్న ఏ వ్యక్తి అయినా MCA-21 పోర్టల్ (www.mca.gov.in)లో పెట్టుబడిదారుల ఫిర్యాదు ఫారమ్ లేదా డెలివరీకి కారణం దాఖలు చేయడం ద్వారా లేదా రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పంపడం ద్వారా అతని/ఆమె ఆసక్తి యొక్క స్వభావం మరియు వ్యతిరేకతకు గల కారణాలను పేర్కొంటూ అఫిడవిట్ ద్వారా మద్దతు ఇవ్వబడిన అభ్యంతరాలను **ప్రాంతీయ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్ చిరునామా 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టియన్నారం గ్రామం, హయత్ నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణకు** ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 14 (పద్నాలుగు) రోజులలోపు దరఖాస్తుదారు కంపెనీకి దాని రిజిస్టర్డ్ ఆఫీసులో క్రింద పేర్కొన్న చిరునామాలో కాపీతో అందజేయవచ్చు:
**ఏవియేషన్‌స్కైబిజ్ ప్రైవేట్ లిమిటెడ్: LIG B 282, డాక్టర్ ఎ ఎస్ రావు నగర్, కాప్రా, హైదరాబాద్, తెలంగాణ, భారతదేశం, 500062**
దరఖాస్తుదారు తరపున మరియు కొరకు
**ఏవియేషన్ స్కైబిజ్ ప్రైవేట్ లిమిటెడ్**
సం/-
**అలీ మొహమ్మద్, డైరెక్టర్**
**DIN: 07828682**
**తేదీ: 19-04-2025**
ప్రదేశం: హైదరాబాద్

**మోతీలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం: మోతీలాల్ ఓస్వాల్ టవర్, రహీంతుల్లా సయాని రోడ్, పరేల్ ST డిపో ఎదురుగా, ప్రభాదేవి, ముంబై - 400 025, CS : 8291889898
వెబ్‌సైట్: www.motilaloswalhf.com, ఇమెయిల్: hfquery@motilaloswal.com
**డిమాండ్ నోటీస్**
**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") అండ్ ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్") యొక్క నిబంధనల ప్రకారం**
దిగువ సంతకందారు మోతీలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (MOHFL) యొక్క అధీకృత అధికారిగా, చట్టంలోని సెక్షన్ 13 (12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకొని, చట్టంలోని సెక్షన్ 13 (2) కింద రూల్ 3తో చదవబడిన ప్రకారం దిగువ పేర్కొన్న మొత్తాన్ని నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు తిరిగి చెల్లించమని కింది రుణగ్రహీత(లు)ని కోరుతూ డిమాండ్ నోటీసును జారీ చేయడం జరిగింది.
ఋణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(లు) యొక్క సేవను తప్పించుకుంటున్నారని/తప్పుకుంటున్నారని దిగువ సంతకందారు విశ్వసిస్తున్నారు, కాబట్టి నోటీసు సేవ నియమాల ప్రకారం నోటీసు ప్రతులను అతికించడం మరియు ప్రచురించడం ద్వారా అమలు చేయబడుతుంది. డిమాండ్ నోటీసు(లు) యొక్క వివరాలు క్రింద వివరించడం జరిగింది:

| క్రం. సం. | లోన్ అగ్రిమెంట్ నం. / రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/సహ-దరఖాస్తుదారుడి పేరు/ గ్యారంటర్ పేరు | డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి మొత్తం | స్థిరాస్తి యొక్క వివరణ |
|---|---|---|---|
| 1 | LXMOVIJAYW5524-250727741 / రుణగ్రహీత: నాగ వీరబాబు గురజపు సహ-రుణగ్రహీత:- తలుపులమ్మ గురజపు/ గురజపు గోవిందరావు | 18-04-2025/Rs.2506428/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల ఆరు వేల నాలుగు వందల ఇరవై ఎనిమిది మాత్రమే) | డోర్ నం. నం: 1-149 Assmt. నం. 149 Sy. నం. 92 చిరువోలు లంక రోడ్ మెల్లమర్తిలంక గ్రామ పంచాయతీ మోపిదేవి మండలం టెంపుల్ కృష్ణా జిల్లా మరియు ఆంధ్రప్రదేశ్ - 521121 పంచాయతీ ఆఫీస్ దగ్గర కృష్ణా ఆంధ్రప్రదేశ్ 521121 |

రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(లు) కు కట్టుబడి ఉండాలని మరియు ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు వర్తించే వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, ఖర్చు మరియు వ్యయాలతో పాటు చెల్లింపు తేదీ వరకు మొత్తం బకాయిలు చెల్లించాలని ఇందుమూలంగా కోరడం జరుగుతుంది. MOHFL సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత(లు) పొందిన రుణ సౌకర్యం అనేది స్థిరాస్తి/ఆస్తులపై సెక్యూర్డ్ రుణం అని, రుణగ్రహీత(లు) తనఖా పెట్టిన సెక్యూర్డ్ ఆస్తి(లు) అని రుణగ్రహీత(లు) గమనించాలి. నిర్ణీత సమయంలోపు రుణగ్రహీత(లు) తమ బాధ్యతలను పూర్తిగా నిర్వర్తించడంలో విఫలమైతే, MOHFL చట్టంలోని సెక్షన్ 13(4) కింద సెక్యూర్డ్ ఆస్తి(ల)ను స్వాధీనం చేసుకోవడానికి అన్ని హక్కులను వినియోగించుకునే హక్కును కలిగి ఉంటుంది, వీటిలో అమ్మకం ద్వారా లేదా చట్టం మరియు దాని కింద ఉన్న నియమాల ప్రకారం అందుబాటులో ఉన్న ఏదైనా ఇతర పరిష్కారాన్ని ఉపయోగించి బదిలీ చేయడం మరియు చెల్లింపును సాధించడం వంటివి ఉంటాయి. అమ్మకం లేదా బదిలీ హక్కును అమలు చేయడానికి ముందు సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అటాచ్ చేయడానికి మరియు/లేదా సీల్ చేయడానికి MOHFLకు అధికారం ఉంది. సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం తర్వాత, తనఖా పెట్టిన ఆస్తుల విలువ MOHFLకి చెల్లించాల్సిన బకాయిలను కవర్ చేయడానికి సరిపోకపోతే, మిగిలిన బకాయిలను తిరిగి పొందడానికి MOHFLకి ప్రత్యేక చట్టపరమైన చర్యలను ప్రారంభించే హక్కు కూడా ఉంది. ఈ పరిహారం MOHFL కి ఇతర చట్టం ప్రకారం అందుబాటులో ఉన్న అన్ని ఇతర పరిష్కారాలకు అదనంగా మరియు స్వతంత్రంగా ఉంటుంది. రుణగ్రహీత(లు) సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8) మరియు చట్టంలోని సెక్షన్ 13(13) వైపు దృష్టి సారించాలని కోరుతున్నాము, దీని ద్వారా రుణగ్రహీత(లు) సెక్యూర్డ్ ఆస్తి(లు)ను డిస్పోజ్ చేయకుండా లేదా వ్యవహరించడం లేదా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (సాధారణ వ్యాపార కోర్సులో కాకుండా) ఏదైనా సెక్యూర్డ్ ఆస్తి(లు)ను బదిలీ చేయకుండా నిరోధించబడ్డారు/నిషేధించబడ్డారు మరియు పైన పేర్కొన్న వాటిని పాటించకపోవడం పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 29 ప్రకారం శిక్షార్హమైన నేరం. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద అందుబాటులో ఉంది మరియు రుణగ్రహీత(లు) కోరుకుంటే, సాధారణ కార్యాలయ సమయాల్లో ఏదైనా పని దినంలో దిగువ సంతకందారు నుండి దానిని తీసుకోవచ్చు.
**ప్రదేశం: ఆంధ్రప్రదేశ్**
**తేదీ: 19.04.2025**
**సం/-అధీకృత అధికారి,**
**(మోతీలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్)**

## బాప్టిస్ట్ చర్చ్ లో ఘనంగా గుడ్ ఫ్రైడే ఆరాధనలు

### 40 రోజుల క్రైస్తవ ఉపవాస ప్రార్థనలు

కోదాడ ఏప్రిల్ 18 (సాక్ష్యం)

స్థానిక కోదాడ పట్టణంలోని నయనగర్ లో ఉన్న బాప్టిస్ట్ చర్చిలో శుక్రవారం ఘనంగా గుడ్ ఫ్రైడే ఆరాధనలు జరిగాయి. 40వ రోజు గుడ్ ఫ్రైడే ఆరాధన పాస్టర్ యేసయ్య ఆధ్వర్యంలో ఈ ఆరాధనలో ప్రత్యేకంగా









యేసు ప్రభువు సిలువలో పలికిన ఏడు మాటలు ఏడుగురు వక్తలు మాట్లాడి ఏసుప్రభు యొక్క ప్రేమను చాటి చెప్పారు. ఏసుప్రభు లోక కళ్యాణ నిమిత్తము కలవరి సిలువలో మరణించి తన పరిశుద్ధ రక్తము ద్వారా లోక పాపములను కడిగి వేసి లోక పాపములనుమోసుకొని పోవు దేవుని గొర్రె పిల్లగా అవతరించి ఉన్నాడని వారు కొనియాడారు. అనంతరం సంఘ గాయని గాయకులు ప్రత్యేకమైన పాటలు పాడి దేవుని మహిమ పరిచారు. మహిళలు యవనస్తులు ప్రత్యేకమైన ప్రార్థనలు చేసి దేవుని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేరమ్మ, సుమలత, కోటయ్య, జ్యోతి,శారా, మాజీఎంపీపీ యాతాకుల జ్యోతి కోదాడ క్రిస్టియన్స్ కో ఆప్షన్ సభ్యురాలు ఒంటెపాక జానకి యేసయ్య, ద్రాక్షవల్లి, జగ్గు నాయక్, జాన్ శ్యామ్ బాబు, రాంబాబు, విజయనంద్, మోజస్,తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షులకు అభినందనలు

కోదాడ ఏప్రిల్ 18 (సాక్ష్యం)

నూతనంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ఎన్నికైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువా బోకేలతో అభినందనలు శుక్రవారం తెలియజేశారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి మరెన్నో పదవులు అలంకరించాలని మనస్ఫూర్తిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కొండాపూర్ణ, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సులోచన రావు, మాజీ సర్పంచ్ గద్దల వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## పూలే సినిమాను యధా తథంగా విడుదల చేసేందుకు సెన్సార్ బోర్డు అనుమతి ఇవ్వాలి

కోదాడ ఏప్రిల్ 18 (సాక్ష్యం)

మూడు వేల ఏళ్ళ కుల వ్యవస్థ బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడిన మానవతావాది మహాత్మా పూలే సినిమాను ఏటువంటి సెన్సార్ లేకుండా యధాతథంగా విడుదల చేయాలని ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి వెంకటేశ్వరరావు. సంస్థ బాధ్యులు పందిరి నాగిరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. గురువారం కోదాడ బస్టాండ్ ఎదుట నెలకొని ఉన్న అంబేద్కర్ వద్ద నిరసన తెలిపిన అనంతరం మాట్లాడారు.. బ్రాహ్మణ ఫెడరేషన్ ఈ సినిమాను నిలిపివేయాలని ఫిర్యాదు చేసిందని అయితే చారిత్రక వాస్తవాల ఆధారంగానే ఈ సినిమాను నిర్మించామని మూడు వేల ఏళ్ల పాటు శూద్రులు చండాలురు అనే పేర్లు తగిలించి బానిసలుగా చూసిన అమానుష కుల వ్యవస్థ ఈ దేశంలో రాజ్యమేలుందని తమ స్వార్థం కోసం మతాన్ని సమాజాన్ని భరిస్తూ పట్టించిన మనువాదుల దౌర్జన్యాలను ఒంటరిగా ఎదిరించిన దేశాలు పూలే అని బ్రాహ్మణుడైన దర్శకుడు అనంత్ మహదేవన్ స్పష్టం చేశారని పేర్కొన్నారు.. ఉన్నాడు పూలే ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే దళితుల విద్య కోసం ఎన్నో అవమానాలను భరించి అవిశ్రాంతకు పేర్కొన్నారు.. ఇటువంటి సెన్సార్ లేకుండా సినిమాను విడుదల చేయాలని వారు డిమాండ్ వేదిక బాధ్యులు ముత్తవరపు రామారావు,పంది తిరుపతయ్య, రామ నరసయ్య, బడుగుల సైదులు, భిక్షం, హరి కిషన్ రావు, నరసింహారావు, ఉదయగిరి, పట్టాభి రెడ్డి, నరేష్, మురళి, రాధాకృష్ణమూర్తి, గోపాల్, బాబు పాల్గొన్నారు.




## విజయవాడ కృష్ణా తీరంలో... కనకదుర్గ సన్నిధిలో 2025 ఏప్రిల్ 18న ఆర్.ఎస్. బ్రదర్స్ 2వ షోరూమ్ కనువిందైన ప్రారంభోత్సవం!

విజయవాడ(సాక్ష్యం): దక్షిణ భారతదేశంలోని కుటుంబాలలోని అన్ని తరాలవారి అభిరుచులనూ ప్రతిబింబించే విశ్వసనీయ బ్రాండ్ ఆర్.ఎస్. బ్రదర్స్, 18.04.2025న విజయవాడలో రెండవ షోరూమ్ను శుభారంభం చేసి, తమ రిటైల్ ప్రయాణంలో కీలకమైన మరో ఘట్టాన్ని నమోదు చేసుకుంది! శ్రీ పి.వెంకటేశ్వరులు, శ్రీ ఎస్. రాజమౌళి, శ్రీ టి.ప్రసాద రావు మరియు కీ॥శే॥ పి. సత్యనారాయణ గార్లు దూరదృష్టితో స్థాపించిన ఆర్.ఎస్. బ్రదర్స్– సంప్రదాయం, శైలి, మరియు సరసమైన ధరల సమ్మేళనంతో కుటుంబంలోని అన్ని తరాల వారికి అద్భుతమైన షాపింగ్ అనుభూతిని అందించడంలో అగ్రశ్రేణిలో ఉంటోంది. ఏప్రిల్ 18న జరిగిన ఈ ప్రారంభోత్సవం– ఫ్యాషన్, సాంస్కృతిక విలువలు, మరియు ఉత్సవ శోభను ప్రతిబింబించింది. విజయవాడ లోక్ సభ సభ్యులు శ్రీ కేశినేని చిన్ని గారు, విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గ సభ్యులు శ్రీ బొండా ఉమామహేశ్వర రావు గారు, కార్పొరేటర్ శ్రీ నెల్లిబండ్ల బాలా స్వామి గారు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి, ఆర్.ఎస్. బ్రదర్స్ వారు తెలుగు రాష్ట్రాల్లో రిటైల్ రంగానికి అందిస్తున్న సేవల గురించి ప్రోత్సాహకరంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా, జాతీయ అవార్డు గ్రహీత, సుప్రసిద్ధ నటీమణి శ్రీమతి కీర్తి సురేష్ గారు విచ్చేసి, జ్యోతి ప్రజ్వలనతో మంగళప్రదమైన శుభారంభాన్ని అందించారు. అనంతరం ఆమె– ఆర్.ఎస్ బ్రదర్స్ వారు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నెలకొల్పిన రెండవ షోరూమ్లోని వైవిధ్యభరితమైన వస్త్రశ్రేణిని సందర్శించి, "విజయవాడ, ఆ పరిసరాల్లోని షాపింగ్ ప్రియులు ఈ మహత్తర అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అన్ని రకాల వేడుకలకు అనువైన షాపింగ్ కోసం ఈ షోరూమ్ను తప్పక సందర్శించాలని, ఇక్కడి షాపింగ్ అనుభూతిని గుర్తుండిపోయే ఘట్టంగా హృదయాల్లో పదిలపరచుకోవాల"ని అన్నారు. విజయవాడ బీసెంట్ రోడ్ క్రాస్, ఏలూరు రోడ్లో ఏప్రిల్ 18న శుభారంభం జరుపుకున్న ఆర్.ఎస్. బ్రదర్స్ సరికొత్త షోరూమ్– రానున్న పెళ్ళి సంబరాలకు ఆహ్లాదకరమైన కొత్త కలెక్షన్లను సిద్ధం చేసింది. ఇందులో మహిళలు, పురుషులు, పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించిన అద్భుతమైన వివాహ కలెక్షన్లలో అన్నిరకాల వస్త్రశ్రేణులూ షాపింగ్




ప్రియుల్ని తప్పక అలరిస్తాయి. విలాసవంతమైన కంచిపట్టు చీరలు, ఫ్యాన్సీ చీరలు, పెట్టుడు చీరలు, నక్షత్రాల్లాగా అల్లిన లెహంగాలు, సొగసైన షెర్వాణీలు, ఉత్సవ కుర్తాలు, ముద్దుగా కనిపించే కిడ్స్వేర్... ఇలా ఎన్నో రకాల ఫ్యాషన్ ఎంపికలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. ప్రారంభ ధరలు కూడా కేవలం రూ. 150 నుంచి ఉండటం విశేషం. బడ్జెట్ ఏదైనా, ప్రతి ఒక్కరికి తగిన దుస్తులు ఇక్కడ లభిస్తాయి. R.S.B. రిటైల్ ఇండియా లిమిటెడ్ డైరెక్టర్లు శ్రీ పి.వెంకటేశ్వర్లు, శ్రీ ఎస్. రాజమౌళి, శ్రీ టి.ప్రసాదరావు గారు, ఆంధ్రప్రదేశ్లో తమ బ్రాండ్ వేగంగా విస్తరిస్తున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు. కుటుంబానికి శ్రేష్ఠమైన, నాణ్యమైన దుస్తులను సాంస్కృతిక విలువలు కలగలిపిన శైలిలో అందించాలన్నదే తమ లక్ష్యమని వారు తెలిపారు. ఆధునిక ధోరణులకు అనుగుణంగా అభివృద్ధి చెందుతున్న తమ ప్రయాణాన్ని వారు వివరించారు.

ఈ నూతన ప్రారంభోత్సవం ద్వారా ఆర్.ఎస్. బ్రదర్స్ తమ కస్టమర్ల నమ్మకాన్ని మరింత బలపరుస్తోంది. ఓవైపు నాలుగు లక్షలకు పైగా వైవిధ్యభరితమైన మోడళ్ళు విజయవాడ షాపింగ్ ప్రియులను ఆహ్వానిస్తున్నాయి. సంప్రదాయ వస్త్రాలు, పెట్టుడు చీరలు, పండుగలకై ప్రత్యేక కలెక్షన్లు, పాశ్చాత్య వస్త్రాలు, బ్రాండెడ్ మెన్స్వేర్ తదితరాలన్నీ అందుబాటులో ఉండి, ప్రతి సందర్భాన్ని మరపురాని అనుభూతిగా మార్చే విధంగా, అత్యంత ప్రత్యేకంగా ఎంపిక చేయబడిన వస్త్రసంపద మీకోసం ఎదురుచూస్తోంది. పెళ్ళి వేడుకలకు సిద్ధమవుతున్నా, కుటుంబానికి షాపింగ్ చేస్తున్నా ఇదే సరైన సమయం! ఆర్.ఎస్. బ్రదర్స్ మీ ఫ్యాషన్, సంప్రదాయం, ఉత్తమ విలువలకు సవినయంగా స్వాగతం పలుకుతోంది! పండుగలా సాగే సరదా షాపింగ్ అనుభూతి కేవలం బీసెంట్ రోడ్ క్రాస్, ఏలూరు రోడ్, విజయవాడ ఆర్.ఎస్. బ్రదర్స్ మాత్రమే!

## పేదవాడి కన్నీటిని తుడవటానికి తీసుకొచ్చిన చట్టమే భూభారతి

- **పార్ట్- బి లో ఏడు లక్షలు ఎకరాలకు పరిష్కారం చూపిస్తాం**
- **అబాదీ ఇళ్లకు కూడా డాక్యుమెంట్లు**
- **త్వరలో భూభారతి టోల్ఫ్రీ నెంబర్**
- **గిరిజన ప్రాంత సమస్యలపై కమిటీ ఏర్పాటు**
- **ప్రభుత్వం ఒక చట్టం రూపొందిస్తే ఆ చట్టం పేదవాడికి చుట్టంలాగా ఉండాలి**
- **ఈ చట్టం ద్వారా ప్రతి ఒక్క రైతుకు న్యాయం జరుగుతుంది**

**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 18(సాక్ష్యం న్యూస్): గత ప్రభుత్వం కుట్ర పూరితంగా పార్ట్ –బి లో పెట్టిన 18 లక్షల ఎకరాలలో ఆరు నుంచి ఏడు లక్షల వరకు వ్యవసాయ భూములు ఉన్నాయని ఈ భూములకు ఈ భూభారతి చట్టంతో పరిష్కారం చూపిస్తామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క , మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, ప్రిన్సిపాల్ సెక్రటరీ ఫైనాన్స్ రామకృష్ణ రావు, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట శాసన సభ్యులు నాగరాజు,



ప్రిన్సిపాల్ సెక్రటరీ సి సిఎల్ ఏ రెవిన్యూ బుద్ధ ప్రకాష్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. లతో భూభారతి పైలెట్ ప్రాజెక్టును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పేదల కన్నీటిని తీర్చేందుకే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చాం అన్నారు. ఎన్నికలకు ముందు ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని మేము ఇచ్చిన హామీని ప్రజలు విశ్వసించి ప్రజలు ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారు.ఇందిరమ్మ రాజ్యంలో భూ సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యంగా పనిచేస్తాం అన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టకుండా రైతులకు సేవలు అందిస్తాం అన్నారు. రైతులు తమ భూ సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే చెప్పులు అరిగేలా అధికారుల చుట్టూ రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగారని ఇప్పుడు ఇంకా ఆ అవసరం రైతులకు లేదని అధికారులే రైతుల వద్దకు వచ్చి వారి భూ సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. ధరణిపై గత పాలకులు ఏనాడు కూడా రెవెన్యూ సదస్సు పెట్టలేదని ఒకవేళ రెవెన్యూ సదస్సులు పెట్టి ఉంటే



ఆనాడే ఆ ప్రభుత్వం పై ప్రజలు తిరగబడేవారని, గత పాలకులు చేసిన తప్పులను ఇప్పటికీ గ్రహించడం లేదని వారికి జ్ఞానోదయం కావడం లేదన్నారు. గతంలో 2020- ధరణి చట్టాన్ని తీసుకువస్తే మేం దానిని బంగాళాఖాతంలోకి విసిరేసి సామాన్య ప్రజల కోసం 2025- భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చాం పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇంతవరకు డాక్యుమెంట్లు లేని అబాదీ ఇల్లు అని పిలుచుకునే నివాసగృహాలకు డాక్యుమెంట్లు ఇచ్చే దిశగా చర్యలు చేపడుతున్నాం అన్నారు. భూ భారతి సమస్యల పరిష్కారానికి గాను తమ కార్యాలయం, సిసిఎల్ఏ కార్యాలయంను అనుసంధానించే టోల్ ఫ్రీ నెంబరును త్వరలో ప్రజలకు తెలియజేస్తాం అని తెలిపారు. గిరిజన, గిరిజనేతరులు ఉండే ప్రాంతంలో భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఒక కమిటీని నియమిస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. 2020 ధరణి చట్టంలో సాదా బైనమ అనే అంశాన్ని గత ప్రభుత్వం తొలగించిందనీ అన్నారు. గతంలో రైతులు సాదా బైనామ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న 9 లక్షల 24 వేల దరఖాస్తులలో సక్రమంగా ఉన్న దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈ చట్టం ద్వారా భూమిపై ఎవరైతే కాస్తు లో ఉంటారో వారికే పాస్ బుక్ ఇవ్వడం జరుగుతుందనీ తెలిపారు. గ్రామాలకే రెవెన్యూ అధికారులు వచ్చి రైతుల సమస్యలను పరిష్కరిస్తారని భరోసా కల్పించారు. ధరణి పార్ట్ బి లో ఉన్న ఆరు నుంచి ఆరున్నర లక్షల ఎకరాల పేదవారి భూములకు భూభారతి 2025 చట్టం ద్వారా పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. నాయకుల స్వార్థం కోసం గాని, వారి ప్రయోజనాల కోసం చేసే చట్టం కాదు కేవలం పేద ప్రజల ప్రయోజనాల కోసం చేసిన చట్టమే భూభారతి చట్టం అని అన్నారు. ప్రజా ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుంది అన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతుందనీ, పేదవాడి చిరకాల కోరిక ఇందిరమ్మ ఇల్లు అని, కుల, మత, వర్ణ, వర్గ, ప్రాంత, పార్టీలకు అతీతంగా ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం అని హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందరికి అందించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో క్యాబినెట్ మంత్రులు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులు స్వయంగా పేదవాడి కష్టాన్ని వారి సమస్యలను తెలుసుకోని వాటి పరిష్కారం చూపాలన్నారు. రైతులు తొందరపడి భూభారతి చట్టం ద్వారా తమకు న్యాయం జరగలేదని ఎవరూ కూడా అపోహలకు నిరాశ నిస్పృహలకు



లోను కావద్దని అన్నారు. రైతులకు భూభారతి చట్టం అమలు విషయంలో ఏమైనా సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ భూభారతి చట్టంతో రైతులందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రైతులందరికీ తల్లి లాంటి భూభారతి చట్టాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. రైతులు ఎవరు మధ్యవర్తులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు అన్నారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. రైతును రాజు చేయాలనే ఉద్దేశంతోనే ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందని పేర్కొన్నారు. చట్టాల అమలులో అధికారుల పాత్ర కీలకంగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అవినీతి రహితంగా కొనసాగించాలని సూచించారు. తప్పులు చేసే అధికారులపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ తల్లికి బిడ్డకు



ఎలాంటి సంబంధం భూమికి రైతుకు అలాంటి సంబంధం. రైతుల సమస్యలను పరిష్కరించడానికి భూ భారతి చట్టం. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం. పేదల సంక్షేమ ధ్యేయంగా రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, తల్లి బిడ్డకు ఎలాంటి సంబంధం ఉంటుందో అదే తరహాలో భూమికి రైతుకు సంబంధం ఉంటుందని మంత్రి సీతక్క అన్నారు. గత ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకొచ్చి రైతులు ఆత్మహత్యలకు కారకులు అయ్యారని, నేడు రైతుల భూ సమస్యను పరిష్కరించడానికి సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. కాస్తులో ఉన్న నిజమైన రైతులకు భూమి హక్కు పత్రాలు కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు పోతున్నదని, భూమి రైతుకు ఆదాయం బలమని అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం రైతులు పండించిన సన్నబడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వడమే కాకుండా పండించిన సన్న వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేసి బియ్యం రూపంలో తిరిగి ప్రజలకే ఉచితంగా అందిస్తున్నదని అన్నారు. ధరణి పేరుతో గత పాలకులు రైతులను దగా చేశారని, అధికారులను బెదిరించి గత ప్రభుత్వ నాయకులు అక్రమంగా వందల ఎకరాల భూములు వారి పేరు మీద నమోదు చేసుకొని కోట్లాది రూపాయల రైతుబంధు దిగమింగారిని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమంగా ఆక్రమించుకున్న భూములతో పాటు ప్రభుత్వ భూములను కాపాడేందుకే ప్రభుత్వం నూతన చట్టాన్ని తెచ్చిందని, నూతన చట్టాన్ని అధికారులు చిత్తశుద్ధితో అమలు చేయాలని సూచించారు. ఎన్నికలకు



ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటిని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ అప్పులు తీర్చుతూ సంక్షేమ ఫలాలను అందిస్తూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం 59 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నదని వివరించారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి పలు వ్యాపారాలు చేయడానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నదని ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజలు గుర్తించాలని కోరారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ రామకృష్ణారావు మాట్లాడుతూ భూభారతి చట్టంతో రాష్ట్రమంతటా పండగ వాతావరణం మొదలైందని అన్నారు. ఈ చట్టంపై అవగాహన కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో అవగాహన కార్యక్రమాలు, జిల్లా కలెక్టర్ లు స్వయంగా ప్రతి రైతుతో మాట్లాడుతూ చట్టంపై అవగాహన పెంచుతూ రైతుల భూ సమస్యలను తెలుసుకుంటున్నారని వివరించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా , ఏ భూమి పై కాస్తు లో ఉన్నారో , వారి ఆధీనంలో ఉన్న భూమిపై హక్కు ఎలా కల్పించాలో ఈ చట్టం వివరంగా ఉందని స్పష్టం చేశారు. మహబూబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతుల కళ్ళలో ఆనందం నింపాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు వాగ్దానంలో అన్నింటిని అమలు చేస్తున్నామని, ఇచ్చిన వాగ్దానాలు కాకుండా నూతన పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యంతో నిరుపేదలు కడుపునిండా తిండి తింటున్నారని హర్షం వ్యక్తం చేశారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఎన్ ఆర్ నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకులు ధరణి పేరుతో రైతులను దగా చేశారని, గత పది సంవత్సరాలుగా రైతులకు భూములపై హక్కులను కల్పించడంలో విఫలమయ్యారని అన్నారు. గ్రామ స్థాయిలో పనిచేస్తున్న వీఆర్వోలను అన్యాయంగా తొలగించి ఆవేదనకు గురి చేశారు అని, దున్నేవాడికే భూమి హక్కులు ఇవ్వాలని ఉద్దేశంతో భూభారతి పోర్టల్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. తీసుకువచ్చిన నూతన చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుల పాపం తగిలే గత ప్రభుత్వం ఓటమి పాలైందని అన్నారు. జిల్లాలో పనిచేస్తున్న రెవెన్యూ అధికారులు రైతులను ఎవరికి ఇబ్బందులకు గురి చేయవద్దని కోరారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు కోసం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలాన్ని ఎంపిక చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. 2025 భూభారతి చట్టంపై ప్రతి ఒక్కరు



అవగాహన కలిగి కలిగి ఉండాలని సూచించారు. నూతన చట్టంలో 14 రకాల వెసులుబాటు పొందుపరచడం జరిగిందని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలను స్థానిక రెవెన్యూ , ఆర్డిఓ, జిల్లా కలెక్టర్ సత్వరమే పరిష్కరించే అవకాశం ఉన్నందున ఈ చట్టంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మ్యుటేషన్ ద్వారా వచ్చే సమస్యలను పరిష్కరించడం కోసం స్థానిక రెవెన్యూ అధికారులు దరఖాస్తు చేసుకున్న గ్రామాన్ని సందర్శించి వివరాలను పరిశీలించిన అనంతరం రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. భూమి సర్వే నెంబర్ , సరిహద్దులు , పూర్తి వివరాలు ఏర్పాటు చేసి ప్రతి భూమికి భూదార్ నెంబర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. భూధార్ నెంబర్ ద్వారా అనేక సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని స్పష్టం చేశారు. ఈ చట్టంతో ప్రతి సమస్యకు పరిష్కారం చేయడానికి అధికారాలు చట్టబద్ధంగా స్థానిక తహసిల్దార్, ఆర్డీవో , జిల్లా కలెక్టర్ అధికారులకు ఇవ్వడం జరిగిందని అన్నారు. భూభారతి చట్టం అమలులో జిల్లా యంత్రాంగం కలెక్టర్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో శ్రద్ధ గా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారం కోసం రైతులు ఎవరూ కూడా మధ్యవర్తులతో దళారులతో మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమములో ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, రెవిన్యూ సదస్సుల ప్రత్యేక అధికారి కిరణ్ ప్రకాష్, ఆర్ డి ఓ వెంకటేష్, జిల్లా అధికారులు, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సా%శీ%స్కృతిక కళాకారులు, రైతులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇంటి స్థలాలు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలి

### ఐజేయూ ములుగు జిల్లా అధ్యక్షుడు షఫీ

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 18(సాక్ష్యం న్యూస్)
ఇంటి స్థాలాలు డబుల్ బెడ్రూమ్స్ ఇండ్లు జర్నలిస్టులకు కేటాయించాలిని. ఐ జే యూ. టి యు డబ్ల్యు జే. యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపూర్ జిల్లా పరిషత్



పాఠశాల ఆవరణలో భూ భారతి కార్యక్రమం ప్రారంభోత్సవానికి విచ్చేయడంతో. ఐజేయూ ములుగు జిల్లా అధ్యక్షులు ఎండి షఫీ. జిల్లా ఉపఅధ్యక్షులు బేతి సతీష్. గంపల శివ కుమార్. సాయిని శ్రీనివాసు. మధరి సురేష్. పిట్టల మదుసుదన్. సృజన్. అఫ్జల్ పాషా. తదితరులు ఆధ్వర్యంలో రెవెన్యూ శాఖ రాష్ట్ర మంత్రివర్యులు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. పంచాయతీరాజ్ శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క. దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ. ఎంపీ బలరాం నాయక్. వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ. కు జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలిని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రులు ఈ నెల చివరి వారంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు. ఇండ్లు మంజూరు చేయడం కోసం కృషి చేస్తామన్నారు. జర్నలిస్టుల సేవలు అందించడంలో ముందు ఉండి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తునారు అంటూ జర్నలిస్టుల సేవలను అభినందించారు. నిజాలను నిర్భయంగా స్వేచ్ఛగా ప్రజల సమస్యలు పరిష్కర%శీ% కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు అన్నారు ఈ కార్య క్రమంలో సంఘ కేతిరి బిక్షపతి జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం తో పసిపాప మృతి

**బాధ్యులైన వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి**
**మాజీ జడ్పీ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగ జ్యోతి**

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 18(సాక్ష్యం న్యూస్):
ములుగు మండలంలోని బండారుపల్లి గ్రామానికి చెందిన బిల్లా రవళి పురిటి నొప్పులతో ములుగు ప్రభుత్వ ఆస్పత్రికి రాగా వైద్యురాలు



డెలివరీ చేస్తామని చెప్పి, మరో వైద్యురాలు నార్మల్ డెలివరీ ట్రై చేస్తున్నామని చెప్పిగా శుక్రవారం తెల్లవారుజామున డెలివరీ చేయగా పసిపాప మృతి చెందింది. కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు, ఈ విషయం తెలుసుకున్న మాజీ జెడ్పీ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో పసిపాప మృతి దేహాన్ని చూసి బాధ్యులైన వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బడే నాగజ్యోతి అన్నారు, బాధిత కుటుంబాని ఓదార్చి వారికి మనోధైర్యం ఇచ్చారు, ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు పోరిక విజయ్ రామ్ నాయక్, జిల్లా యూత్ అధ్యక్షులు కోగిల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి పోర్టల్ పై హర్షం వ్యక్తం చేసిన రైతులు

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 18(సాక్ష్యం న్యూస్):
రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు. వెంకటాపూర్ మండలానికి చెందిన రైతు మొగిలి మాట్లాడుతూ గతంలోని పాలకులు ఏర్పాటు చేసిన ధరణి తో



అనేక ఇబ్బందులకు గురయ్యామని, తమభూమి తమ పేరు మీదికి మార్చుకోవడానికి చెప్పులు అరిగేలా కార్యాలయాల చుట్టూ తిరిగామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంతో తమ ఇబ్బందులు తొలిగిపోయే అవకాశం ఉందని ఆశా భావం వ్యక్తం చేశారు. తమ పేరు మీదికి తమ భూమిని మార్చాలని కోరుతూ గత పది సంవత్సరాలుగా అన్ని కార్యాలయాల చుట్టూ తిరిగినప్పటికీ తన సమస్య పరిష్కారం కాలేదని మరో మహిళ రైతు తైనేని సరోజినీ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సాదా బైనమా ద్వారా పత్రాలు ఇచ్చినప్పటికీ ధరణి పోర్టల్ లో పేరు నమోదు కాకపోవడంతో రైతుబంధు అందలేదని, బ్యాంకులవారు రుణాలు ఇవ్వలేదని అన్నారు. తన ఇబ్బందులను గుర్తించి నూతన భూ భారతి లో పట్టా అందజేయాలని కోరారు. తాను సాగు చేసుకుంటున్న భూమిలో పలు రకాల పంటలు పండిస్తున్నప్పటికీ నేటి వరకు తన పేరుపై పట్టా కాలేదని మరో రైతు పర్వతాలు తెలిపారు. తాను మోకాపై ఉన్నప్పటికీ ఇతరుల పేరుపై భూమి ఉందని, ఇప్పటికైనా తన పేరుపై పట్టా చేయాలని కోరారు.

# ధరణి పేరుతో దగా



### అన్నదాతలకు హక్కు కల్పించేందుకు భూభారతి చట్టం తీసుకొచ్చాం హక్కుదారులకే పట్టా పుస్తకాలు: మంత్రి ధనసరి అనసూయ సీతక్క

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 18(సాక్ష్యం న్యూస్):
ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ వద్ద



నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బ్యాక్ ర్యాలీ నిర్వహించారు. భూభారతి సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక హెలికాప్టర్లో ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హెలికాప్టర్ దిగడంతో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, ములుగు జిల్లా ప్రజలు గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. అన్నదాతల భారీ ర్యాలీతో ములుగు వెంకటాపురం లో సందడి వాతావరణం నెలకొంది. రైతులు. కర్షకులు, కాంగ్రెస్ కార్యకర్తలు కదం తొక్కారు.
మంత్రి సీతక్క మాట్లాడుతూ భూభారతి చట్టంతో రైతుకు తన భూమిపై యాజమాన్య హక్కు దక్కనుంది అన్నారు తల్లికి బిడ్డకు మధ్య ఉన్న సంబంధమే, రైతుకు భూమికి మధ్య ఉంటుంది అన్నారు. 10 ఏళ్లలో ధరణి సమస్యతో అన్నదాతలు ఇబ్బందులు పడ్డారు ధరణి కారణంగా యాజమాన్య హక్కులు కోల్పోయిన అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారు అధికారులను బెదిరించి వేలాది ఎకరాల ను ఒక సామాజిక వర్గం కొల్లగొట్టింది ధరణి పేరుతో దగా చేసింది ములుగు నియోజకవర్గంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఒక రావు తనది కానీ భూమికి రైతుబంధు పేరుమీద వేల రూపాయలు పొందాడు రెవెన్యూ రికార్డుల్లో పేర్లు మార్చి ప్రజాధనాన్ని కొల్లగొట్టాడు అధికారులను బెదిరించి తమ పేరు మీదికి భూములు మార్చుకున్నారు ఇప్పుడు ఆ అధికారుల పై బెదిరింపులకు దిగుతున్నారు అందుకే రైతులకు న్యాయం చేసేందుకు భూభారతి చట్టాన్ని తీసుకొచ్చాం రైతుకు ధైర్యాన్ని, ధీమాను ఇచ్చే భూభారతి చట్టాన్ని తెచ్చిన సీఎం కి, పొంగులేటి శీనన్నకు ధన్యవాదాలు తెలిపారు భూభారతి అవగాహన సదస్సుకు వెంకటాపూర్ మండలాన్ని ఎంపిక చేసినందుకు ములుగు జిల్లా పక్షాన కృతజ్ఞతలు భూమి అంటే ఆదాయ వనరే కాదు భూమి అంటే అధికారం ఆత్మగౌరవం అందుకే భూమిపై అన్నదాతలకు హక్కు కల్పించేందుకు భూ భారతి చట్టం తీసుకొచ్చాం ఈ చట్టాన్ని అధికారులు సక్రమంగా అమలు చేసి రైతులకు న్యాయం చేయాలి క్షేత్రస్థాయిలో విచారణ చేసి అసలైన హక్కుదారులకే పట్టా బుక్కులు ఇవ్వాలి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల ప్రభుత్వం, సంక్షేమ ప్రభుత్వం అన్నదాతకు అన్ని రకాలుగా ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోంది ఏక కాలంలో పంట రుణాలను మాఫీ చేశాము సన్న వడ్లకు కింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నాం మూడు కోట్ల మంది ప్రజలకు ఉచితంగా రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం ఒక్కో వ్యక్తికి సన్న బియ్యం పంపిణీ ద్వారా నెలకు 300 రూపాయల వరకు ఖర్చు చేస్తున్నాం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం కాకుండా, ఆర్టీసీ బస్సులను అప్పజెప్పాము ఒక ఏడాదిలోనే 59 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశాము ఒక ములుగు నియోజకవర్గంలోని 400 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు దక్కాయి భూభారతి చట్టంతో రైతుల బాధలు పోయాయి భూమి పోతుందన్న భయాలు లేకుండా అన్నదాతలు ఇక నిశ్చింతగా ఉండొచ్చు అన్నారు

# సింగరేణితో రామప్ప కనుమరుగు

### భవిష్యత్తు ప్రమాదాలపై చర్చ
### రామప్ప లో ప్రపంచ వారసత్వ దినోత్సవం నిర్వహించిన కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 18(సాక్ష్యం న్యూస్)
సింగరేణి ఓపెన్ కాస్ట్ కు ప్రభుత్వంఅనుమతులు ఇస్తే రాబోయే రోజుల్లో దానివల్ల వచ్చే పర్యవసానాల మూలంగా రామప్ప దేవాలయం కనుమరుగయ్యే అవకాశం ఉందని కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రొఫెసర్ పాండురంగారావు అన్నారు. ఈరోజు ఆయన ఆ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ వారసత్వ దినోత్సవం రామప్ప దేవాలయంలో టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు ,మాజీ తెలంగాణ రాష్ట్ర జలవనుల అభివృద్ధి సంస్థ చైర్మన్ ఈ ప్రకాష్ గారితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు భవిష్యత్తులో రామప్ప దేవాలయానికి ఏర్పడనున్న ప్రమాదాల గురించి చర్చించారు,రామప్ప దేవాలయం పరిరక్షనలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.
800 సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ములుగు జిల్లాలో ఉ ఒడడం మనకెంతో గర్వకారణం అన్నారు. సింగరేణి సంస్థ 300 మీటర్ల లోతు వరకు ఓపెన్ కాస్ట్ నిర్వహించడం మూలంగా తలెత్తే ప్రమాదాలను ఈ సందర్భంగా ఆయన వివరించారు గతంలో రామప్ప దేవాలయ పరిసర ప్రాంతాల్లో భూకంపాలు



వచ్చిన ఆనవాళ్లు కూడా ఉన్నాయన్నారు. సింగరేణి సంస్థ ఇక్కడ తవ్వ కలు చేపడితే రామప్ప సరస్సులో బుంగలు ఏర్పడి రామప్ప కట్ట కూడా తెగి ఆ నీటి మూలంగా దేవాలయంతోపాటు పరిసర గ్రామాలు కూడా మునక గురయ్యే అవకాశం ఉ ందన్నారు. సింగరేణి సంస్థ రామప్ప దేవాలయ పరిసరాల్లోకి పనులు పెట్టకుండా ప్రభుత్వం పర్మిషన్లు ఆపి ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప దేవాలయాన్ని కాపాడేందుకు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ దేవ ప్రతాప్, ప్రొఫెసర్ సాంబయ్య, ప్రొఫెసర్ గణపతి రామప్ప పరిరక్షణ సమితి అధ్యక్షులు రామ్మోహన్రావు,మాజీ నిట్ వరంగల్ ప్రొఫెసర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మా భూమి జోలికి వస్తే సహించేది లేదు...

### కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారు: పూనెం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఏప్రిల్ 18 ,(సాక్ష్యం న్యూస్),
మా భూమి జోలికి వస్తే సహించేది లేదని, కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని పూణెం శ్రీనివాస్ అన్నారు .శుక్రవారం లక్ష్మీదేవిపల్లి మండలం లోతువాగు గ్రామపంచాయతీ పరిధిలోని మోకాళ్ళ గుంపు వద్ద ఉన్న తమ భూమిపై కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని, ఇంటిపేరును అడ్డం పెట్టుకుని నేనే వారసుడినంటూ నమ్మిస్తు పడిగ ప్రశాంత్ చేస్తున్న ప్రచారాన్ని ఖండిస్తూ పడిగ పాపయ్య వారసురాలైన పడిగ పద్మ అలియాస్ తాటి పద్మతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2004 సంవత్సరంలో పడిగ పాపయ్య కి చెందిన 1.30 ఎకరాలు సర్వే నెంబర్. 17/56/ అ. 17/56/అ భూమిని గలిగా బాబురావుకు విక్రయించగా, 2013లో నీలం రామయ్య కొనుగోలు చేశారని, 2018లో తాము కొనుగోలు చేసినట్టు తెలిపారు. పడిగ ఇంటి పేరు చెప్పి తానే వారసుడినని చెప్పుకుంటే సరిపోదని ఎలాంటి లేకుండా పడిగా ప్రశాంత్ ఏ విధంగా వారసుడు అవుతాడొ చెప్పాలన్నారు. పడిగ పాపయ్యకు ఐదుగురు సంతానం కాగా పద్మ మాత్రమే జీవించి ఉ న్నారని, కానీ పడిగ ప్రశాంత్, ఎలకం రామకృష్ణ కావాలని తనపై కక్ష సాధింపు



చర్యల్లో భాగంగా ఇదంతా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లు లోతువాగు సర్పంచ్ గా ఉన్న పడిగ ప్రశాంత్ ఏ రోజు కూడ ఈ భూమి విషయంలో సహకరించకపోగా నేడు ఇలా నేడు ఇలా చేయడం దారుణమన్నారు. తన తండ్రి పడిగ పాపయ్య భూమిని వేరే వాళ్లకు అమ్మడం జరిగిందని పడిగా పాపయ్యకు తామే వారసులమన్న పడిగ పద్మ అలియాస్ తాటి పద్మ పడిగా ప్రశాంత్ కి ఈ భూమికి ఎలాంటి సంబంధం లేదన్నారు. అసలు ఈ భూమికి పడిగా ప్రశాంత్ ఎటువంటి సంబంధం లేదని కావాలనే ఈ భూమి విషయంలో గొడవ చేస్తూ ఇబ్బందులను పెడుతున్నాడని, వారి పేరు మీద ఉన్న భూములను అమ్ముకున్న ప్రశాంత్ ఈ భూమి విషయంలో వివాదాలు సృష్టిస్తే ఉపేక్షించేది లేదని. ఇప్పటికే ఈ భూమి వివాదంలో పోలీస్ స్టేషనులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలి :కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 18,( సాక్ష్యం న్యూస్ )
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు చూసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలు మేరకు, జనవరి 26 నుండి ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ అమలు ప్రారంభం చేయడం జరిగిందన్నారు. పైలెట్ గ్రామాల్లో ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి స్వంత స్థలం ఉంటే వారికి మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి లబ్ధిదారులకు ముందుగా పంచాయతీ కార్యదర్శి ,వర్క్ ఇన్స్పెక్టర్ మార్క్



అవుట్ ఇచ్చిన తరువాత, బేస్మెంట్ స్థాయి వరకు పూర్తి చేసినాకా, పంచాయతీ కార్యదర్శి,సిబ్బంది , తన లాగిన్లో ఫోటో కాప్చర్ చేసి ఆన్లైన్లో అప్లోడ్ చేస్తారు, కానీ భద్రాచలం గ్రామ పంచాయతీ లో ఓ అధికారి సరిఅయిన విచారణ చేయకుండా బేస్మెంట్ లెవెల్ లేని లబ్ధిదారులకు ఆన్లైన్లో అప్లోడ్ చేశారని ఆధునిక సాంకేతిక విచారణ లో తెలిసిందన్నారు. అందుకే పూసా జగదీష్ అనే వ్యక్తి కి విధుల నుండి తొలగించడం జరిగిందన్నారు. ఇలాంటి పొరపాట్లు జరుగకుండా చూడాలని అధికారులకి ఆదేశించారు, ఎక్కడైనా ఇలాంటి పొరపాట్లలకు పాల్పడిన వారి పై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## ప్రతి ఒక్కరూ తనను తాను తగ్గించుకొని దైవచింతన కలిగి ఉండాలి: రెవరెండ్ కాంతారావు

హత్నూర, ఏప్రిల్ 18(సాక్ష్యం న్యూస్)
సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని కాసాల, దౌల్తాబాద్, కొన్యాల,





ముచ్చర్ల, రెడ్డిపాలెం, తదితర గ్రామాలలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా రెవరెండ్ బీ కాంతారావు, మాట్లాడుతూ 40 రోజులపాటు పవిత్రతతో ఉపవాస దీక్షలు చేపట్టి శుక్రవారం ఆలయంలో ఏసుక్రీస్తు సిలువపై పలికిన ఏడు మాటలపై వాక్యఉపదేశం చేయడం జరిగిందన్నారు. 1 తండ్రి విరేమి చేయుచున్నారో విరు ఎరుగరు గనుక వీరిని క్షమించ 2 నీవు నాతో కూడా పరదేశిలో ఉందువు 3 అమ్మ ఇదిగో నీ కుమారుడు 4 ఏలి ఏలిలామా సమక్త దేవా దేవా నన్ను ఎందుకు చేయి విడిచితివి అని అర్థం 5 దప్పికొనుచున్నానేను లేఖన భాగం నెరవేరినట్లు 6 సమాప్తమైనది చిరకను పుచ్చుకొని తలను వంచి ఆత్మను అప్పగించను 7 తండ్రి నీ చేతికి నా ఆత్మను అప్పగించుకుంటున్నాను ఏసుక్రీస్తు ఈ లోకానికి మానవ రూపంలో వచ్చి 33½ సంవత్సరాలు అనేక అద్భుత కార్యములు చేసి లోక పాపపర్యారార్థం సిలువ వేయబడి తన్ను తాను తగ్గించుకొనినట్లు ప్రతి మానవుడు ఇతరుల పట్ల ప్రేమ అభిమానం కలిగి ఒకరినొకరు గౌరవించుకుని ప్రేమ త్యాగం కరుణ చూపాలని వాక్య సందేశం చేశారు ఈ కార్యక్రమంలో పాస్తొరేట్ కమిటీ మెంబర్స్ పాముల భాస్కర్, ప్రభాకర్, లక్ష్మణ్ గూడెపు భాస్కర్, శంకర్ ప్రభాకర్, యాదగిరి, సాగర్, ఆశయ్య, వీరయ్య, మాధవ పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి..

**కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు..**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 18 ,(సాక్ష్యం న్యూస్ )
రాజపేట,విఠల్ రావ్ నగర్ ,పీకే వన్ సెంటర్ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కోరుతూ గ్రామస్తులు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. మణుగూరు తహసిల్దార్ కార్యాలయంలో ఆయనను కలిసి గ్రామస్తులు మాట్లాడుతూ రాజపేట ,విట్టల్ రావు నగర్ ,పీకే వన్ సెంటర్, బాపనగుంట గ్రామాలు సింగరేణి ఎఫెక్ట్ ఏరియాతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ప్రతిరోజు సింగరేణి



బ్లాస్టింగ్ తో ఇల్లులు దెబ్బతిన్నాయని గోడలు బీటలు వారి , క్రాకులు వచ్చాయని దుమ్ము ధూళి ఇండ్ల మీద పడడం, చెట్ల మీద పడడంతో మంచినీరు కూడా కాలుష్యం అయిపోయిందని, ప్రతిరోజు గ్రామాలలో ఏదో ఒక సమస్యతోవ్యక్తి ప్రజల రోగాల బారిన పడి ఆసుపత్రి పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు , ఈ ఏరియాలలో సింగరేణి కోసం భూములు ఇచ్చే రైతుల ఇల్లు కూడా ఉన్నాయని ,కేవలం మా గ్రామం నుండి 50 మీటర్ల దూరం నుంచి బ్లాస్టింగ్ జరిగితే ఈ గ్రామాలలో మేము ఎలా జీవించాలని వారు అన్నారు. ఒక కిలోమీటర్,రెండు కిలోమీటర్ల దూరం నుంచే బ్లాస్టింగ్ జరిగితే ఇండ్లు ఊగిపోతున్నాయని, అలాంటిది 50 మీటర్ల దూరంలో బ్లాస్టింగ్ జరిగితే మేము ఎలా నివసించాలని ప్రశ్నించారు. కావునా సంబంధిత అధికారులు దృష్టి సారించి తగిన పరిహారం ఇచ్చి ,మమ్మల్ని కూడా సురక్షిత ప్రాంతాలకు తరలించి, మాకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు ,గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# జర్నలిస్టుల డైరీ ఆవిష్కరణ



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 18(సాక్ష్యం న్యూస్)** ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ డైరీ రాష్ట్ర మంత్రి సీతక్క ఆవిష్కరించారు. ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహంలో మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు, అనంతరం టి డబ్ల్యూ జె ఏ నూతన డైరీ ని ఆవిష్కరించిన మంత్రి సీతక్క ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏజెన్సీ గ్రామాలలోని ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండాలని మంత్రి సీతక్క ట్రైబల్ జర్నలిస్టులను సూచించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బానోతు, వెంకట్ నాయక్, ములుగు జిల్లా అధ్యక్షులు, బానోత్ వెంకన్న, గౌరవ అధ్యక్షులు భూక్య సునీల్, జిల్లా కార్యదర్శి, ముక్లూత్, శరత్, జిల్లా నాయకులు, భానోత్, యోగి కీతిరి బిక్షపతి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మానవ హక్కుల సంఘం చైర్మన్‌గా ధూళిపూడి



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 18 ,(సాక్ష్యం న్యూస్),**జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా చైర్మన్ గా ధూళిపూడి శివప్రసాద్ ఎన్నుకోవడం జరిగిందని జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి రమేష్ తెలిపారు. శుక్రవారంమణుగూరు మండల పర్యటనలో భాగంగా ఆయన మాట్లాడుతూ బిర రమేష్ ని జిల్లా కార్యదర్శిగా ,మణుగూరు మండల చైర్మన్ గా భోగ వెంకటేశ్వర్లు ని ,మణుగూరు మండల ప్రధాన కార్యదర్శిగా వాకపల్లి ప్రవీణ్ బాబు ను ఎన్నుకోవడం జరిగిందన్నారు. అనంతరం ధూళిపూడి శివప్రసాద్ మాట్లాడుతూ.. సమాజంలో మానవ హక్కుల ఉల్లంఘన ఎవరికి జరిగిన మమ్ములను సంప్రదిస్తే వారికి తగు న్యాయం జరిగే విధంగా బాధితులకు అండగా నిలుస్తామని తెలిపారు.

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలి: ఎమ్మెల్యే



**మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 18 ఏప్రిల్** మెదక్ మండలం రాజిపల్లిలికొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని మెదక్ నియోజకవర్గ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. మెదక్ మండలం రాజిపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు సంబంధిత ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కొనుగోలు కేంద్రాల వసతుల పై ఆరా తీశారు. వరి కాకుండా ఇతర పంటలు సాగు చేస్తున్నారా? లేదా అని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కాంటాలు, తేమ యంత్రాలు, రిజిస్టర్లు తనిఖీ చేశారు. ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు ఉన్నాయా లేవా అని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆరా తీశారు. అనంతరం శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించి . రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు.

### భూ వివాదాలు సత్వర పరిష్కారానికి
### భూ భారతి చట్టం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని
## మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు అన్నారు



**మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం 18 ఏప్రిల్** శుక్రవారం రామాయంపేట రైతువేదికలో భూ భారతి చట్టం రెవెన్యూ అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మెదక్ ఆర్డీవో రమాదేవి, తహసిల్దార్ రజని, ప్రజా ప్రతినిధులు రైతులతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. భూ భారతి నూతన చట్టంపై ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల కష్టాలను తీర్చే ప్రభుత్వంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ధరణి విషయమై మాటను ఇచ్చారని, ధరణి స్థానంలో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు, ప్రజలకు ఉపయోగపడే నూతన భూ భారతి చట్టాన్ని తీసుకు వచ్చారని అన్నారు. క్షేత్రస్థాయిలో రైతులు, ప్రజల అభిప్రాయాలను తీసుకున్న తదపరి భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందన్నారు. రైతులు వారి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించే విధంగా పగడ్బందీగా ఈ చట్టాన్ని అమలు చేసేందుకు జిల్లాలో రెవెన్యూ యంత్రాంగం పనిచేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాలకు ఈ చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి పేదవాని ఆకలి తీర్చేందుకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. విద్యా, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. పేద విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందించి వారు ఉన్నత స్థానంలో స్థిరపడాలనే ఉద్దేశంతో రామాయంపేట పట్టణంలో 200 ఎకరాలలో పాఠశాలల నిర్మించి విద్యాభివృద్ధికి కృషి చేయనున్నట్లు చెప్పారు. భూ భారతి చట్టంపై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భూ భారతి చట్టం మార్గదర్శకాలను రైతులు, ప్రజలకు తెలియజేసేందుకు జిల్లాలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భూ భారతి చట్టంలో భూ సమస్యల పరిష్కారం కోసం కొత్త రూల్స్ వచ్చాయన్నారు. నూతన చట్టం రూల్స్ గురించి తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లకు, ఆర్ఐలకు కలెక్టరేట్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరికీ నూతన చట్టం భూ భారతి, దానిలోని అంశాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. ఇంతకు ముందు ఉన్న ధరణిలో కోల్పోయిన భూ హక్కులు ఏవైతే ఉన్నాయో ఇప్పుడు వచ్చిన కొత్త చట్టంలో ఎలాంటి హక్కులు ఉన్నాయనేది తెలియజేసేందుకే ఈ సదస్సు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సదస్సులో పాల్గొన్న రైతులు, ప్రజలు ఇంతకు ముందు ధరణిలో ఎలాంటి హక్కులు ఉన్నాయి, ఇప్పుడు భూ భారతి చట్టంలో ఎలాంటి హక్కులు ఉన్నాయనే అంశాల గురించి అడిగిన సందేహాలపై అవగాహన కల్పించారు. సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాల్లో నూతనంగా వచ్చిన భూ భారతి చట్టం గురించి ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా స్థాయిలో రైతులకు, ప్రజలకు లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా ఉచిత న్యాయ సేవలు అందిస్తామన్నారు. నూతన చట్టం ద్వారా తప్పులు సవరించుకోవడానికి అవకాశం ఉందన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే తహసీల్దార్ రిపోర్ట్ మొదలుకొని ఆర్డిఓ, కలెక్టర్, ఆపైన సిసిఎల్ఏ వరకు అప్లై చేసుకునే అవకాశం ఉందన్నారు. త్వరలోనే గ్రామ పాలన అధికారులను ప్రభుత్వం నియమించనుందన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షులకు అభినందనలు



**కోదాడ ఏప్రిల్ 18 (సాక్ష్యం )** నూతనంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ఎన్నికైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువా బోకేలతో అభినందనలు శుక్రవారం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి మరెన్నో పదవులు అలంకరించాలని మనస్ఫూర్తిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కొండాపూర్ణ, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సులోచన రావు, మాజీ సర్పంచ్ గద్దల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

### కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డి ఘనంగా సన్మానం



**కోదాడ ఏప్రిల్ 18 (సాక్ష్యం)** స్థానిక కోదాడ పట్టణం చెందిన బార్అసోసియేషన్ అధ్యక్షుడు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డిఏకగ్రీవం గా ఎన్నిక అయినందుకు శుక్రవారం కోదాడ లోని నయానగర్ లో వారి నివాసం నందు నాయకులు విద్యా సంస్థ చైర్మన్ కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన కేజి టు పి జీ విద్యాసంస్థల రాష్ట్ర నాయకులు గింజల రమణారెడ్డి,సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వేంకటేశ్వర రావు,యం యస్ విద్యా సంస్థల సీ ఈ వో యస్ యస్ రావు.ఈ సందర్భంగా రమణా రెడ్డి మాట్లాడుతూ కోదాడలోశాశ్వత కోర్టు భవనాలు త్వరిత గతిన పూర్తి ఇయ్యేలా కృషి చేయాలని కోరారు.

### అనాథ పిల్లలకు దుబ్బాక
## సమర్ధ మహరాజ్ ఆర్థిక సహాయం



**సాక్ష్యం (పాపన్నపేట,ఏప్రిల్18)** పాపన్న పేట మండల పరిధిలోని కుర్తివాడ గ్రామానికి చెందిన ముగ్గురు అనాథ పిల్లలకు దుబ్బాక శ్రీ సద్గురు స్వామీ సమర్ధ మహరాజ్ తరపున శుక్రవారం నాడు రూ.11000/-ఆర్థిక సహాయం అందజేసినట్లు ఆశ్రమ తరపున కొత్త విషాంత్ గుప్తా తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామీ సమర్ధ మహరాజ్ సామాజిక సేవ విషయంలో సద్గురు మహరాజ్ స్పందించి ఆర్థిక సహాయం అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొత్తూరి స్రవంతి శ్రీనివాస్, మధుసూదన్ చారి,పిల్లల మేనమామ కమలాకర్, చంద్రమోహన్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు గురైన రైతులకు గాయాలు

పరామర్శించిన జనగామ ఎమ్మెల్యే డా పల్లా



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** జనగామ జిల్లా బచ్చన్న పేట మండలం అలింపురం గ్రామంలోని ఐకేపీ కొనుగోలు కేంద్రం వద్ద బుధవారం పిడుగుపాటు గురై దాదాపుగా 12మంది రైతులు గాయాలపాలయ్యారు.




వెంటనే ఘటన స్థలంలో ఉన్న స్థానికులు జనగామ జిల్లా ప్రభుత్వం హాస్పిటల్ కు తరలించారు. విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి శుక్రవారం రోజునవెంటనే అక్కడికి చేరుకొని గాయాలు పాలైన రైతులందరిని పరామర్శించి ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్యం కోసం అవసరమైతే హైదరాబాద్ కు తరిలించేలా ఏర్పాటు కూడా చేస్తానని హామీ ఇచ్చారు.

### పిడుగు పాటుకు గురై మూడు పాడే గేదెలు మృతి

రైతులను ఫోన్ ద్వారా పరామర్శించిన ఎమ్మెల్యే

**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** జనగామ నియోజకవర్గం లో చేర్యాల మండలం పోతిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన గుడిసె శ్రీధర్ అనే వ్యక్తి రెండు పాడే గేదెలు, అదే గ్రామానికి చెందిన గడ్డం నరేష్ అనే వ్యక్తి పాడి గేదె పిడుగుకు గురై మృతి చెందాయి.ఈ అకస్మాత్తుగా జరిగిన ఘటనతో రైతుకు తీవ్ర నష్టం జరిగింది.ఈ విషయాన్ని తెలుసుకున్న జనగాం ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు వెంటనే స్పందించి, శుక్రవారం బాధిత రైతుల కుటుంబాలను ఫోన్ ద్వారా పరామర్శించారు.



వారి బాధను అడిగి తెలుసుకొని, ధైర్యం చెప్పారు.తర్వాత స్థానిక తహసీల్దార్‌తో మాట్లాడి, ప్రభుత్వం తరపున వెంటనే నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాన్య రైతులకు ఇలాంటి విపత్తులు జీవనాధారాన్ని కోల్పోయే పరిస్థితులను తెచ్చిపెడుతున్నాయన్నారు..ప్రభుత్వ సహాయం వెంటనే అందే దిశగా తాను కూడా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రైతులు దేశానికి వెన్నెముకలని, వారి సంక్షేమం కోసం ఎల్లప్పుడూ ఈ ప్రభుత్వం అండగా ఉండాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు అన్నారు.

## ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే లక్ష్యం పాయం





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఏప్రిల్ 18,( సాక్ష్యం న్యూస్),** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడమే లక్ష్యం గా కృషి చేయడం జరుగుతుందని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఆయన మణుగూరు మండలం లంక మల్లారం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు అయిన గనిబోయిన పార్వతి,పాయం హేమలత,పాయం నరసమ్మ, పాయం అలివేలు, పోలోజు అశ్విని దుగ్గం విరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. బేస్మెంట్ వరకు పూర్తి చేసిన వెంటనే రూ.లక్ష లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తామని తెలిపారు. పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు . అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు .ఈ కార్యక్రమంలో మణుగూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్ , నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి , టౌన్ అధ్యక్షులు శివ సైదులు , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు , పాల్గొన్నారు.

### నేడే ఎర్రగొండపాలెంలో
## " సర్దార్ గౌతు లచ్చన్న" వర్ధంతి వేడుకలు నిర్వహణ

– బీసీ సంఘాల నియోజకవర్గ అధ్యక్షులు "గజ్జా వెంకటేశ్వర్లు గౌడ్" ఆధ్వర్యంలో
ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హాజరు కావాల్సిందిగా కోరడమైన్నాది

**బ్యూరో ఇంచార్జ్ : సాక్ష్యం** ఉత్తరాంధ్ర నుంచి ఎగసిపడ్డ రాజకీయ కెరటం " సర్దార్ గౌతు లచ్చన్న " జీవితాంతం బలహీనవర్గాల కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన పేదల ఆశాజ్యోతి ఆయన... దేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత సర్దార్ అనే గౌరవం పొందిన



ఏకైక వ్యక్తి ఆయనే... ఆ రాజకీయ మహా శిఖరం సర్దార్ గౌతు లచ్చన్న..స్వాతంత్ర్య సమరయోధుడిగా,జమీందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా రైతు ఉద్యమాలు నడిపిన ఉద్యమకారుడిగా,రాజకీయ నాయకుడిగా గౌతు లచ్చన్న సాగించిన ప్రయాణం ఆయన్ను మహనీయునిగా నిలబెట్టింది. శనివారం నాడు " సర్దార్ గౌతు లచ్చన్న " వర్ధంతి వేడుకలు నిర్వహణలో ఇలాంటి మహనీయులను తలుచుకుని ఆ స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందన్నీ,కావున ప్రతి ఒక్కరూ ఎర్రగొండపాలెం పట్టణంలో గల " సర్దార్ గౌతు లచ్చన్న " కాంస్య విగ్రహం వద్దకు చేరుకొని సరిగ్గా ఉదయం 10 గంటలకు ఆయనకు నివాళులర్పించవలసిందిగా ఎర్రగొండపాలెం బీసీ సంఘాల నియోజకవర్గ అధ్యక్షులు "గజ్జా వెంకటేశ్వర్లు గౌడ్" పిలుపునిచ్చారు.

### ఎమ్మెల్యేను కలిసిన టెలీకామ్
## కాలనీ నూతన వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



**బోయిన్పల్లి ఏప్రిల్ 18 (సాక్ష్యం న్యూస్)** వెంకటాపురం డివిజన్ పరిధిలోని టెలీకామ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతనంగా ఏర్పాటయిన కమిటీ సభ్యులు బోయిన్పల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కాలని వాసులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా కాలనీకి సంబంధించిన పలు సమస్యలను ఎమ్మెల్యేకు వినతి పత్రం ద్వారా తెలియజేయడం జరిగింది.భూగర్భ డ్రైనేజ్, సి. సి. రోడ్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలనీ ఎమ్మెల్యే ను కోరాడంతో స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత వాటర్ వర్క్స్ జి. యం. సునీల్, బల్దియా ఈ.ఈ. శ్రీకాంతి,డి.ఈ.రఘుపతి గార్లతో మాట్లాడి టెలికం కాలనీకి సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.ఎమ్మెల్యే ను కలిసిన వారిలో రమణారెడ్డి, కుముద దేవి, సంజయ్, ప్రమోద్ కుమార్, బ్రహ్మ చారీ సురేష్ తదితరులు ఉన్నారు. సమస్యలు విని వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి టెలికాం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అంతర్జాతీయ చారిత్రక కట్టడాల దినోత్సవం



**సాక్ష్యం(మెదక్ ప్రతినిధి ఏప్రిల్ 18)** అంతర్జాతీయ అంతర్జాతీయ చారిత్రక కట్టడాల దినోత్సవం సందర్భంగా మెదక్ జిల్లాలో ఉన్న చారిత్రాత్మక కట్టడాలైన వేల్పుగొండ తుంబురేశ్వర స్వామి ఆలయం వెల్దుర్తి కాకతీయ కళాతోరణం కొంటూరు మసీద్ సిఎస్ఐ చర్చ్ లాంటి ఎన్నో అద్భుతమైన పురాతన కట్టడాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని ముఖ్యంగా కాలగర్భంలో కలిసిపోబోతున్న అత్యద్భుతమైన శిల్ప సంపద మన మెదక్ జిల్లాలో వెల్దుర్తి టేక్మాలు వేల్పుగొండ మదూరు తదితర గ్రామాల్లో ఉన్నాయని అలాంటి శిల్పాలను కాపాడుకోవాల్సిన, తర్వాత తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిదని పాత జిల్లాలో ఉన్నట్టు మన కొత్త మెదక్ జిల్లాలో కూడా ఒక మ్యూజియం ఏర్పాటు చేసుకొని ప్రస్తుతం చాలా గ్రామాల్లో పడి ఉన్న ఆదరణ నోచుకోలేక లేని పురాతనమైన శిల్పాలను అదే ఊరిలో లేదా మెదక్ పట్టణంలోనైనా ఒక మ్యూజియం ఏర్పాటు చేసుకోవాలని దాని ద్వారానైనా తర్వాత తరాలకు ఆ గ్రామాల చరిత్ర మన మెదక్ జిల్లా చరిత్ర తెలుస్తుందని ఇంకా పాడు బడుతున్న పురాతన కట్టడాలను కాపాడుకోవాలని ఔత్సాహిక చరిత్ర పరిశోధకుడు సంతోష్ తెలిపారు.

# పడకేసిన పారిశుధ్యం

మురుగు పారదు.. కంపు వదలదు

**( మెదక్, టేక్మాల్ 18,సాక్ష్యం న్యూస్ )** మెదక్ జిల్లా టేక్మాల్ మండలం ఎలకుర్తి శేరిపల్లి,గ్రామాల్లో మురుగు అస్తవ్యస్తంగా తయారైంది. కాలువల్లో మురుగు నీరు పారకుండా చెత్తా చెదారం పేరుకుపోవడంతో దోమలకు ఆవాస కేంద్రాలుగా మారాయి.రోజుల తరబడి కాలువలో పేరుకుపోయిన చెత్తను తొలగించకపోవడం వల్ల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దీనికి తోడు దోమల బెడద అధికంగా ఉన్నాయని, దోమకాటుకు ఎప్పుడు ఏ రోగం సోకుతుందోనని గ్రామ ప్రజలు భయాందోళన చెందుతున్నారు. సమస్యను పరిష్కరించాలని గ్రామ అధికారికి ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ అధికారి స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు.



## డిప్యూటి సిఎం పవన్ పెద్ద మనసు

### గిరిజనుల ముఖాల్లో చిరునవ్వులు

### కాల్లకు చెప్పులతో కనిపించిన గిరిజనులు

అమరావతి,ఏప్రిల్18(సాక్ష్యం): డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా దుంబ్రిగుడ మండలం పెదపాడు గ్రామస్థులందరికీ చెప్పులు పంపిణీ చేశారు. ఇటీవల అడవితల్లి బాట అనే కార్యక్రమంలో భాగంగా పవన్ ఆదివాసీ గ్రామం పెదపాడులో పర్యటించిన సమయంలో పాంగి మిథు అనే వృద్ధురాలు పవన్‌కళ్యాణ్ కోసం నడిచి వచ్చి స్వాగతం పలికారు. ఆ వృద్ధురాలితో పాటు గ్రామంలోని అనేక మంది మహిళలు చెప్పులు లేకుండా ఉన్నట్లు ఆయన గుర్తించారు. వారిని కనీసం చెప్పులు లేకండా చూసి చలించి పోయారు. గ్రామంలో ఎంత మంది జనాభా నివసిస్తున్నారని స్థానిక అధికారులను అడిగారు. ఆ గ్రామంలో దాదాపు 345 మంది నివసిస్తున్నారని తెలుసుకున్నారు. వెంటనే వారందకీ ఏ సైజు చెప్పులు సరిపోతాయో తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు. తాజాగా గురువారం గ్రామంలోని అందరికీ డిప్యూటీ- సీఎం కార్యాలయ సిబ్బంది చెప్పులు పంపిణీ చేశారు. పవన్ కళ్యాణ్ నుంచి బహుమతి అందుకున్న తర్వాత గ్రామస్థులు భావోద్వేగానికి గురయ్యారు. డిప్యూటీ సీఎంకు గ్రామస్థులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మా పవన్ సర్ వచ్చి మా పోరాటాలను గుర్తించారు. మరే ఇతర నాయకుడు మా సమస్యలను పట్టించుకోలేదు. మా గ్రామాన్ని సైతం ఎవ్వరూ సందర్శించలేదు. మా గ్రామాన్ని సందర్శించి తమ ఇబ్బందులను పరిష్కరించినందుకు ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలని ఓ గ్రామస్థుడు భావోద్వేగానికి గురయ్యాడు. తమ కోసం ఏకంగా ఉప ముఖ్యమంత్రే చెప్పులు పంపడంతో వాటిని ధరించి సంతోషం వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బంది బోయిపల్లి పవన్‌తోపాటు బృంద సభ్యులు, స్థానిక సర్పంచి వెంకటరావు గురువారం ప్రతి ఇల్లు తిరుగుతూ వాటిని పంపిణీ చేశారు. తమ కష్టం తెలుసుకొని.. చొరవ తీసుకొని తీర్చిన పవన్‌కల్యాణ్‌కు గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్సీ రిజర్వేషన్లపై నోటిఫికేషన్ జారీ

### ఆయా వర్గాలకు రిజర్వేషన్ల వర్తింపు

అమరావతి,ఏప్రిల్18(సాక్ష్యం): ఎస్సీ వర్గీకరణపై ఉపకులాలకు వర్తించే రిజర్వేషన్లను నిర్వచిస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి గురువారం ప్రభుత్వం గెజిట్ జారీ చేసింది. తాజాగా రిజర్వేషన్ నిబంధనలు, మార్గదర్శకాలు విడుదల చేస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నిబంధనలు తక్షణం అమల్లోకి వస్తాయని పేర్కొంది. దీని ప్రకారం.. మొదటి గ్రూప్‌లో ఉన్న రెల్లి సహా 12 ఉపకులాలకు 1 శాతం రిజర్వేషన్ వర్తించనుంది. రెండో గ్రూప్‌లో మాదిగ సహా 18 ఉపకులాలకు 6.5 శాతం రిజర్వేషన్, మూడో గ్రూప్‌లో మాల సహా 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్ కల్పించనున్నారు. ఎస్సీ వర్గీకరణ కింద మొత్తం 15 శాతం రిజర్వేషన్ కల్పించేలా ప్రభుత్వం నిబంధనలు జారీ చేసింది. మొత్తం 200 రోస్టర్ పాయింట్లను అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మూడు కేటగిరిల్లోనూ మహిళలకు 33.3 శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఒక వేళ అర్హులు లేకుంటే తదుపరి నోటిఫికేషన్‌కు ఖాళీలను బదలాయిస్తామని ఉత్తర్వుల్లో పేర్కొంది.

## కొత్తవలస జిందాల్ మూసివేత

విజయనగరం,ఏప్రిల్18(సాక్ష్యం): విజయనగరం జిల్లా కొత్తవలస మండలం అప్పన్నపాలెం వద్ద జిందాల్ స్టెయిన్‌లెస్ లిమిటెడ్ పరిశ్రమ మరోసారి మూతపడింది. దీంతో కార్మికులు ఆందోళనకు దిగారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 500 కుటుంబాలు ఉపాధి పొందుతున్న ఈ కర్మాగారం మూతపడితే వందలాది మంది రోడ్డున పడాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితేఉత్పత్తికి ముడి సరకులు లభ్యం కాకపోవటం, రవాణా తదితర ఇబ్బందుల కారణంగా మూసివేస్తున్నట్లు యాజమాన్యం నోటీసును అతికించింది. ఒడుదొడుకుల కారణంగా ఈ పరిశ్రమ గతేడాది ఇదే సమయంలో మూతపడినప్పటికీ.. అది స్వల్ప కాలమే. 2020-21 మధ్య కాలంలో మాత్రం తీవ్ర సంక్షోభం కారణంగా దాదాపు 11 నెలల పాటు- కార్యకలాపాలను నిలిపివేసింది. ప్రస్తుతం మరోసారి గడ్డు పరిస్థితులు ఎదురయ్యాయి. జిందాల్ యాజమాన్యం పరిశ్రమను అర్ధంతరంగా మూసివేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని కార్మికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

## మత విద్వేషాలు రెచ్చగొడుతున్న జగన్: నిమ్మల

పాలకొల్లు,ఏప్రిల్18(సాక్ష్యం): మరోసారి అధికారం కోసం జగన్ విద్వేషాలు రెచ్చగొడుతున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. పాస్టర్ ప్రవీణ్ రోడ్డు ప్రమాద ఘటనపై దుష్ప్రచారం చేసి.. మతాల మధ్య చిచ్చుపెట్టాలని చూశారని అన్నారు. వక్ఫ్ బిల్లుపై వైకాపా ద్వంద్వ వైఖరి దేశవ్యాప్తంగా అందరికీ తెలిసిందని చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గంలో శుక్రవారం మంత్రి నిమ్మల పర్యటించారు. పోడూరులో రూ.2.62 కోట్లతో పంటకాల్వల వద్ద రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్లమెంట్ చరిత్రలో ఓటింగ్ అయ్యాక విప్ జారీ చేసిన ఘనత జగన్‌దే. నాస్తికుడిని తితిదే ఛైర్మన్‌గా నియమించడం జగన్ చేసిన తప్పు. ఆయనకు చెందిన రూ.800 కోట్ల విలువైన షేర్లను ఈడీ సీజ్ చేసింది. దేశంలోని విచారణ సంస్థలన్నీ ఆయన్ని వేలెత్తి చూపుతున్నాయని పేర్కొన్నారు.

## బెట్టింగ్ యాప్‌లపై త్వరలోనే నిసేధం

### సమగ్రచట్టం తెస్తామన్న మంత్రినారా లోకేశ్

అమరావతి,ఏప్రిల్18(సాక్ష్యం): బెట్టింగ్ యాప్‌లపై రాష్ట్రంలో ఉక్కుపాదం మోపుతామని మంత్రి లోకేష్ హెచ్చరించారు. బెట్టింగ్ యాప్‌లపై లోకేష్ స్పందించారు. బెట్టింగ్ యాప్‌ల వలన జీవితాలు నాశనం అవుతున్నాయని తనకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఎక్స్‌లో పెట్టిన ఒక పోస్టుపై లోకేష్ తీవ్రంగా స్పందించారు. బెట్టింగ్ యాప్‌లపై రాష్ట్రంలో ఉక్కుపాదం మోపుతామన్న లోకేష్.. ఏపీలో బెట్టింపు యాప్‌ల నిషేదానికి సమగ్ర విధానాన్ని తీసుకువస్తామని తెలిపారు. ఇది దేశానికే ఆదర్శంగా ఉండే విధానంగా ఉంటుందని చెప్పారు. న్యాయపరమైన అన్ని అవకాశాలను ఉపయోగించుకుని బెట్టింగ్ సంస్కృతిని ఆపేందుకు ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. బెట్టింగ్ యాప్‌ల వలన జీవితాలు నాశనం అవుతున్నాయని పేర్కొన్నారు. అనేక మంది బెట్టింగ్ యాప్‌లకు ఆకర్షితులై ఆర్థికంగా దెబ్బతింటున్నారని, ఇట-వంటి పరిస్థితి నుంచి వారిని కాపాడేందుకు అవగాహన కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. బెట్టింగ్ యాప్‌లలో జూదం ఆడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజలు కూడా చైతన్యం కావాల్సి ఉందన్నారు.

## మస్కట్‌కు వెళ్లిన కార్మికుల అవస్థలు

శ్రీకాకుళం,ఏప్రిల్18(సాక్ష్యం): శ్రీకాకుళం జిల్లా నుండి ఉపాధి కోసం మస్కట్ వెళ్లిన కార్మికుల సమస్యపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ కింజారపు రామ్మోహన్ నాయుడు తక్షణమే స్పందించారు. మస్కట్‌లో కంపెనీ చేత పని లేకుండా, జీతభత్యాలు లేకుండా ఇబ్బందులు ఎదుర్కొంటున్న 9 మంది తెలుగు కార్మికులతో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు శ్రీకాకుళం కార్యాలయం నుండి వీడియో కాల్ ద్వారా మాట్లాడి అక్కడి పరిస్థితులను గురించి అడిగి తెలుసుకొని వారికి ధైర్యం చెప్పారు. కార్మికులు తమ సమస్యలను కేంద్ర మంత్రికి వివరించగా, సంబంధిత అధికారులతో మాట్లాడి వారిని త్వరితగతిన స్వదేశానికి సురక్షితంగా తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపడుతామని వారికి హామీ ఇచ్చినట్లు- పేర్కొన్నారు. అలాగే కార్మికుల కుటు-ంబాలు ఏమాత్రం అధైర్య పడొద్దని, ప్రభుత్వం తరపున కార్మికులకి అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

# మద్యం విక్రయాల్లో ఎప్పుడూ జోక్యం చేసుకోలేదు

### అందుకు కర్త,కర్మ, క్రియ అంతా రాజ్ కసిరెడ్డి

### లిక్కర్ స్కామ్ సిట్ విచారణలో విజయసాయిరెడ్డి

విజయవాడ,ఏప్రిల్18(సాక్ష్యం): గత జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం విక్రయాల్లో తాను ఎప్పుడు జోక్యం చేసుకోలేదని రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. నాటి మద్యం విక్రయాల్లో కర్మ, కర్త, క్రియ అంతా రాజ్ కసిరెడ్డి అని ఆయన స్పష్టం చేశారు. గురువారం ఏపీ లిక్కర్ స్కామ్ వ్యవహారంపై విజయవాడ నగర పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సిట్ విచారణకు విజయసాయిరెడ్డి హాజరయ్యారు. అనంతరం విజయసాయిరెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. రాజ్ కసిరెడ్డి మూడు కంపెనీలు ఏర్పాటు- చేసి.. కొత్త మద్యం బ్రాండ్‌లను తయారు చేసి విక్రయించిన సంగతి తనకు తెలియదన్నారు. అందులో రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి పాత్ర గురించి సైతం తనకు తెలియదని సిట్ అధికారులకు స్పష్టం చేశానన్నారు. వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి సిట్ విచారణకు



హాజరయ్యారు. సిట్ బృందం దాదాపు 3 గంటల పాటు ఆయన్ని విచారించింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..మద్యం అమ్మకాల విషయంలో ఎప్పుడూ జోక్యం చేసుకోలేదని స్పష్టం చేశాను. అన్ని ప్రశ్నలకూ రాజ్ కసిరెడ్డే సరైన జవాబులు చెప్తాడని చెప్పా. మొత్తం నాలుగు ప్రశ్నలు అడిగారు. నా సమాధానాలతో తృప్తి చెందారని భావిస్తున్నా. మరోసారి పిలిచినా వస్తానని సిట్ అధికారులకు చెప్పాను. రాజ్ కసిరెడ్డిని ప్రశ్నిస్తే మరిన్ని వివరాలు తెలుస్తాయి. జగన్ పక్కనున్న కోటరీ నాపై లేనిపోనివి చెప్పి ఆయన మనసు మార్చింది. కోటరీ వేధింపులు తాళలేక అనేక ఇబ్బందులు పడ్డా. నా నెంబర్-2 స్థానం రెండువేల స్థానానికి పడిపోయింది. గతంలో జరిగిన రెండు సమావేశాల గురించి సిట్ అధికారులు తనను ప్రశ్నించినట్లు తెలిపారు. ఆ రెండు సమావేశాల్లో ఏం చర్చించారని, ఎవరెవరు పాల్గొన్నారని సిట్ అధికారులు అడిగారన్నారు. మొదటి సమావేశం హైదరాబాద్‌లో జరిగిందని, విజయవాడలో జరిగిన రెండో సమావేశంలో లిక్కర్ పాలసీపై చర్చించామని సిట్ అధికారులకు చెప్పానన్నారు. ముడుపుల గురించి అడిగారు. నాకు తెలియదని చెప్పాను. రాజ్ కసిరెడ్డి వసూలు చేసిన డబ్బులు ఎవరికి వెళ్లాయో నాకు తెలియదు. ఎవరికైనా సిఫారసు చేశారా? అని అడిగారు. రెండు కంపెనీలకు సిఫారసు చేశానని చెప్పాను. ఒకరికి రూ.60 కోట్లు, మరొకరికి రూ.40 కోట్లు ఇచ్చారని చెప్పా. రుణం మాత్రమే ఇప్పించాను. నిధుల వినియోగం గురించి తెలియదని చెప్పాను. వ్యవసాయం చేసుకుంటానన్న వ్యక్తికి రాజకీయాలు ఎందుకని అంటు-న్నారు. నేను ఎప్పుడూ ఎంపీ కావాలని అడగలేదు. రాజకీయాల్లోకి మళ్లీ రావాలంటే ఇతరుల అనుమతి అవసరం లేదు. ప్రజలు ఎప్పుడు కోరుకుంటే అప్పుడు మళ్లీ రీ ఎంట్రీ- ఇస్తా. వారి న్యూస్ ఛానల్‌లో నాపై వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. మద్యం స్కామ్‌లో బిగ్‌బాస్ ఎవరో రాజ్ కసిరెడ్డిని అడగాలని విజయసాయిరెడ్డి అన్నారు.

# ధన్‌ఖడ్ వ్యాఖ్యలు సుప్రీంపై దాడే

### వక్ఫ్ బిల్లు రాజ్యాంగ విరుద్ధమే.. సిపిఐ కార్యదర్శి రామకృష్ణ విమర్శలు

విజయవాడ,ఏప్రిల్18(సాక్ష్యం): న్యాయవ్యవస్థపై ముఖ్యంగా సుప్రీం తీరుపై ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. జడ్జీలకు బాధ్యత లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన.. సుప్రీంకోర్టు తాజా తీర్పు రాష్ట్రపతిని ఆదేశిస్తోందని. ఇది ప్రజాస్వామ్యానికి ముప్పు అని కామెంట్ చేశారు.. అయితే, ఉపరాష్ట్రపతి వ్యాఖ్యలను సుప్రీంకోర్టుపై దాడిగానే భావిస్తున్నాం అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు.. విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆయన.. భారతదేశంలో అధికారంలో ఉన్న పెద్దలు న్యాయవ్యవస్థ పై దాడి చేస్తున్నారు.. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ వ్యాఖ్యలు సుప్రీంకోర్టుపై దాడిగానే భావిస్తున్నాం.. రాష్ట్రాల గవర్నర్ల పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆయనకు నచ్చడం లేదు.. దేశంలో ఎమర్జన్సీ నాటి పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి అని ఆందోళన వ్యక్తం చేశారు.. ?వక్ఫ్ లో ఇతర మతస్తులను పెట్టొద్దని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.. వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగం పై దాడిగా పేర్కొన్నారు. వక్ఫ్ బిల్లు పై సొలిసిటర్ జనరల్ కూడా సుప్రీంకోర్టును అవమానించే పద్ధతిలో మాట్లాడుతున్నారు.. ప్రమాదకరమైన వక్ఫ్ బిల్లు పాస్ కావడానికి టీడీపీ కారణమవ్వడం దురదృష్టకరం అన్నారు. వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతిచ్చి చంద్రబాబు, నితీష్ కుమార్.. దేశవ్యాప్తంగా చిచ్చు పెట్టారు.. చంద్రబాబు ఇచ్చిన సవరణలను ఆమోదించకపోయినా.. ఎందుకు బిల్లుకు మద్దతు తెలిపారు? అని నిలదీశారు.. చంద్రబాబు తన స్వార్ధ రాజకీయాలు పక్కన పెట్టాలని సూచించారు. ఏపీలో కామెడీ రాజకీయం నడుస్తోంది.. రకరకాల కారణాలతో గోశాల ఆవులు చనిపోయుండొచ్చు.. దానికి అంత చర్చ దేనికి..? ఆవుల మృతి పై కరుణాకర్ రెడ్డి చేసిన సూచనలు తీసుకుంటే తప్పేముంది? కూటమి పార్టీలన్నీ కలిసి పక్కా కామెడీ ట్రాక్ నడిపిస్తున్నారు అంటూ ఎద్దేవా చేశారు.. రాజధాని అమరావతి విషయంలో చంద్రబాబు పారదర్శకంగా వ్యవహరించాలని రామకృష్ణ సూచించారు .. రాజధాని



అప్పులకు కేంద్రమే ష్యూరిటీ- ఇస్తుందని.. చివరకు హడ్కో, వరల్డ్ బ్యాంక్, ఏషియన్ బ్యాంకు నుంచి అప్పులు తెచ్చారన్న ఆయన.. జర్మనీ సంస్థ నుంచి ఐదువేల కోట్లు- అప్పుతెచ్చారు.. అమరావతి కోసం 62 వేల కోట్లు అప్పులు తెచ్చారు .. ఈ అప్పుల్లో కేంద్రం ఏమైనా గ్రాంట్ ఇచ్చిందా..? ఈ అప్పును కేంద్రం చెల్లిస్తుందా..? అని ప్రశ్నించారు. సెల్ఫ్ స్టసైనబుల్ ప్రాజెక్ట్ అని చెప్పి మరో 44 వేల ఎకరాలు తీసుకోవాలని చూడటమేంటి..? అని నిలదీశారు.. సీఎం సొంతజిల్లా చిత్తూరులో అన్నీ మూతపడ్డాయి.. కడప స్టీల్ ఫ్యాక్టరీ గురించి చంద్రబాబు మాట్లాడటం లేదు.. 26 జిల్లాల్లో అత్యధికంగా వలసలున్న జిల్లా కర్నూలు.. గోదావరి బనకచర్ల ప్రాజెక్టు ఎవరడిగారు నిన్ను.. మే2వ తేదీ మళ్లీ ప్రధాని రావడం దేనికి? అంటూ సీఎం చంద్రబాబుపై సీపీఐ కార్యదర్శి రామకృష్ణ ప్రశ్నల వర్షం కురిపించారు.

## ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తున్న ప్రభుత్వం

### రతన్ టాటా భారతరత్నకు అర్హుడు

### లాంలో టాటా విగ్రహావిష్కణలో రఘురామ

గుంటూరు,ఏప్రిల్18(సాక్ష్యం): కూటమి ప్రభుత్వంలో ఆర్థిక ఇబ్బందులను



అధిగమిస్తున్నామని అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కె.రఘురామకృష్ణరాజు అన్నారు. ప్రభుత్వాన్ని గాడిలో పెట్టి, ఒక్కో సమస్యను అధిగమించే ప్రయత్నంలో సిఎం చంద్రబాబు,డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని అన్నారు. శుక్రవారం)రతన టాటా విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రఘురామ పాల్గొని మాట్లాడారు. గుంటూరులోని లాంలో ఓ స్తిరాస్థి సంస్థ నూతన వెంచర్‌లో రతన్ టాటా విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రతన్ టాటా కేవలం పారిశ్రామికవేత్త మాత్రమే కాదని.. గొప్ప మానవతావాది అన్నారు. విద్య, వైద్య రంగాల్లో ఆయన చేసిన సేవలు నిరుపమానమని తెలిపారు. దేశానికి, ప్రజలకు రతన్‌టాటా చేసిన సేవలను ఎల్లవేళలా గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆయనకు భారతరత్న ఇవ్వాలని నాలుగేళ్ల క్రితమే ప్రధానికి లేఖ రాసినట్లు- రఘురామ గుర్తుచేశారు. అవార్డు ఇచ్చినా, లేకున్నా ఆయన భారతీయుల హృదయాల్లో రత్నమేనని కొనియాడారు. ఎక్కడైనా వెంచర్లలో దేవుళ్ల విగ్రహాలు పెడతారని... ఇక్కడ మాత్రం రతన్ టాటా విగ్రహం పెట్టిన యాజమాన్యాన్ని రఘురామ అభినందించారు. రతన్ టాటా కేవలం పారిశ్రామికవేత్త మాత్రమే కాదు గొప్ప మానవతావాదని అభివర్ణించారు. విద్య, వైద్య రంగాల్లో ఆయన చేసిన సేవలు నిరుపమానమని ప్రశంసించారు. రతన్ టాటాకు భారతరత్న ఇవ్వాలని అందరి కోరిక అని రఘురామకృష్ణరాజు చెప్పారు. ఈ విషయంపై తాను నాలుగేళ్ల క్రితమే ప్రధానికి లేఖ రాశానని రఘురామకృష్ణరాజు చెప్పారు. అవార్డు ఇచ్చినా, లేకున్నా ఆయన భారతీయుల హృదయాల్లో రత్నమేనని కొనియాడారు. టీడీపీ నేత కోడెల శివప్రసాదరావుతో తనకు సన్నిహిత సంబంధం ఉందని చెప్పారు. టీడీపీ హయాంలో మాజీ స్పీకర్ కోడెలపై వైసీపీ నాయకుల చిల్లర మాటలను తాను వ్యతిరేకించానని గుర్తుచేశారు. ఇలా తాను వ్యతిరేకించటంతో జగన్ తనను దూరం పెట్టారని అన్నారు. కూటమి ప్రభుత్వంపై కొన్ని పత్రికలు దుష్ప్రచారం చేస్తున్నాయని రఘురామకృష్ణరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అమరావతిలో 2న ప్రధాని మోడీ పర్యటన

### మంత్రులతో ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పటు

అమరావతి,ఏప్రిల్18(సాక్ష్యం): ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించబోతున్న వేళ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పర్యటన ఏర్పాట్లకు సంబంధించి మంత్రులతో కమిటీలను ఏర్పాటుచేసిది. రాజధాని అమరావతి ప్రాంతంలో ప్రధాని పర్యటన కొనసాగనుంది.. భారత ప్రధాన మంత్రి రాజధాని పునఃనిర్మాణ పనులను ప్రారంభించబోతున్నారు .. ఇప్పటికే ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై ఫోకస్ పెట్టింది కూటమి ప్రభుత్వం.. అందులో భాగంగా.. ప్రధాని మోడీ ఏపీ పర్యటన ఏర్పాట్లకు సంబంధించి ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు దారీ చేసింది.. మంత్రులు పొంగూరు నారాయణ, నారా లోకేష్, పయ్యావుల కేశవ్, సత్యకుమర్ యాదవ్, నాదెండ్ల మనోహర్.. కొల్లు రవీంద్ర సభ్యులుగా ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటు అయ్యింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రధాని మోడీ పర్యటన ఏర్పాట్ల పరిశీలన.. సభ జరిగే ప్రాంతంలో ఏర్పాట్లు- ... ఇతర శాఖలతో సమన్వయం చేసుకుని కమిటీ నిర్ణయాలు తీసుకోనుంది. ఇప్పటికే ప్రధాని మోడీ పర్యటన కోసం నోడల్ ఆఫీసర్‌గా వీర పాండ్యన్‌ను నియమించింది. రాజధాని అమరావతి నిర్మాణాల పునఃప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ఇప్పటికే ఖరారైంది. మే 2వ తేదీన సాయంత్రం 4 గంటలకు రాజధాని పనులను ప్రారంభించనున్నారు ప్రధాని.. పునఃప్రారంభోత్సవ కార్యక్రమం కోసం సచివాలయం వెనక బహిరంగ సభ వేదికను ఏపీ సర్కారు ఎంపిక చేసింది. ఇందుకోసం ఇప్పటికే ప్రభుత్వం ఏర్పాట్లు ప్రారంభించింది. ఈ క్రమంలో ప్రధాని పర్యటన ఏర్పాట్ల కోసం మంత్రుల కమిటీని ప్రభుత్వం నియమించింది. మరోవైపు భద్రతా ఏర్పాట్లను ఎస్పీజీ బృందం పర్యవేక్షిస్తోంది. రాజధాని నిర్మాణాల పునఃప్రారంభోత్సవ కార్యక్రమంకు 5 లక్షల మంది హాజరవుతారనే అంచనాతో ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి ప్రజలు హాజరయ్యేలా కార్యాచరణ రూపొందించారు.



## కాకాణి ఎక్కడున్నా బయటకు రావాలి

### వీధిభాష మాట్లాడడం జగన్‌కు సరికాదు

### ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

నెల్లూరు,ఏప్రిల్18(సాక్ష్యం): మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి.. గత నెలరోజులుగా పరారీలో ఉన్నారు. ఆయన కోసం హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ఏపీ ఇలా తదితర ప్రాంతాల్లో పోలీసుల వేట కొనసాగు తూనే ఉంది.. బంధువులు, స్నేహితుల నివాసాలపై కూడా నిఘా పెట్టారు పోలీసులు.. అయితే, కాకాణి ఆచూకీ చెబితే బహుమతి ఇస్తాను అంటూ బంపరాఫర్ ఇచ్చారు మాజీ మంత్రి, నెల్లూరు జిల్లా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎక్కడున్నాడో తెలియడం లేదు.. నేను ఆఫర్ ఇస్తున్నాను.. వైసీపీ వాళ్లు కానీ ఎవరైనా కావచ్చు ఆయన ఆచూకీ తెలిపితే కాకాణి ఇంటి పక్కన ఉన్న కరోనా హౌస్ ను బహుమతిగా ఇద్దామని ఆలోచిస్తున్నా అని ప్రకటించారు.. అందరూ ముందుకు రండి.. కాకాణి ఆచూకీ తెలపాలని కోరారు.. పోలీసుల చొక్కాలు విప్పుతానని అన్నాడు.. సవాళ్లు విసిరారు.. తొడలు కొట్టారు.. ఇప్పుడు ఎక్కడున్నారు..? పిరికి పందలా దాక్కున్నారు..! అంటూ కాకాణిపై ఘాటు ఎమ్మెల్యే సోమిరెడ్డి వ్యాఖ్యలు చేశారు.. గతంలో నాకు విదేశాలలో ఆస్తులు.. విదేశీ బ్యాంకులలో ఖాతాలున్నట్టు- తప్పుడు పత్రాలు విడుదల చేశారు.. ఆ కేసులో రెండు నెలల పాటు- దాక్కున్నారు.. సుప్రీంకోర్టు ఇచ్చిన కండిషన్ బెయిల్ తో బయటకు వచ్చారు.. ఇక, వైసీపీ ప్రభుత్వం రాగానే దోపిడీకి పాల్పడ్డారు.. నాపై తప్పుడు కేసులు పెట్టారు అని మండిపడ్డారు.. కాకాణి మాట్లాడిన భాష సరికాదు అని హితవు పలికారు.. అలాగే వల్లభనేని వంశీ కూడా.. జగన్ కు ఏమాత్రం మానవత్వం ఉన్నా వల్లభనేని వంశీ మాట్లాడినప్పుడే చర్యలు తీసుకోవాల్సిందని సోమిరెడ్డి అన్నారు.. ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్ కూడా పోలీసులపై మాట్లాడిన బాష సరికాదు.. అంత దిగజారి పోతారనుకోలేదన్నారు. కాకాణి దర్శనమిస్తే చూడాలని ఉంది.. చాలా రోజులైంది.. మంత్రులుగా పనిచేసిన వాళ్లు ఇలా పిరికివాళ్లుగా పారిపోతారని అనుకోలేదు అంటూ సెటైర్లు వేశారు.



## రేపు సీనియర్ జర్నలిస్టు యడ్లపల్లి నాగరాజు సంతాపసభ

హైదరాబాద్, ఏప్రిల్ 18(సాక్ష్యం న్యూస్):-
హైదరాబాద్ లో దాదాపు మూడున్నర దశాబ్దాలు వివిధ పత్రికలు, టీవీ ఛానళ్ళలో రిపోర్టర్ గా పనిచేసిన సీనియర్ జర్నలిస్టు, నిలువుటద్దం పత్రిక ఎడిటర్ కీర్తి శేషులు యడ్లపల్లి నాగరాజు సంతాపసభ ఈనెల 20వ తేదీ జరుగుతుందని సీనియర్ జర్నలిస్టు మామిడి సోమయ్య తెలిపారు. నాగరాజు మిత్ర బృందం జర్నలిస్టులు నిర్వహిస్తున్న ఈ సంతాపసభ ఆదివారం ఉదయం 10.30 గంటలకు చిక్కడపల్లిలోని త్యాగరాయగాన సభలో జరుగుతుందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 20న జరిగే సంతాప కార్యక్రమంలో పలువురు సీనియర్ పాత్రికేయులు పాల్గొంటారని, జర్నలిస్టులు తప్పకుండా పాల్గొని మన తోటి జర్నలిస్టు కీ.శే నాగరాజుకు సంతాపం తెలియజేస్తూ.. నివాళులు అర్పించాల్సిందిగా మామిడి సోమయ్య విజ్ఞప్తి చేశారు.



## ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట ఏప్రిల్ 18( సాక్ష్యం న్యూస్ ) :
రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలంలోని మందపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ



రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి రైతు మద్దతు ధర పొందాలని కోరారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఏ గ్రేడ్ రకం ధాన్యానికి రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందన్నారు. సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17 శాతం మాయిశ్చర్ ఉండాలి అని అన్నారు. నిబంధనల మేరకు తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని, లారీలలో మిల్లులకు తరలించిన ధాన్యాన్ని అన్ లోడ్ చేసే దగ్గర జాప్యం జరగకుండా చూడాలన్నారు. కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుందన్నారు. రైస్ మిల్లులో విక్రయాలకు బోనస్ వర్తించదని ప్రతి ఒక్క రైతుకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ , అధికారులు , పలువురు మాజీ ప్రజాప్రతినిధులు ,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కార్పొరేటర్

మల్కాజ్గిరి ఏప్రిల్ 18 (సాక్ష్యం న్యూస్)
అపర భగీరధుడు మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పేర్కొన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా మహేంద్ర హిల్స్ రిజర్వాయర్ నిర్మాణం గురించి ఎదురుచూసిన కల ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తోనే సాధ్యమైందని తెలిపారు. మహేంద్ర హిల్స్ లో 14 కోట్ల 95 లక్షల రూపాయల తో రిజర్వాయర్ నిర్మాణానికి జీవో కాపీ మంజూర అయిందని



అందుకోసం శుక్రవారం గౌతమ్ నగర్ లో మర్రి రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశామని తెలిపారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ గౌతమ్ నగర్ డివిజన్లో ఉన్న 33 కాలనీల కు 5 ఎంఎల్ నీటి సరఫరా చేయడానికి, రిజర్వాయర్ నిర్మాణం జరుగుతుందన్నారు. రిజర్వాయర్ మంజూరుకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని వెల్లడించారు. త్వరలో మహేంద్ర హిల్స్ లో రిజర్వాయర్ నిర్మాణం జరగబోతుందని ఆమె అన్నారు. త్వరలో రిజర్వాయర్ నిర్మాణం పూర్తి చేసి రిజర్వాయర్ నుండి గౌతమ్ నగర్ డివిజన్లో ఉన్న 33 కాలనీలకు 5 ఎంఎల్ నీటిని అందించడానికి సహాయ శక్తుల కృషి చేస్తామని తెలిపారు. రిజర్వాయర్ మంజూరు వల్ల తమ చిరకాల కోరిక నెరవేరిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. రిజర్వాయర్ మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మేకల రాము యాదవ్ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రేప్-1 తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

హైదరాబాద్,ఏప్రిల్18 : గ్రూప్-1 పరీక్షల విషయంలో హైకోర్టు తీర్పు టీజీపీఎస్సీకి చెంపపెట్టు- అని భారాస నేత రాకేశ్‌రెడ్డి అన్నారు. అవతకవలపై విచారణ జరపాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం పట్టించుకోక పోవడం దారుణమన్నారు. ఇప్పుడు హైకోర్టు ఆదేశాలతో ధర్మానిదే అంతిమ విజయమని స్పష్టమైందన్నారు. పోరాడిన అభ్యర్థులది విజయం, అండగా నిలిచిన భారాసది నైతిక విజయం. పరీక్షల్లో 10 మంది అభ్యర్థులు ఎలా పెరిగారు. ఇది కూడా సైబర్ నేరమా? పక్కాగా ఒక ప్యాటర్న్ ప్రకారం మార్కులు వేసినట్లు కనిపిస్తోంది. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలో 21 ఉల్లంఘనలు జరిగాయి. దీనిపై న్యాయవిచారణ లేదా సీబీఐ విచారణ జరపాలని ఏనుగుల రాకేశ్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం

- పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక
- రూ. లక్ష చొప్పున తొలి దశ బిల్లుల మంజూరు
- హర్షం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



### ముఖ్యమంత్రి సారుకు ధన్యవాదాలు

**ముదావత్ శిరీష, తరిగొప్పుల మండలం, వాచ్యా తండా గ్రామం**

సొంత ఇల్లు లేక గుడిసెలో ఉంటున్నాం. ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నాను. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అర్హులకు ఇల్లు ఇస్తున్న ముఖ్యమంత్రికి ధన్యవాదాలు. పేదోళ్ల సొంతింటి కళ నెరవేర్చిన సారు నిండు నూరేళ్లు బతకాలి.



### మాకు ఇల్లు ఉందని గర్వంగా చెప్పుకుంటాం

**గోనె హంసమ్మ, జనగామ మండలం, ఎర్రగుంట**

తండా గ్రామంమాకు ఇల్లు లేదు. అద్దెకు ఉంటున్నాం. సొంత ఇల్లు ఉంటే బాగుండని అనుకునే వాళ్లం. సీఎం సారు పుణ్యమా అని ఇల్లు వచ్చింది. మాటల్లో చెప్పలేనంత సంతోషంగా ఉంది. మా కుటుంబం అంతా ముఖ్యమంత్రికి రుణపడి ఉంటాం. ఇప్పుడు మాకు కూడా సొంత ఇల్లు ఉందని గర్వంగా చెప్పుకుంటాం.



### చాలా సంతోషంగా ఉంది

**మారోజు రేణుక, నర్మెట మండలం, బొమ్మకూర్ గ్రామం**

నాకు ఇల్లు లేదు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇంటిని మంజూరు చేసింది బేస్మెంట్ పూర్తి కాగా రూ. లక్ష అకౌంట్ లోకి వచ్చాయని, రేపటి నుంచి ఇటుక గోడల నిర్మాణం మొదలు పెడతాం ఈ సందర్భంగా నాకు చాలా ఆనందంగా ఉంది.

జనగామ, ఏప్రిల్ 18(సాక్ష్యం న్యూస్):-
తెలంగాణ రాష్ట్రంలో పేదల సొంతింటి కల ఆశయాన్ని సాకారం చేసేందుకు గాను ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం తీసుకొచ్చిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్



బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకంలో భాగంగా నిరుపేదలైన అర్హులకే ఇళ్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అందుకు అనుగుణంగా ప్రతి మండలంలోని ఒక గ్రామం చొప్పున గత జనవరి 26న ప్రభుత్వం ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిందన్నారు.బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం పూర్తయితే లక్ష రూపాయలు, పైకప్పు స్థాయి దాటిన తర్వాత లక్ష రూపాయలు, స్లాబ్ పూర్తయ్యాక రూ. 2 లక్షలు, మొత్తం పనులు పూర్తయ్యాక మిగిలిన లక్ష రూపాయలతో కలిపి ఇలా మొత్తం రూ. 5 లక్షలను ప్రభుత్వం లబ్ధిదారులకు చెల్లిస్తోందన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద జిల్లాలో మొదటి విడతలో భాగంగా మొత్తం (716) మంది లబ్ధిదారులను గుర్తించామన్నారు. ఇందులో (354) మంది ఇళ్ల నిర్మాణాలకు మార్కింగ్ చేయగా, (97) మంది లబ్ధిదారులకు బేస్మెంట్ స్థాయి వరకు ఇళ్ల నిర్మాణం జరిగిందన్నారు.ఇందులో భాగంగా తొలి విడతగా బేస్మెంట్ దశ నిర్మాణం పూర్తి చేసుకున్న వారికి లక్ష రూపాయల చొప్పున ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందని, జనగామ జిల్లాకి సంబంధించి బెస్మెంట్ పూర్తయిన నిర్మాణాలకు ఇప్పటివరకు మొత్తం (43) మంది లబ్ధిదారులకు రూ. లక్ష చొప్పున నిన్న (గురువారం) వారి అకౌంట్లలోకి ప్రభుత్వం నగదు జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వెల్లడించారు. మిగతా లబ్ధిదారులకు కూడా రేపటి లోగా జమ అవుతాయన్నారు. మిగిలిన గ్రామాల్లో కూడా అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు ఈ నెల 22 నుంచి 30వ తేదీ లోపు మండల స్థాయి అధికారులు పరిశీలన ప్రక్రియను పూర్తిచేసి, మే 2వ తేదీన గ్రామ పంచాయతీ/వార్డు కార్యాలయాల్లో లబ్ధిదారుల జాబితాను ప్రదర్శిస్తామని, మే 5వ తేదీన అర్హులైన లబ్ధిదారులకు మంజూరు ఇస్తామని కలెక్టర్ తెలిపారు.

# బోర్లు బాగు చేయించండి.. సార్లు

- ఉష్ణోగ్రతలు పెరుగుతున్న క్రమంలో... గృహ అవసరాల నీటి ఎద్దడి
- నిరూపయోగంగా రెండు మోటార్లు
- సుమారు 25 రోజులు గడుస్తున్న పట్టించుకోని పంచాయతీ అధికారి
- బోర్లు చేయించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి :గ్రామ ప్రజలు

మెదక్ 18, ( సాక్ష్యం న్యూస్ ):
టేక్మాల్ మండలం ఎలకుర్తి పంచాయతీ శేరిపల్లి





గ్రామం లోని హనుమాన్ మందిరం, మరియు ముదిరాజ్ గల్లీ కి సమీపంలో గల సింగిల్ ఫేస్ మోటర్ లు చెడిపోయి త్రాగు, గృహ అవసరాల నీటికోసం నానా కష్టాలు పడుతున్నామని ఆయా గల్లీల్లోనీ ప్రజలు తెలిపారు. సుమారు 25 రోజులు గడుస్తున్నా సింగల్ ఫేస్ మోటర్ లను మారమ్మతులు చేయించకుండా నిర్లక్ష్యం గా పంచాయతీ కార్యదర్శి పట్టించుకోటం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వేసవికాలం సందర్భంగా త్రాగు నీటి సమస్య రాకుండ చర్యలు చేపట్టాలని మెదక్ జిల్లా కలెక్టర్ ఆదేశించిన...అవేమి పట్టనట్టు గా ఎలకుర్తి పంచయతి కార్యదర్శి వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నిరుపయోగంగా ఉన్న మోటర్ లను మరమ్మత్తులు పూర్తిచేసెల సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకొని నీటి సౌకర్యం కల్పించాలని గ్రామ ప్రజలు కోరుచున్నారు. భూగర్భ జలం పుష్కలంగా ఉ ఒడి ఎంతోమందికి నీటి సౌకర్యం కల్పిస్తున్న బోర్ మోటర్ లను గ్రామ సెక్రటరీ పట్టించుకోకపోవడం పర్యవేక్షణ లోపం నిర్లక్ష్యం అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎలకుర్తి పంచాయతీ లోని శేరిపల్లి గ్రామం లోని కొందరు పంచాయతీ బోర్ ను తమ స్వంత బోర్ అనే విదంగా దర్జాగా తమ ఇండ్ల పై ఏర్పాటు చేసుకున్న సింటెక్స్ ట్యాంకుల్లోకి నీళ్లను ఏదేచ్ఛగా ఎక్కించుకుంటున్నారు. ఇదేంటని కొందరు ప్రశ్నిస్తే మీ బోరా.... మా ఇష్టం... మీరెంది మాకూ ప్రశ్నించడానికి...గ్రామ పంచాయతీ బోర్ నుండి ట్యాంకుల్లోకి నీళ్లను ఎక్కించుకుంటున్నాం... మీకేం అభ్యన్తరం... అంటూ అ గల్లీ ప్రజలపై కోపం తో ఉ గిపోతున్నారు.ట్యాంకుల్లోకి నీటిని ఎక్కించడంతో మోటర్ పై అధిక భారం పడి స్టార్టర్ పడవుతున్నాయని, విద్యుత్ ను అధికంగా వాడటమే కాకా గల్లీల్లోని ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. గత కొన్ని నెలలుగా ఈ తంతు సాగుతున్నా పంచాయతీ కార్యదర్శి పట్టించుకోకపోవడంపై పలు విమర్శలకు దారితిస్తున్నాయని గ్రామ ప్రజలు తెలిపారు.

## ఖానాపురంలో మే 10 నుంచి శ్రీ కంఠ మహేశ్వర స్వామి ఉత్సవాలు

ఖానాపురం ఏప్రిల్ 18 ( సాక్ష్యం న్యూస్ ) :
వరంగల్ జిల్లా ఖానాపురం మండల కేంద్రంలో గౌడ సంఘం అద్వర్యంలో శ్రీ కంఠ మహేశ్వర స్వామి -సురమాంబ దేవి , శ్రీ రేణుక ఎల్లమ్మ, వనం మైసమ్మ, పండుగ ఉత్సవాలను మే 10 -12 వరకు నిర్వహిస్తున్నట్లు ఖానాపురం గౌడ సంఘం అధ్యక్షులు గంగాపురం రమేష్ గౌడ్ , కోశాధికారి బుడిగె మనోహర్ గౌడ్ లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తాటివనంలోని గౌడ సంఘం శ్రీ కంఠమహేశ్వర స్వామి గుడి అవరణలో మే10 శనివారం గ్రామ దేవతల పూజలు , 12న శ్రీ కంఠమహేశ్వర స్వామి బోనాలు శ్రీ రేణుక ఏల్లమ్మ బోనాలు, శ్రీ కంఠ మహేశ్వర స్వామి -సురమాంబ దేవి కళ్యాణ మహోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. శ్రీ కంఠ మహేశ్వర స్వామి ఉత్సవా వివరాలు వివరించారు. 10-05-2025 శనివారం రోజున ఉదయం 8.26 ని ॥లకు ఆలయంలో దోర్నపాక అలంకరణ, గ్రామ దేవతల పూజా కార్యక్రమము జరుగును. సాయంత్రం 8 గంటలకు సురమాంబదేవి నాటకం జరుగును. కావున గౌడ సంఘం మహిళలు నాటకం వద్దకు వచ్చేటప్పుడు, మంగళ హారతి, పసుపు-కుంకుమ, అగరుబత్తులు, ఒక కొబ్బరి కాయ, కిలో బియ్యం, విడిపూలు తీసుకురావలెను మరియు మీరు కూర్చునుటకు సిరి చాప తీసుకురాగలరు. 11-05-2025 ఆదివారం రోజున ఉదయం 6.30 ని ॥లకు జలాభిషేకం జరుగును. కావున జల బిందెను ఎత్తుకునే గౌడ్ తెల్లని పంచె, తెల్లని బనియన్, తెల్ల కండువాలను ధరించవలెను. మహిళలు నూతన పసుపు పచ్చని చీరెలు ధరించవలెను.



జలబిందెను తయారు చేయు విధానం ఏమనగా! కొత్త బిందెలో పరిశుభ్రమైన నీరు పోయవలెను. బిందె మెడలో పూల దండ కట్టవలెను. బిందె చుట్టు మూడు అడ్డనామాలు ధరించవలెను. మంగళ హారతిలో పసుపు-కుంకుమ, మూడు కొబ్బరి కాయలు, పాలు, పెరుగు, నెయ్యి, తేనే, చెక్కర, విడిపూలు, ఒక కిలో బియ్యం మరియు మీరు కూర్చునుటకు సిరి చాప తీసుకురాగలరు. 12-05-2025 సోమవారం రోజున సాయంత్రం 5 గంటలకు ఇంటికి రెండు బోనాలు చేయవలెను. ఒక బోనం శ్రీ కంఠ మహేశ్వర స్వామికి ఆ బోనంలో పాలు పోసి చెక్కర వేసి తయారు చేయవలెను. ఆ బోనం మెడకు పూల దండ లేదా మామిడి ఆకుల దండను కట్టవలెను. ఆ బోనంకు గంధం పూసిన తరువాత మూడు వైపుల అడ్డ నామాలు ధరించవలెను. రెండవ బోనం శ్రీ రేణుకెల్లమ్మకు. ఆ బోనంలో పసుపు, కొంచెం బెల్లం వేయవలెను. ఆ బోనం చుట్టు చుక్కచుక్కల బొట్లు పెట్టవలెను. ఆ బోనం మెడలో వేప దండలు కట్టవలెను. అలాగే మంగళ హరతి, పసుపు-కుంకుమ, రెండు పచ్చిపూల దండలు, మూడు కొబ్బరికాయలు, అగరుబత్తులు, ఒక కుడుక, ఒక పోక, ఖర్జూర పండు, అక్షింతల బియ్యం తీసుకురావలెను. గుడి దగ్గర కళ్యాణం జరుగును. మోఖు ముస్తాదులు తీసుకురాగలరు. మత్త గొలుపుట, గావు పట్టుట, బలి వేయుట, పట్నం వేయుట. ఎల్లమ్మ వేషాదారణ వేయబడును. 13-05-2025 మంగళవారం బందుమిత్రులకు విందు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## అగ్గలయ్య పేరును మరింత ప్రాచుర్యంలోకి తీసుకురావడమే లక్ష్యం

### బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
అగ్గలయ్య పేరును మరింత ప్రాచుర్యంలోకి తీసుకురావడమే లక్ష్యంగా అగ్గలయ్య గుట్ట అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం నాడు శ్రీకారం చుట్టిందని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా హనుమకొండలోని అగ్గలయ్య గుట్టను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ మన పూర్వీకుల కృషిని ప్రతిబింబించే వారసత్వ సంపదలను సంరక్షించడమే కాకుండా, భవిష్యత్ తరాలకు అందించాలన్నది తన లక్ష్యం అన్నారు.అందుకే కేసీఆర్ హయాంలో



అగ్గలయ్య గుట్టకు చారిత్రక ప్రాధాన్యతను గుర్తించి వందల ఏళ్లనాటి జైన విగ్రహాలు కలిగిన గుట్టను రూ. 1.5 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. గతంలో మరుగునపడిన ఈ ప్రదేశాన్ని ఇప్పుడు ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దినందుకు సంతోషంగా ఉందన్నారు. తద్వారా అగ్గలయ్య చరిత్రకు గుర్తింపు లభించిందని అన్నారు. అగ్గలయ్య పశ్చిమ చాళుక్యులు, కల్యాణి చాళుక్యుల కాలంలో సేవలందించిన ప్రాచీన వైద్య నిపుణులని ఆయన చేసిన వైద్య సేవలు, పరిశోధనలు మన ప్రాంత చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్నాయని తెలిపారు.జైన సంప్రదాయానికి చెందిన ప్రాచీన జినాలయాలు, విద్యా కేంద్రాలు, వైద్య సేవలకు కేంద్రంగా ఈ ప్రాంతం ఉండేదని, అటువంటి చారిత్రక ప్రదేశాలను గుర్తించి తరతరాల పాటు గుర్తుంచుకునే విధంగా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. అంతర్జాతీయ చారిత్రక కట్టడాల దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, నాయకులు గంద్రకోట రాకేష్ యాదవ్, పబ్బోజు శ్రీకాంత్ చారి, మూటిక రాజు, బయ్య శోభన్, పులి అర్జున్, రవీందర్, హరికృష్ణ, కొండ బాబు, సమ్మయ్య, జబ్బర్ పాషా, సందీప్ పాల్గొన్నారు.

## నారాయణఖేడ్ పట్టణంలో నూతన వాక్ఫ్ చట్టానికి నిరసనగా భారీ ర్యాలీ

నారాయణఖేడ్ ఏప్రిల్ 18 ( సాక్ష్యం న్యూస్ )
కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వక్ఫ్ బోర్డ్ చట్టాన్ని సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నేడు నారాయణఖేడ్ పట్టణంలో ముస్లిం సోదరులు బారి ర్యాలీ నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని సవరిస్తూ కేంద్ర ప్రభుత్వం స్వంత నిర్ణయాలు తీసుకొని ముస్లింలకు వ్యతేరేకంగా వ్యవరిస్తుందని పద్ధతి మార్చుకోవలన్నారు. తెచ్చిన వక్ఫ్ బోర్డ్ నిర్ణయంలను వెనక్కి తీసుకోవాలని లేనిచో పెద్ద ఎత్తున్న ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.అనంతరం %=ణూణూా% లకు వినతిపత్రం లు అందించారు. ఇట్టి ర్యాలీలో నారాయణఖేడ్ నియోజకవర్గం లోని చుట్టుపక్కల పల్లె ప్రాంతాల వారు కూడా చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ హాజరవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి నారాయణఖేడ్ ముస్లిం పెద్దలు మరియు నారాయణఖేడ్ లో ఉన్న కమిటీ లు అందరూ కలిసి నాలుగు వేల మంది పైగా వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..



## సమాజ శాంతిని కమ్యూనిటీ పెద్దలు బాధ్యతగా తీసుకోవాలి

### హైకోర్టు చీఫ్ జస్టిస్ జస్టిస్ సుజోయ్ పాల్

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :

సమాజంలో వ్యక్తులు, సమూహాల మధ్య వచ్చే వివాదాలను శాంతియుతంగా పరిష్కరించి శాంతియుతమైన సమాజాన్ని స్థాపించడానికి కమ్యూనిటీ పెద్దలు నడుం బిగించాలని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ పిలుపునిచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలకు సంబంధించి ఆయా జిల్లాల న్యాయ సేవ సంస్థలు గుర్తించిన కమ్యూనిటీ మీడియేటర్ల మూడు రోజుల శిక్షణ కార్యక్రమాలను చీఫ్ జస్టిస్ శుక్రవారం ఉదయం హనుమకొండలో ప్రారంభించారు. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ ప్రసంగిస్తూ ఏ వివాదమైనా ఒక వ్యక్తికి వ్యక్తి మధ్యనో లేదా వ్యక్తుల సమూహాల మధ్యనో



ఏర్పడుతుందని, అయితే ఆ వ్యక్తి గాని సమూహం గాని ఏదో ఒక కమ్యూనిటీకి చెందిన వారై ఉంటారన్నారు. అటువంటి పరిస్థితిల్లో అదే కమ్యూనిటీ కి చెందిన పెద్దవారు వారికి నచ్చచెప్పినట్లయితే వివాదాలు సుహృద్భావ వాతావరణంలో పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ బృహత్తర ఆలోచన నుంచి ఉద్భవించినదే కమ్యూనిటీ మీడియేషన్ విధానమన్నారు. మొదటిసారిగా భారతదేశంలో కేరళ రాష్ట్రంలో ఈ విధానం విజయవంతం అయిందని పేర్కొన్నారు. సమాజంలోని కమ్యూనిటీ పెద్దలు కోర్టుల దాకా రాకుండా వేల సంఖ్యలో వివాదాలను పరిష్కరించారన్నారు. ఆ తరువాత ఈ విధానం మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చేరి అక్కడ కూడా విజయవంతమైందన్నారు. అయితే 2023వ సంవత్సరంలో వచ్చిన మీడియేషన్ చట్టం ఈ విధానానికి చట్టబద్ధత కల్పించిందని ఆయన అన్నారు. ముఖ్యంగా గత కొన్ని దశాబ్దాలుగా భార్యాభర్తల మధ్య తగాదాలు, తల్లిదండ్రులు పిల్లల మధ్య తగాదాలు సమాజంలో పెరిగిపోతున్నాయని వీటికి చక్కటి పరిష్కారం కమ్యూనిటీ మీడియేషన్ అని జస్టిస్ సుజోయ్ పాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సిహెచ్.పంచాక్షరి వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు బి వి నిర్మల గీతాంబ, సిహెచ్ రమేష్ బాబు ఇతర జిల్లాల న్యాయమూర్తులు, వరంగల్ హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు ఎం. సాయి కుమార్, క్షమా దేశ్ పాండే, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## హార్వెస్టర్ ద్వారా వరి కోత విధానం పై రైతులకు అవగాహన కల్పించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నర్సంపేట ఏప్రిల్ 18 ( సాక్ష్యం న్యూస్ ) :

రైతులకు హార్వెస్టర్ ద్వారా వరి కోత విధానం పై అధికారులు అవగాహన కల్పించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండలం గోట్లకొండ గ్రామంలో మహిళ సంఘాలచే నిర్వహించే గాయత్రి వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి , జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి లు కలిసి ప్రారంభించారు. ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరి కోతలపై రైతులకు అవగాహన కల్పించి ప్యాడి క్లీనర్ లను పూర్తిస్థాయిలో ఉపయోగించి ధాన్యంలో తాలు లేకుండా , 17 శాతం మాయిశ్చర్ తగ్గకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ రైతులకు ఏకాకాలంలో రెండు లక్షలు రుణమాఫీ చేసిన ఘనత తెలంగాణా ప్రజా ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. వాతావరణ సూచన మేరకు ధాన్యం రాశు ల వద్ద టార్పిలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని రైతులకు సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.

సన్న రకం వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. ధాన్యం కొనుగోలు ను వేగవంతం చేసి లోడింగ్ రవాణా త్వరిత గతిన పూర్తయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలి. గన్ని సంచుల కొరత లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సంక్షేమం,రైతు అభివృద్ధి మా ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డి సి ఎస్ ఓ కిష్టయ్య, డి ఎం సివిల్ సప్లై సంధ్యారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్లు అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సిరెడ్డిని పరామర్శించిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:

జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగాల నర్సి రెడ్డి గారు శుక్రవారం రోజున ఉదయం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్రమంలో విషయం తెలుసుకున్న జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి వారినిపరామర్శించారు.ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి



తెలుసుకొన్నారు. తగిన జాగ్రత్తలుతీసుకోవాలని సూచించారు.మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్, కరుణాకర్ రెడ్డి,బాల్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ జనగామ మండల అధ్యక్షులు ప్రకాష్ యాదవ్,ప్రతినిధులను,పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## " ఖద్దర్ నేతల " అక్రమ కట్టడాలకు .. కాకీలతో రాజకీయమా..?

**" కలెక్షన్ " కోసం..క్రీడ మైదానం పై కన్నేర చేస్తే ఎలా..?**

**గతంలో మహిళల పై అగత్యాలు,ఆపై మర్డర్ జరిగిన ప్రదేశంలో ' రక్షణ ఎలా ' ..?**

**నిర్మానుషా ప్రాంతంలో " బాలికలకు " వసతి గృహం నిర్మాణాల..?**

**రేపు, ఎల్లుండి ' ఆరిపోయే దీపానికి '..ఇంత ఆశ ఉంటే ఎలా..?**

**అక్రమ కట్టడాలను ఆపలేని స్థానిక " ఎమ్మెల్యే " కు పదవెందుకు దండగ..?**

**' చట్టవిరుద్ధంగా ' క్రీడా మైదానంలో అక్రమ కట్టడాలకు శ్రీకారం..?**

**మూగబోయిన " విద్యార్థి సంఘాల " గొంతుక..?**

**చోద్యం చూస్తున్న " విద్యా కమిటీ " సభ్యులు..?**

**ప్రభుత్వ భూములు అన్ని ఉ ఒడగా..?ఇదేం రాజకీయం..?కలెక్షన్ బాబులు..?**

**కలెక్షన్ బాబులు అక్రమాలను చూడలేక కళ్ళు మూసుకున్న కామ్రేడ్లు..?**

ప్రకాశంజిల్లా బ్యూరో ఇంచార్జ్, సాక్ష్యం:

ఉరుకుల పరుగుల జీవితంలో మానసిక ఉల్లాసానికి,శారీరక ధృడత్వానికి అలాగే యువతలో దాగున్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీయడానికి క్రీడలు ఎంతగానో తోడ్పడతాయి.అలాంటి క్రీడా మైదానంలో అక్రమ కట్టడాలు నిర్మించడం అక్రమమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడ మైదానాల బోర్డుకు తెలియదా..? క్రీడా మైదానంలో సాధారణంగా విద్యార్థుల మానసిక ఉల్లాసానికి,సీనియర్ సిటిజనులకు,మహిళలకు,మానసిక రోగులకు,క్రీడాకారులకు,డాక్టర్లకు, లాయర్లకు, పోలీసులకు మొదలగువారు క్రీడలు ఆడటానికి మరియు వ్యాయామం చేయడానికి కేటాయించబడిన ఏకైక వేదిక ఎర్రగొండపాలెం ఉన్నత పాఠశాల క్రీడామైదానం.అలాంటిది ఈ క్రీడా మైదానంలో అక్రమంగా కట్టడాలు నిర్మించడం వల్ల క్రీడలు ఆడటానికి మరియు వ్యాయామం చేయడానికి ఇప్పటికే " కంచె చేను మేసినట్లుగా " కొందరు అజ్ఞాత వ్యక్తులు వారి స్వార్థ ప్రయోజనాలకు ఏకంగా క్రీడా మైదానంన్నే యద్దేచ్ఛగా కబ్జా చేస్తే ఆనాటి ప్రభుత్వ అధికారులు " చెనక్కాయలు తిన్నామా..?చెయ్యి కడిగామా " ..?అన్నే రీతిలో కపట నిద్ర ప్రదర్శనతో నాటికే యర్రగొండపాలెం క్రీడ మైదానం సగం కబ్జాకు గురైంది.కాలక్రమేనా మిగిలిన సగం క్రీడా మైదానంలో గత పాలకుల పుణ్యమానా..? నూతన తరగతుల భవన నిర్మాణాలని,వంట గదులని,మల్లమూత్ర విసర్జనశాల గదులన్ని, క్రీడల ఆడిటోరియం భవన నిర్మాణాలతో నేటికీ





ఎర్రగొండపాలెం ప్రభుత్వ హైస్కూల్ క్రీడమ్ మైదానం " ముసిలోడి మూతి వలె " కుంచించక పోయింది.అందులోనూ కలెక్షన్ బాబులు కాసులకు కక్కుర్తి పడి, అనధికారికంగా,చట్ట విరుద్ధంగా యదేచ్ఛగా ఎర్రగొండపాలెం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గల " ఆవగింజంత " క్రీడా మైదానంలో కూడా విద్యార్థినిల వసతి గృహాల నిర్మాణాల పేరుతో దోపిడి చేస్తుంటే..? ప్రశ్నించాల్సిన ప్రతిపక్షాలు..? " నీటి మీద రాతల వలె " అడపదడప సంబంధిత అధికారులకు అర్జీలను సమర్పిస్తూ,మేము కూడా విరోచితంగా పోరాడుతున్నామని సమాజంలో కనిపించడానికి కఠోరంగానే శ్రమిస్తుండటం బాధాకరం.ఇకపోతే ఇలాంటి చట్ట విరుద్ధమైన అక్రమ కట్టడాల పై,అధికార ఖద్దరు నేతల ఆక్రమాల పై కన్నెర చేయాల్సిన కామ్రేడ్లు భయంతో కార్యాలయాలకే పరిమితం కావడం శోచనీయం.చివరికి విద్యార్థుల హక్కుల రక్షణకై అహర్నిశలు శ్రమించే విద్యార్థి సంఘాల నేతల అడ్రస్సులు కూడా " మచ్చుతునకైనా " కనిపించకపోవడం సిగ్గుచేటుగా భావించవచ్చు అంటూ సామాజిక,రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నేటి కలెక్షన్ బాబుల అవినీతి పాపాలకు.. విద్యార్థుల మానసిక ఉల్లాసానికి ఆటంకం కలిగించకుండా తగు చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ ఎర్రగొండపాలెం ప్రాథమిక ఉన్నత పాఠశాల క్రీడా మైదానం రక్షణ,అభివృద్ధి కమిటీ స్పష్టం చేయడం జరిగింది.

### కొసమెరుపు :-

రానున్న రోజుల్లో నేటి అధికార ఖద్దర్ పాలకులు కొందరు..అవినీతి దాహంతో అడ్డు అదుపు లేకుండా ఇలాంటి అజ్ఞానంతో కూడిన నిర్ణయాలు తీసుకొని రానున్న రోజుల్లో ప్రజలకు దూరంగా అడ్రస్సు లేకుండా ఉండడం కంటే తక్షణమే " అంతఃకరణ శుద్ధి " తో విలువలతో కూడిన నిర్ణయాలు తీసుకొని ప్రజాక్షేత్రంలో సాటిలేని నేటి రాజకీయ నేతల సరసన అగ్రస్థానం సంపాదించుకోవాలంటూ ఆశీస్తూ ఎర్రగొండపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం రక్షణ,అభివృద్ధి కమిటీ కోరడమైనది.

## ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా భూభారతి అమలు: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 18 ఏప్రిల్:

భూభారతి పోర్టల్ అమలులో భాగంగా శుక్రవారం అల్లాదుర్గ మండలం చేవెళ్ల





గ్రామంలో రైతు వేదికలో భూభారతి చట్టం - 2025 అవగాహన కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్ మల్లయ్య కాగ్రెస్ మండల ప్రెసిడెంట్ శేషా రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూముల విషయంలో ఎలాంటి సమస్యలు ఏర్పడిన సంవత్సర కాలంలో పరిష్కరించుకోవడానికి భూభారతి ద్వారా అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించే వారు అని నేడు కోర్టులను ఆశ్రయించకుండానే షెడ్యూల్ (ఏ ) ను ఏర్పాటు చేసి భూమి విలువ ఐదు లక్షలు లోపు ఉన్న పక్షంలో ఆర్డీవో స్థాయి, ఐదు లక్షల పై గా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి అవకాశం కల్పించాలని తెలిపారు.

భూమి విషయంలో దరఖాస్తు చేసుకున్న వ్యక్తి ఆ రోజు నుండి సంవత్సరకాలంలోపు సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. కలెక్టర్ స్థాయిలో సమస్యను పరిష్కారం కానిపక్షంలో సి సి ఎల్ ఏ కు ఫిర్యాదు చేసుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం మండల తాసిల్దార్లు, సబ్ రిజిస్టర్ అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నారని, ఇకనుండి చేసే రిజిస్ట్రేషన్ లను అన్ని పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు.గతంలో ధరణిలో కొన్ని లోపాలుండడం వల్ల భూ సమస్యలు పరిష్కారం కాలేదని, ఇప్పుడు ప్రభు త్వం రూపొందించిన భూ భారతిలో వాటిని సరి చేసిందన్నారు. భూ భారతిలో రెవెన్యూ రికార్డులను సరిగ్గా మె యింటెన్ చేస్తారని, ప్రతి సంవత్సరం భూముల రికార్డుల ను తీసి ఆ ఫైళ్లను తహసీల్దార్ కార్యాలయంలో భద్రపరు స్తామన్నారు. ఇప్పుడు అమలు చేస్తున్న భూభారతిలో సై తం ఎలాంటి లోపాలున్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. భూమికి సంబంధించి ఏదైనా తప్పు జరిగితే సంబంధిత తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లవచ్చని అక్కడ పరిష్కారం కాకపోతే ఆర్డీవోకు అప్పీలు చేసుకోవచ్చని అ క్కడ కూడా న్యాయం జరక్కపోతే కలెక్టర్కు అప్పీలు చేసు కునే అవకాశం భూభారతిలో ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు భూభారతి పోర్టల్ లో ఉన్న వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో , రైతులు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్‌లో పెట్రేగుతున్న తాకట్టు వడ్డీ వ్యాపారం

- తాకట్టులో ద్విచక్ర వాహనాలు, కార్లు, వ్యవసాయ భూములు భవంతులు
- బాధితుల అవసరమే అవధిగా అధిక వడ్డీలు
- కుదేలవుతున్న బాధితులు - పట్టించుకోని అధికారులు

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్:

ధనం ఇదం జగత్ అని ఎవరన్నారో కానీ అక్షరాల అది నిజం అని నిరూపిస్తున్నారు ఆర్మూర్ వడ్డీ వ్యాపారులు. బాధితుల అవసరాలను ఆసరాగా చేసుకుని, ద్విచక్ర వాహనం, కారు వ్యవసాయ భూములు భవంతులను తాకట్టులో పెట్టుకోవడానికి వెనుకాడడం లేదు వడ్డీ వ్యాపారులు. గతంలో బాధితుల అవసరాలకు నయాన భయాన ఏదీ లేకుండా వడ్డీలకు రూపాయలు ఇచ్చిన వడ్డీ వ్యాపారులు నేడు తమ పంజాను మార్చి ఏదో ఒక వస్తువు తాకట్టు పెడితే కానీ వడ్డీకి రూపాయలు ఇవ్వడం లేదు. ప్రాంసరీ నోటు మాటిగేజ్ చేసుకొని రూపాయలు ఇచ్చే వ్యాపారులు నేడు ఏకంగా సేల్ డీడ్ చేసుకొని ఇచ్చే రివాజ్ గా మారింది. నేడు సమాజంలో ఏదో ఒక వస్తువు ఉంటే తప్ప అప్పు పుట్టే పరిస్థితి లేదు. ప్రాణం మీదికి వచ్చిన ఏదో ఒక వస్తువును తాకట్టు పెడితే తప్ప వడ్డీ వ్యాపారులు వడ్డీకి ఇచ్చే స్థితిలో లేరు. ఇదిలా ఉంటే పట్టణంలో గల్లికి ఒకరో ఇద్దరో వడ్డీ వ్యాపారులకు ఏజెంట్లుగా మారి బాధితుల అవసరాలను ఆసరాగా చేసుకుని వడ్డీ వ్యాపారుల నుండి వడ్డీ కి రూపాయలను ఇప్పించి బాధితుల నుండి కమిషను లాగుతున్నారు. ఇక మరొకవైపు ఆస్తిని కుదువ పెట్టినప్పటికీ ఏదో నామమాత్రపు వడ్డీకి కాకుండా రెండు నుండి ఐదు శాతం వడ్డీకి రూపాయలను బాధితులకు ఇస్తూ నట్టేట ముంచుతున్నారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా వడ్డీ వ్యాపారులు లక్షలు విలువ చేసే ఆస్తిని కుదువ పెట్టుకుని కేవలం నవమాత్రంగా రూపాయలు చెల్లించి, పైగా రెండు మాసాలకు ఒకసారి ఇచ్చిన రూపాయలకు వడ్డీ చెల్లించాలని ఆంక్షలు విధిస్తున్నారు. ఇలా ఆంక్షలు ఉల్లంఘిస్తే తనకా పెట్టిన ఆస్తిని జప్తు చేసుకొని బాధితులను నట్టేట ముంచుతున్నారు. ఆర్మూర్ పట్టణంలో నూతనంగా కార్ల తాకట్టు వడ్డీ వ్యాపారం



మూడు ద్విచక్ర వాహనాలు ఆరు కార్లుగా విరజిల్లుతుంది. ఎంతోకొంత డౌన్ పేమెంట్ చెల్లించి వాయిదా పద్ధతిలో తీసుకున్న కార్లను మూడు నాలుగు మాసాలు దర్జాగా నడిపి నాలుగో మాసం నుండి వాయిదాలు చెల్లించే స్తోమత లేకపోవడంతో ఆయా కార్లను వడ్డీ వ్యాపారుల వద్ద తనక పెట్టి ఎంతోకొంత సొమ్మును తీసుకొని తమ అవసరాలను తీర్చుకుంటున్నారు. ఒకపక్క వాయిదాలు కట్టాలని కార్లు ఇచ్చిన రుణదాతలు తీసుకున్న వారి చుట్టూ ప్రదక్షిణాలు చేస్తూనే ఉంటున్నారు. అధిక వడ్డీకి రుణాలు తీసుకున్న వారు రెండు నెలల వరకు ఎలాంటి బాధలు బంధీ లేకుండా ఉన్నప్పటికీ రెండు మాసాలు గడిచిన తర్వాత వడ్డీ వ్యాపారులు చేసే టార్చర్లకు డబ్బులు తీసుకున్న వారు మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఇదిలా ఉంటే కొంతమంది వడ్డీ వ్యాపారులు తమ ఏజెంట్లను పీడిస్తుండడంతో ఆయా ఏజెంట్లు డబ్బులు తీసుకున్న రుణగ్రస్తుల ఇంటి వద్దకు వెళ్లి నానా విధాలుగా ముక్కు పిండి డబ్బులు వసూలు చేసే ప్రయత్నం చేయడంతో మానసికంగా కృంగిపోయి మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. నిత్యం ఆర్మూర్ డివిజన్లో ఏ పోలీస్ స్టేషన్లో చూసిన వడ్డీ వ్యాపారులు, రూపాయలు తీసుకున్న బాధితులతో నిండిపోయి ఉంటున్నాయి. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం వడ్డీ వ్యాపారులపై కొరడా రుపించకపోవడంతో వడ్డీ వ్యాపారులు తాము ఆడిందే ఆట పాడిందే పాటగా కొనసాగుతుంది. ఇదిలా ఉంటే కొంతమంది వడ్డీ వ్యాపారులు నలుగురు ఐదుగురుతో కలిపి ఒక ముఠాను ఏర్పాటు చేసి ఆ ముఠా ద్వారా రూపాయలు తీసుకున్న వారికి బెదిరింపులు చేయడం కూడా జరుగుతుంది. ఇలాంటి బెదిరింపు చర్యల్లో చాలామంది సామాన్యులు తమ గోడును వెల్లబోసుకోలేక, పోలీస్ స్టేషన్లను ఆశ్రయించలేక మానసికంగా కృంగిపోతున్నారు. పట్టణంలో బడా వడ్డీ వ్యాపారులంతా ఏదో ఒక రాజకీయ పార్టీ అండతో తమ వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. దీంతో బాధితులు ఆయా వడ్డీ వ్యాపారులపై ఎలాంటి కేసులు పెట్టడానికి ముందుకు రావడం లేదు. ఇకనైనా సంబంధిత అధికారులు మెరుపుదాడులను నిర్వహించి వడ్డీ వ్యాపారుల ఆగడాలను కట్టడి చేయాలని సామాన్యులు కోరుతున్నారు.

## మైనర్లు వాహనం నడిపిన, వారిని ప్రోత్సహించిన చర్యలు తప్పవు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకై ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతొంది. ముఖ్యంగా తెలిసి తెలియని వయస్సులోని మైనర్లతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం వాహనాలు నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాల సంఖ్య ఘణనీయంగా పెరిగే అవకాశం వున్నందును ఇలాంటి ప్రమాదాల నివాణకై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో కఠిన చర్యలు తీసుకొవడంతో జరుగుతోంది. వరంగల్ కమిషనరేట్ పరిధిలో మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పోలీసులకు చిక్కితే కేసు నమోదు చేసి వాహనం స్వాధీనం చేసుకొవడంతో పాటు వాహనం నడిపినందుకు గాను సదరు





మైనర్‌ను కోర్టులో హాజరుపర్చి న్యాయమూర్తి అదేశాల మేరకు పరిశీలన గృహంకు (అబ్జర్వేషన్ హెూం) పంపబడుతుంది. అలాగే వాహన యజమానిగాని లేదా మైనర్ తల్లిదండ్రులపై కూడా కేసులు నమోదు చేసి వారికి కౌన్సిలింగ్ ఇవ్వబడుతుందని. అదే విధంగా డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి వాహనం అందజేయడం కూడా నేరమని వాహనదారులు గమనించాలని, ఒక వేళ లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడితే వాహనం నడుపుతున్న వ్యక్తితో పాటు వాహన యజమానికి కూడా జరిమానా విధించడంబడటంతో పాటు వాహనం స్వాధీనం చేసుకోబడుతుందని. ముఖ్యంగా మైనర్లు వాహనం నడుపుతూ ఏద్కైన ప్రమాదం జరిగి మరణం సంభవిస్తే, మోటార్ వాహన చట్టం అనుసరించి వాహన యజమానికి మూడు సంవత్సరాల జైలు శిక్ష లేదా 25వేల రూపాయల జరిమాన విధించడం జరుగుతుందని. పట్టుబడిన మైనర్లకు 25 సంవత్సరాలు వయస్సు వచ్చే వరకు డ్రైవింగ్ లైసెన్స్ అర్హత కోల్పోతాడని, పట్టుబడిన వాహనం రిజిస్ట్రేషన్ ఒక సంవత్సర కాలం రద్దు చేయడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. వరంగల్ పోలీస్ కమినరేట్ పరిధిలో గత జనవరి మాసం నుండి ఇప్పటి వరకు 63 మంది మైనర్లతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన సంఘటనల్లో మొత్తం 35278 కేసులు నమోదు చేసి 12552 వాహనాలు స్వాధీనం చేసుకొవడం చేసుకోవడంతో పాటు వాహనం అందజేసిన వాహన యజమానులకు 16లక్షల47 వేల రూపాయల జరిమాన విధించడం జరిగిందని పోలీస్ కమిషనర్ వెల్లడిరచారు. ఇకన్కెన తల్లిదండ్రులు, వాహన యజమానులు మైనర్లకు, డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి వాహనాలను అందజేసే చిక్కుల్లో పడవద్దని పోలీస్ కమిషనర్ సూచించారు.

## విష్ణువర్ధన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిననాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్

సాక్ష్యం న్యూస్ సదాశివపేట

సంగారెడ్డి జిల్లాలో ఎల్.ఎన్ కన్వెన్షన్ హాల్లో నూతనంగా ఎన్నికైన సంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్యువల్ డే సెలబ్రేషన్స్ కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ సంగారెడ్డి బార్ అసోసియేషన్ నూతన కమిటీని మరియు అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ యొక్క వేడుకలను సంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ప్రధాన న్యాయమూర్తులు జీపీలు పీపీలు సీనియర్ న్యాయవాదులు జూనియర్ న్యాయవాదులు మరియు మహిళ న్యాయవాదులుఅందరూ కలిసి సంగారెడ్డి బార్ అసోసియేషన్ గొప్పతనాన్ని ఘనతను తెలియజేస్తూ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ఘనంగా సన్మానించారు.తదనంతరం అన్యువల్ డే సెలబ్రేషన్ వేడుకలను ఉల్లాసంగా ఉత్సాహంగా ఘనంగా జరుపుకున్నారు.



## అధిక మైలేజ్, మెరుగైన ఫీచర్లు కలిగిన

# 7- సీటర్ MPVలు



భారత్‌లోని కార్ల వినియోగదారులు అధునాతన ఫీచర్లు, ఆకర్షణీయమైన డిజైన్, భద్రతతో కూడిన కొత్త కార్ల గురించి ఆరా తీస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో 7-సీటర్ వాహనాలు ( affordable 7 seater cars ) అందుబాటులో ఉన్నాయి.
వాటిలో 5 వాహనాల జాబితాను మీకు అందిస్తున్నాం.
కియా కారెన్స్ : కియా కారెన్స్ మెరుగైన భద్రతను అందిస్తుంది. ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, డౌన్‌హిల్ బ్రేక్ కంట్రోల్, ఆల్‌వీల్ డిస్క్ బ్రేక్, టైర్ ప్రెజర్ మానిటర్, రియర్ పార్కింగ్ సెన్సార్‌లు, ABS- యాంటీలాక్ బ్రేకింగ్ సిస్టమ్ సహా మరిన్ని భద్రతా లక్షణాలను సహా మెరుగైన బిల్డ్ క్వాలిటీని కలిగి ఉంటుంది.
కియా కారెన్స్ కారు రెండు పెట్రోల్ ఇంజిన్‌లను కలిగి ఉంటుంది.
1.5 లీటర్ నేచురల్ ఆస్పిరేటెడ్ ఇంజిన్ 113bhp శక్తిని ఉత్పత్తి చేస్తుంది. అదే 1.5 లీటర్ టర్బో ఇంజిన్ 158bhp శక్తి మరియు 253 Nm టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. నేచురల్ ఆస్పిరేటెడ్ ఇంజిన్ 6-స్పీడ్ గేర్‌బాక్స్‌తో మాత్రమే అందుబాటులో ఉంటుంది. టర్బో ఇంజిన్‌లో 6-స్పీడ్ iMT క్లచ్‌లెస్ ట్రాన్స్‌మిషన్ మరియు 7-స్పీడ్ డ్యూయల్ క్లచ్ ఆటోమేటిక్ గేర్‌బాక్స్‌ను కలిగి ఉంటుంది. మరియు కియా కారెన్స్ 1.5 లీటర్ డీజిల్ ఇంజిన్.. 113bhp శక్తి మరియు 250Nm టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ ఇంజిన్ 6-స్పీడ్ మాన్యువల్ క్లచ్‌లెస్ గేర్‌బాక్స్ 6-స్పీడ్ టార్క్ కన్వర్టర్ ఆటోమేటిక్ జతచేయబడింది.
రెనాల్ట్ ట్రైబర్ : రెనాల్ట్ ట్రైబర్ ప్రస్తుతం మార్కెట్లో అత్యంత సరసమైన MPV ల్లో ఒకటిగా ఉంది. ఈ ఎంపీవీ.. భారత్‌లో రెనాల్ట్ యొక్క అత్యధికంగా అమ్ముడవుతున్న వాహనంగా ఉంది. ఈ కారు 1.0 లీటర్ పెట్రోల్ ఇంజిన్‌తో 71 bhp శక్తి, 96Nm టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ ఇంజిన్ 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ లేదా 5-స్పీడ్ AMTతో జతచేయబడింది.
భద్రతా పరంగా ట్రైబర్ గ్లోబల్ NCAP క్రాష్ టెస్టుల్లో 4- స్టార్ రేటింగ్‌ను అందుకుంది. ఫలితంగా సురక్షితమైన ఎంపీవీగా గుర్తింపు పొందింది. రెనాల్ట్ MPV 8 - అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, కూల్డ్ గ్లోవ్ బాక్స్ మరియు సెంటర్ కన్సోల్‌తో వస్తుంది. మారుతి సుజుకి ఎర్టిగా / టయోటా రూమియన్ : మారుతి సుజుకి ఎర్టిగా. టయోటా రూమియన్ రెండు కూడా మూడు వరుసల సెడాన్‌లు. ఈ ఎంపీవీ 1.5 లీటర్ ఇంజిన్ 102bhp శక్తి, 136.2Nm టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ రెండు కార్లు రెండు గేర్‌బాక్స్‌లను కలిగి ఉంటాయి. మరియు 5-స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్, ప్యాడిల్ షిఫ్టర్లలతో కూడిన 6-స్పీడ్ టార్క్ కన్వర్టర్ ఆటోమేటిక్ గేర్‌బాక్స్‌తో జతచేయబడుతుంది.
ఈ రెండు ఎంపీవీలు 7-అంగుళాల టచ్‌స్క్రీన్‌ను కలిగి ఉంటుంది. వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో మరియు ఆపిల్ కార్‌ప్లేను సపోర్టు చేస్తాయి. భద్రత పరంగా డ్యూయల్ ఎయిర్‌బ్యాగ్‌లు, EBD మరియు బ్రేక్ అసిస్ట్‌తో కూడిన ABS- యాంటీలాక్ బ్రేకింగ్ సిస్టమ్, రియర్ పార్కింగ్ సెన్సార్, రెండో వరుసలో ISOFIX చైల్డ్ సీట్ యాంకరేజ్‌లను కలిగి ఉంటుంది.
మహీంద్రా బొలెరో నియో : మహీంద్రా బొలెరో నియో కారు కేవలం డీజిల్ ఇంజిన్ వేరియంట్‌లోనే ప్రస్తుతం అందుబాటులో ఉంది. ఈ కారు 1.5 లీటర్ డీజిల్ ఇంజిన్ 99 bhp శక్తి, 260 Nm టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ డీజిల్ ఇంజిన్ 5-స్పీడ్ గేర్‌బాక్స్‌తో జత చేయబడి ఉంటుంది.
సిట్రయెన్ C3 ఎయిర్‌క్రాస్ : సిట్రోయెన్ ప్రస్తుతం మిడ్ రేంజ్ SUVలను ఉత్పత్తి చేసే ఏకైన సంస్థగా ఉంది. C3 ఎయిర్‌క్రాస్ 5-సీటర్ మరియు 5+2 సీట్లలో అందుబాటులో ఉంది. ఈ కారు 1.2 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్‌ను కలిగి ఉంటుంది. ఈ ఇంజిన్ 109 bhp శక్తి, 190Nm టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ ఇంజిన్ 6-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్‌తో మాత్రమే అందుబాటులో ఉంది. ఈ వాహనం 18.5 kmpl మైలేజీని ఇస్తుంది. మరియు 10- అంగుళాల టచ్‌స్క్రీన్‌ను కలిగి ఉంటుంది. వైర్డ్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్‌ప్లేను సపోర్టు చేస్తుంది. మరియు మాన్యువల్ ఏసీ, ట్విన్ ఎయిర్‌బ్యాగ్, టైర్ ప్రజర్ మానిటర్ ఉన్నాయి.



ప్రపంచ వ్యాప్తంగా స్మార్ట్‌ఫోన్ల హవా నడుస్తుంది. ముఖ్యంగా యువత స్మార్ట్‌ఫోన్లను అధికంగా వాడుతున్నారు. అంతేకాదు అందులో వచ్చే యాప్స్‌ను ఇష్టపడుతున్నారు.

## త్వరలోనే మార్కెట్‌లో
# స్మార్ట్‌ఫోన్ల జాతర

గతంలో ఫోన్ అంటే కేవలం మెసేజ్‌లు, ఫోన్లకు మాత్రమే వాడేవారు. కానీ పెరిగిన టెక్నాలజీ ప్రకారం స్మార్ట్‌ఫోన్లు ఆరంగేట్రం చేయడంతో ప్రతి అవసరానికి స్మార్ట్ ఫోన్ తప్పనిసరైంది. ఈ నేపథ్యంలో యువత నుంచి వచ్చిన అనూహ్య డిమాండ్ మేరకు అన్ని కంపెనీలు సరికొత్త ఫోన్స్‌ను లాంచ్ చేస్తున్నాయి. ప్రస్తుతం మనం 2023 చివర్లో ఉన్నాం. ఈ నేపథ్యంలో ఈ నెలతో పాటు వచ్చే ఏడాది అంటే 2024 మార్కెట్‌లో రిలీజవ్వబోయే ఫోన్స్‌పై ఓ లుక్కేద్దాం.

**వన్‌ప్లస్ 12**

వనప్లస్ 12 ఫోన్ డిసెంబర్ 5న చైనాలో రిలీజ్ అవ్వనుంది. ఈ ఫోన్ భారత్‌లో జనవరి 23, 2024లో రిలీజ్ అవ్వనుంది. ఈ ఫోన్ భారతదేశంలో వన్ ప్లస్ 11 5జీ కంటే ఎక్కువ ధర ఉండొచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

**ఐక్యూ 12 5జీ**

ఐక్యూ 12 5జీ ఫోన్ డిసెంబర్ 12న భారతదేశంలో రిలీజ్ అవ్వనుంది. స్నాప్‌డ్రాగన్ 8 జెన్ 3 చిప్‌సెట్‌తో పని చేస్తుంది.
50 ఎంపీ ప్రైమరీ, 50 ఎంపీ అల్ట్రావైడ్ కెమెరా, 64 ఎంపీ పెరిస్కోపిక్ లెన్స్‌తో ఫొటోగ్రఫీ ప్రియులకు మంచి ఎంపికగా ఈ ఫోన్ ఉండనుంది. ఈ స్మార్ట్‌ఫోన్ అమెజాన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉండనుంది. అలాగే ఈ ఫోన్ ధర రూ.60,000 లోపు వరకూ ఉంటుంది.

**రియల్ మీ జీటీ 5 ప్రో**

రియల్‌మీ జీటీ 5 ప్రో ఫోన్ 8 జెన్ 3 చిప్‌సెట్‌తో పని చేస్తుంది. ఈ ఫోన్ డిసెంబర్ 7న చైనాలో రిలీజ్ కానుంది. అయితే ఈ ఫోన్ భారతదేశంలో ఎప్పుడు లాంచ్ అవుతుందో? అనే వివరాలు తెలియరాలేదు. అయితే ఈ ఫోన్ వచ్చే ఏడాది భారత్‌లో లాంచ్ కానుంది. అలాగే ఈ ఫోన్ ధర రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకూ ఉండవచ్చు.

**రెడ్‌మీ నోట్ 13 ప్రో ప్లస్**

రెడ్‌మీ నోట్ 13 ప్రో ప్లస్ ఫోన్ మిడ్ రేంజ్ సిరీస్‌లో అత్యంత అనువైన ఫోన్‌గా దీన్ని లాంచ్ చేస్తున్నారు. ఈ ఫోన్ జనవరి 2024లో లాంచ్ అయ్యే అవకాశం ఉంది. ఈ ఫోన్ ఇప్పటికే చైనాలో అందుబాటులో ఉంది. ఈ ఫోన్ ధర రూ.15 వేల లోపు అందుబాటులో ఉండవచ్చు. భారతదేశంలో రెడ్‌మీ నోట్ 13 ప్రో ప్లస్ టాప్-ఎండ్ ఫోన్ రూ.30 వేల వరకూ ఉండవచ్చని అంచనా వేస్తున్నారు.

## మీ ఫోన్ లో బ్యాటరీ త్వరగా అయిపోతోందా?

శాంసంగ్ గెలాక్సీ ఫోన్ వినియోగదారులు 85% చార్జ్ కాగానే వెంటనే చార్జర్ వైర్ ను రిమూవ్ చేయాలని ఆ సంస్థ సూచిస్తోంది. అయితే ఇది మనం తరచూ మాన్యువల్ గా పర్యవేక్షించడం కష్టతరమవుతుంది. అయితే ఫోన్లలోనే శాంసంగ్ ఒక ఆప్షన్ ను అందించింది.

మామూలుగా మొబైల్ ఫోన్ లో కొత్తలో చార్జింగ్ బాగా వస్తాయి. కానీ రాను రాను మొబైల్ యూజ్ చేసే కొద్దీ ఫోన్ లో త్వరగా చార్జింగ్ అయిపోతూ ఉంటుంది. ఫోన్ కొన్నా మొదట్లో 100% చార్జింగ్ ఒకరోజు లేదా రెండు రోజులు వస్తే మొబైల్ పాత బడే కొద్దీ 100% చార్జింగ్ ఒకరోజు లేదంటే కొన్ని గంటలు మాత్రమే వస్తూ ఉంటుంది.అలాంటప్పుడు సెల్ ఫోన్ తయారీ సంస్థలు సూచించిన నియమాలను పాటించాలి. వాటితో పాటుగా టేక్ నిపుణులు చెప్పిన సలహాలను కూడా పాటించాలి. మరి మీ ఫోన్ కూడా త్వరగా బ్యాటరీ అయిపోతుంటే అటువంటి అప్పుడు ఏం చేయాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం..

శాంసంగ్ గెలాక్సీ వినియోగదారులకు వారి ఫోన్లలోని సెట్టింగ్స్ మార్చుకుంటే చాలు బ్యాటరీ బ్యాకప్ పెరుగుతుంది. ఇంతకీ ఆ సెట్టింగ్స్ ఏంటి అన్న విషయానికి వస్తే. మీ స్మార్ట్ ఫోన్ బ్యాటరీ ఎక్కువ కాలం ఆరోగ్యంగా ఉండాలంటే దానిని పూర్తిగా చార్జ్ చేయవద్దు. అలాగే పూర్తిగా బ్యాటరీ అయిపోనివ్వొద్దు. శాంసంగ్ గెలాక్సీ ఫోన్ల వినియోగదారులైతే దానిని కేవలం 85శాతం వరకూ మాత్రమే చార్జ్ చేయాలని శాంసంగ్ సూచిస్తుంది.అయితే ఇది మనం తరచూ మాన్యువల్ గా పర్యవేక్షించడం కష్టతరమవుతుంది. అందుకే ఫోన్లలోనే శాంసంగ్ ఒక ఆప్షన్ ను అందించింది. దీనిని ఎనేబుల్ చేసుకోవడం ద్వారా బ్యాటరీ 85 శాతం చార్జింగ్ పూర్తి కాగానే ఆటోమేటిక్ గా బ్యాటరీ చార్జింగ్ ఆగిపోతుంది. మీ శాంసంగ్ గెలాక్సీ స్మార్ట్ ఫోన్ సెట్టింగ్స్ లోకి వెళ్లి అందులో బ్యాటరీ ఆప్షన్ ను ఎంపిక చేసుకొని దానిలో ప్రొటెక్ట్ బ్యాటరీని ఎనేబుల్ చేయాలి. ఆ తర్వాత దానిని 85 శాతానికి లిమిట్ చేసుకోవాలి. ఫాస్ట్ చార్జింగ్ మోడ్ లో ఫోన్ విపరీతంగా వేడిని గ్రహిస్తుంది. ఫోన్ మొత్తం వేడిగా అయిపోతోంది. ఇది దీర్ఘకాలంలో బ్యాటరీ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. అందువల్ల స్మార్ట్ ఫోన్లో ఫాస్ట్ చార్జింగ్ ను నిలివేయడం ద్వారా ఛార్జింగ్ చేసేటప్పుడు అధిక వేడిని నిరోధించవచ్చు. దీని ఫలితంగా బ్యాటరీ ఆరోగ్యాన్ని పొడిగించవచ్చు. అలాగే మీ ఫోన్ వైర్ లెస్ చార్జింగ్ సపోర్టు చేసినా అది కూడా మీ ఫోన్ మరింత వేడిగా అయిపోయేలా చేస్తుంది. దీని కోసం సెట్టింగ్స్ లోకి వెళ్లి బ్యాటరీ ఆప్షన్ లోకి వెళ్లి ఆ తర్వాత చార్జింగ్ ఆప్షన్ లోకి వెళ్లి ఫాస్ట్ చార్జింగ్ ఆప్షన్ ను నిలిపివేయాలి. అయితే ఇలా చేయడం వల్ల ఫోన్ చార్జింగ్ కు ఎక్కువ సమయం తీసుకుంటుందని మాత్రం గుర్తుంచుకోవాలి. అలాగే మీ ఫోన్ లో వినియోగించని చాలా యాప్స్ బ్యాక్ గ్రౌండ్‌లో రన్ అవుతాయి. మీరు వాటిని ఉపయోగించకపోయినా, అవి శక్తిని వినియోగించుకుంటాయి. కాబట్టి అలా ఉపయోగించని యాప్‌లను నిద్రపోయేలా ఎనేబుల్ చేయాలి. మీరు కొంతకాలంగా తెరవని యాప్‌లను స్మార్ట్ ఫోన్ విశ్లేషిస్తుంది. వాటిని స్వయంచాలకంగా నిద్రపోయేలా చేస్తుంది. అందుకోసం సెట్టింగ్స్ లోకి వెళ్లి బ్యాటరీ ఆప్షన్ ను ఎంపిక చేసుకొని బ్యాక్ గ్రౌండ్ యూసేజ్ లిమిట్ పై క్లిక్ చేసి, అన్ యూజ్డ్ యాప్స్ ను స్లీప్ లో పెట్టవచ్చు.



## త్వరలోనే మార్కెట్ లోకి
# రాబోతున్న ఈవీ స్కూటర్లు

దేశవ్యాప్తంగా రోజు రోజుకీ ద్విచక్ర వాహన వినియోగదారుల సంఖ్య అంతకంతకూ పెరుగుతూనే ఉంది. దీంతో వాహన తయారీ సంస్థలు కూడా అందుకు అనుగుణంగా కొత్త కొత్త మోడల్స్ ఫీచర్స్ కలిగిన బైకులను స్కూటర్లను మార్కెట్లోకి విడుదల చేస్తున్నాయి



ప్రతి ఏడాది కొత్త కొత్త బైక్‌లు మార్కెట్ లోకి విడుదల అవుతున్న విషయం తెలిసిందే. అందులో భాగంగానే వచ్చే ఏడాది కొత్త మోడల్ ఇవి స్కూటర్లను లాంచ్ చేయనున్నారు. మరి త్వరలో మార్కెట్లోకి రాబోతున్న ఈవీ స్కూటర్లు ఏవి అన్న వివరాల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం..

ఏథర్.. బెంగళూరుకు చెందిన ఈవీ తయారీ దారు ఏథర్ అందుబాటులో ఏథర్ 450 లో కొత్త మోడల్ ను ప్రవేశపెట్టనుంది. ముఖ్యంగా ప్రస్తుత 450 శ్రేణి కంటే ఎక్కువ స్థలాన్ని అందిస్తుంది. ఏథర్ ఎనర్జీ సహ వ్యవస్థాపకుడు తరుణ్ మెహతా చేసిన ట్వీట్ ప్రకారం ఈ స్కూటర్ 2024 ప్రథమార్ధంలో విడుదల అవుతుంది. ముఖ్యంగా టీవీఎస్ ఐక్యూబ్ కు పోటీగా ఈ సరికొత్త స్కూటర్ లాంచ్ చేస్తున్నట్లు మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సింపుల్ డాట్ వన్.. ఈ సింపుల్ ఎనర్జీ అనేది తమిళనాడులో ఉన్న మరొక స్టార్టప్ కంపెనీ. ఈ కంపెనీ రిలీజ్ చేసే సింపుల్ వన్ ఎలక్ట్రిక్ స్కూటర్ భారీగా ప్రజాదరణ పొందాయి. ఇది ఐడీసీ పరిధి 212 కి.మీ అని కంపెనీ పేర్కొంది. కంపెనీ మొదటి స్కూటర్ లో దాదాపు 50 యూనిట్లను డెలివరీ చేసింది. ఇప్పుడు దాని రెండో ఉత్పత్తి సింపుల్ డాట్ వన్ ను మరింత సరసమైన ఆఫర్ గా విడుదల చేయడానికి సిద్ధమవుతోంది. సింపాలే డాట్ వన్ లాంచ్ డిసెంబర్ 15న జరగనుంది. హోండా యాక్టివా ఈవీ.. టీవీఎస్, హీరో వంటి ప్రధాన స్రవంతి తయారీదారులు ఇప్పటికే ఈవీ స్పేస్‌లో ఉన్నందున హోండా ఆలస్యమైనప్పటికీ యాక్టివా చేసిన మ్యాజిక్ ను పూర్తి ఎలక్ట్రిక్ యాక్టివా లాంచ్‌తో మళ్లీ సృష్టించాలని భావిస్తోంది. 2024 ప్రారంభంలో ప్రారంభిస్తారని అంచనా వేస్తున్నారు. హోండా యాక్టివా ఎలక్ట్రిక్ పోటీ ధరలో ఉంటుంది. అయితే ఆ సమయంలో స్కూటర్ గురించి మిగిలిన వివరాలు తెలియాల్సి ఉంది. సుజుకి బర్గ్‌మాన్ ఎలక్ట్రిక్.. హోండా ఒక ఈవీ రావడంతో సుజుకి కూడా బర్గ్‌మ్యాన్ ఎలక్ట్రిక్ స్కూటర్ ను విడుదల చేయనుంది. ఈ స్కూటర్ ఇప్పటికే భారతదేశంలో పరీక్షిస్తున్నట్లు గుర్తించబడింది. 2024 మొదటి అర్థ భాగంలో లాంచ్ జరుగుతుందని భావిస్తున్నారు. లాంచ్ చేసినప్పుడు సుజుకి బర్గ్‌మ్యాన్ ఎలక్ట్రిక్ ధర రూ. 1 లక్ష షోరూమ్ ధరను కలిగి ఉంటుందని అంచనా.

# అత్యంత సరసమైన ధరకే ఆపిల్ ఐఫోన్ 15 సిరీస్

ఆపిల్ ఐఫోన్లకు ఉన్న క్రేజ్ ఏ ఇతర ఫోన్లకు ఉండదు. చాలామంది ఐఫోన్ కొనాలని భావిస్తుంటారు. అత్యంత ఖరీదైన ఐఫోన్ తక్కువ ధరకు వస్తుందంటే ఎవరూ మాత్రం కొనకుండా ఉంటారు.. ఐఫోన్ లవర్స్ అయితే మాత్రం ఈ అవకాశాన్ని అసలు వదులుకోరు. ప్రస్తుతం ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్‌లో ఆపిల్ ఐఫోన్ 15 ధర భారీ తగ్గింపుతో అందుబాటులో ఉంది. ఐఫోన్ 15 అనేది ఆపిల్ ఫ్లాగ్‌షిప్ ఐఫోన్ 15 సిరీస్‌లో చౌకైనదిగా చెప్పవచ్చు.



**ఐఫోన్ 14 కన్నా తక్కువ ధరకే :**

అంతేకాదు.. అత్యంత విలువైన మోడల్‌లలో ఇదొకటి. ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్‌లో అత్యధికంగా అమ్ముడైన ఫోన్లలో ఐఫోన్ 14 తర్వాత ఆపిల్ ఐఫోన్ 15 కూడా ఉంది. రెండు నెలల క్రితమే లాంచ్ అయిన ఐఫోన్ 15 ప్రస్తుత ఫ్లిప్‌కార్ట్ సేల్‌లో ఐఫోన్ 14 కన్నా తక్కువ ధరకే అందుబాటులో ఉంది. భారత మార్కెట్లో లాంచ్ సమయంలో 128జీబీ స్టోరేజ్‌తో ఐఫోన్ 15 ధర రూ. 79,900 ఉండగా.. ప్రస్తుతం ఫ్లిప్‌కార్ట్ సేల్‌లో రూ. 42,500 తగ్గింపు తర్వాత కేవలం రూ. 37,400కి మాత్రమే అందుబాటులో ఉంది.

**బ్యాంకు కార్డులతో మరింత తగ్గింపు :**

కొనుగోలుదారులు హెచ్‌డీఎఫ్‌సీ కార్డ్ లావాదేవీలపై రూ. 5వేల డిస్కౌంట్ పొందవచ్చు. తద్వారా ఐఫోన్ 15 ధరను రూ.74,900కి పొందవచ్చు. అదనంగా, మీ పాత స్మార్ట్‌ఫోన్ ఎక్స్ఛేంజ్ చేసుకుంటే.. ఫ్లిప్‌కార్ట్‌లో రూ. 37,500 వరకు తగ్గింపును అందిస్తోంది. ఐఫోన్ 15 ధరను రూ. 37,400కి తగ్గించింది. అన్ని బ్యాంక్ ఆఫర్‌లు, డిస్కౌంట్‌లతో ఐఫోన్ 15ని రూ. 42,500 తగ్గింపు తర్వాత ఫ్లిప్‌కార్ట్ సేల్‌లో రూ. 37,400కి పొందవచ్చు. ఆపిల్ అధికారిక స్టోర్‌లో ఐఫోన్ 14 ధర రూ. 69,900కు కొనుగోలు చేయొచ్చు.

**ఐఫోన్ 15 కెమెరా స్పెషిఫికేషన్లు, ఫీచర్లు :**

గత కొన్ని సంవత్సరాలలో ఐఫోన్ అందుకున్న అతిపెద్ద అప్‌గ్రేడ్ ఐఫోన్ అంటే.. ఐఫోన్ 15 మాత్రమే.. ఇప్పటివరకు లాంచ్ అయిన అత్యంత అధునాతన ఆపిల్ ఐఫోన్‌లలో ఇదొకటి. టన్నుల కొద్దీ కొత్త ఫీచర్లతో గత ఏడాది నుంచి గణనీయమైన అప్‌గ్రేడ్ ఫోన్‌గా నిలిచింది. ఐఫోన్ 15 కొత్త 48ఎంపీ కెమెరా సెటప్, యూఎస్‌బీ-సి పోర్ట్, కొత్త చిప్‌సెట్, డైనమిక్ ఐలాండ్ ఫీచర్లు ఉన్నాయి. ఐఫోన్ 15 సిరీస్‌లో కెమెరా కొత్త జనరేషన్ ఆపిల్ ఐఫోన్లలో అతిపెద్ద అప్‌డేట్. ఐఫోన్ 15, ఆపిల్ ఐఫోన్ 14 ప్రో వంటి 48ఎంపీ ప్రైమరీ సెన్సార్‌ను పొందుతుంది. 48ఎంపీ కెమెరా 12ఎంపీ సెకండరీ సెన్సార్‌తో సపోర్ట్ చేస్తుంది.
ఐఫోన్ 15 ఎడ్జెస్ గత వెర్షన్ల మాదిరిగా ఫ్లాట్‌గా ఉండవు. కొత్త ఐఫోన్ అంచులు కొద్దిగా వంగి ఉంటాయి. పట్టుకోవాడానికి, క్యారీ చేయడానికి చాలా సులభంగా ఉంటుంది. ఇక డిజైన్ కూడా అద్భుతంగా ఉంటుంది. ఐఫోన్ 15 డైనమిక్ ఐలాండ్‌తో స్లిమ్ బెజెల్స్, నాచ్‌లెస్ డిజైన్‌ను కలిగి ఉంది. బ్యాక్ సైడ్ ఐఫోన్ ఫ్రాస్టెడ్ గ్లాస్, కొంచెం పెద్ద కెమెరా లెన్స్‌తో వస్తుంది. ఈ ఐఫోన్ 15లో మరో గుర్తించదగిన మార్పు దిగువ అంచున యూఎస్‌బీ-సి పోర్ట్ ఉండటమే.. ఇంకెందుకు ఆలస్యం.. మీరు కూడా కొత్త ఐఫోన్ కొనేందుకు చూస్తుంటే.. ఈ డీల్ అసలు మిస్ చేసుకోవద్దు.

## ఫార్ములా -4 నైట్ రేసింగ్ టికెట్ల విక్రయం ప్రారంభం

భారత్‌లో తొలిసారిగా ఫార్ములా 4 మరియు ఇండియన్ రేసింగ్ లీగ్ నైట్ రేసు చెన్నైలో జరగనుంది. డిసెంబర్ 9 మరియు 10 తేదీల్లో ఈ రేస్ జరగనుండగా.. ఇందుకు సంబంధించిన టికెట్ల విక్రయం ప్రారంభం అయింది.

చెన్నై ఫార్ములా రేసింగ్ సర్క్యూట్‌లో నిర్మించే రేసింగ్‌లో.. ఇండియన్ ఫార్ములా 4 ఛాంపియన్‌షిప్ మరియు ఇండియన్ రేసింగ్ లీగ్‌ల నుంచి టీంలు పాల్గొంటాయి.
భారత్‌లోనే పొడవైన..! : చెన్నైలోని ఫార్ములా రేసింగ్ సర్క్యూట్ 3.5 కి.మీ పొడవుతో భారత్‌లోనే పొడవైనదిగా ఉంది. ఈ రేసింగ్ ట్రాక్ 19 కార్నర్‌లను కలిగి ఉంది. చైన్నై ఐలాండ్ గార్డెన్ గ్రౌండ్‌లో ప్రారంభమై అక్కడే ముగుస్తుంది. ఫ్లాగ్ స్టాఫ్ రోడ్, అన్నా సాలై, శివానంద సాలై మరియు నేపియర్ బ్రిడ్జ్ మీదుగా రేస్‌కార్‌లు దూసుకెళ్లనున్నాయి. ప్రతి టీం నుంచి ఒక మహిళ.. : ఈ రేసింగ్‌లో ఇండియన్ రేసింగ్ లీగ్ (IRL) ఆరు ఫ్రాంచైజీలతో రూపొందించబడుతుంది. హైదరాబాద్ బ్లాక్‌బర్డ్స్, స్పీడ్ డెమన్స్ ఢిల్లీ, చెన్నై టర్బ్‌రైడర్స్, గాడ్‌స్పీడ్ కొచ్చి, గోవా ఏసెస్ మరియు బెంగళూరు స్పీడ్‌స్టర్స్ లీగ్ నిబంధనల ప్రకారం మొత్తం ఆరు ఫ్రాంచైజీలు తమ జట్లలో మహిళా రేసర్‌ను కలిగి ఉంటాయి. ఫార్ములా 4 నైట్ రేస్ టికెట్ ధర: చెన్నైలో నైట్ రేస్ టిక్కెట్లు తాజాగా Paytmలో తెరవబడ్డాయి. మరియు ప్రేక్షకుల కోసం సీటింగ్ ప్రాంతాలను 4 విభాగాలను విభజించారు. గ్రాండ్ స్టాండ్‌లు (8), ప్రీమియం స్టాండ్, గోల్డ్ లాంజ్ మరియు ప్లాటినం లాంజ్‌లుగా విభజించారు. గ్రాండ్ స్టాండ్‌లు 2,4,5 కోసం రూ.2125 ధర చెల్లించి టికెట్లు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ప్రీమియం స్టాండ్‌లోని టికెట్ల కోసం రూ.5449 చెల్లించాల్సి



## హైదరాబాద్ అభిమానులకు షాకింగ్ న్యూస్!

### పాట్ కమిన్స్ ఐపీఎల్ మధ్యలోనే ఇంటిదారి!!

2025 ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ పేలవ ప్రదర్శన ఇంకా కొనసాగుతూనే ఉంది. రీసెంట్‌గా పంజాబ్‌పై విజయంతో ట్రాక్ ఎక్కిందనుకునే లోపే తాజాగా ముంబయితో మ్యాచ్‌లో డీలా పడింది. దీంతో 7 మ్యాచ్‌ల్లో కేవలం రెండు విజయాలతో పట్టికలో తొమ్మిదో స్థానంలో కొనసాగుతోంది. ప్లే ఆఫ్స్‌కు చేరాలంటే ఇకపై మ్యాచ్‌లన్నీ నెగ్గాల్సిందే. ఇలాంటి పరిస్థితిలో హైదరాబాద్ అభిమానులకు షాకింగ్ న్యూస్! జట్టు కెప్టెన్ పాట్ కమిన్స్ ఐపీఎల్ మధ్యలోనే భారత్ వీడిచి ఆస్ట్రేలియాకు వెళ్లిపోనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు కమిన్స్ భార్య సోషల్ మీడియాలోషేర్ చేసిన పోస్ట్ వైరల్ అవుతోంది. కమిన్స్ సతీమణి బెక్కీ కమిన్స్ ప్రస్తుతం భారత్‌లో ఉంటూ సన్‌రైజర్స్ టీమ్‌ను ప్రోత్సహిస్తోంది. తాజాగా ఆమె ఇండియాను వీడిచి వెళ్లిపోతున్నట్లు శుక్రవారం ఓ పోస్ట్ షేర్ చేసింది. 'గుడ్ బై ఇండియా. ఈ అందమైన దేశానికి రావడాన్ని ఎప్పుడూ ఇష్టపడతాం' అని పోస్ట్‌కు క్యాప్షన్ రాసుకొచ్చింది. అయితే



ఎయిర్‌పోర్ట్‌లో దిగిన ఈ ఫొటోలో కమిన్స్ కూడా ఉన్నాడు. అంతేకాకుండా లగేజ్ కౌంటర్ వద్ద నిల్చొని ఉన్న కమిన్స్ ఫొటోను కూడా మరో పోస్ట్‌లో షేర్ చేసింది. 'కమిన్స్ లగేజ్ ఎల్లప్పుడూ ఎక్కువగానే ఉంటుంది' అని క్యాప్షన్ జోడించింది. దీంతో భార్యతోపాటు కమిన్స్ కూడా ఐపీఎల్ మధ్యలోనే ఇండియా విడిచి వెళ్లిపోతున్నాడంటూ ప్రచారం మొదలైంది. ఈ నేపథ్యంలోనే సన్‌రైజర్స్ అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు. జట్టును ఇలాంటి పరిస్థితుల్లో వదిలి వెళ్లకూడదంటూ కామెంట్ చేస్తున్నారు. అయితే కమిన్స్ భారత్ విడిచి ఎక్కడకు వెళ్లడం లేదని తెలుస్తోంది. అతడు తన భార్యకు సెండాఫ్ ఇవ్వడం కోసమే ఎయిర్ పోర్ట్‌కు వెళ్లినట్లు సమాచారం. మరోవైపు కమిన్స్ జట్టను వీడడంపై కూడా సన్‌రైజర్స్ మేనేజ్‌మెంట్ ఎటువంటి అప్డేట్ ఇవ్వలేదు. అందుకే కమిన్స్ మిగిలిన సీజన్‌లో జట్టుతోనే ఉండే ఛాన్స్ ఉంది. కాగా, గురువారం ముంబయితో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 162 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ 40 పరుగులు టాప్ స్కోరర్. అనంతరం ఈ లక్ష్యాన్ని ముంబయి 18.1 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది. విల్ జాక్స్ (36), రికెల్‌టన్ (31), రోహిత్ (26), సూర్య (26), పాండ్య (21), తిలక్ (21లి) ఫర్వాలేదనిపించారు.

# సన్‌రైజర్స్ బౌలర్లు విఫలం

బ్యాటర్లు భారీ స్కోర్ చేయకుండా విఫలమైన తక్కువ లక్ష్యం విధించగా దానిని కాపాడడంలో సన్‌రైజర్స్ బౌలర్లు విఫలమై కీలకమైన మ్యాచ్‌ను చేజార్చుకున్నారు. వికెట్లు తీయడానికి బౌలర్లు తీవ్రంగా శ్రమించారు. సీనియర్ బౌలర్ మహ్మద్ షమీ ఒక్క వికెట్ తీయకపోవడం గమనార్హం. బ్యాట్‌ను ఉన్నఫళంగా తిప్పేసి వెనకకు పంపించాడు. దాంతో ఫోర్ లభించగా ముంబై ఇండియన్స్ ఎట్టకేలకు విజయం దక్కింది. కాగా గత మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసి అత్యధిక స్కోర్ ఛేజ్ చేసిన సన్‌రైజర్స్ మళ్లీ బోల్తా కొట్టింది. మరో సంచలన ప్రదర్శన ఉంటుందని యావత్ క్రికెట్



కెప్టెన్ పాట్ కమిన్స్ 3 వికెట్లు తీసి విజృంభించినా ఫలితం లేకపోయింది. ఈషాన్ మలింగ్ రెండు వికెట్లు తీయగా.. హర్షల్ పటేల్ 1 వికెట్ పడగొట్టాడు. స్కోర్‌ను సమం చేసిన వేళ ఒక్క పరుగు కోసం ముంబై ఇండియన్స్ దాదాపు పది నిమిషాలు ఎదురుచూసింది. ఈషాన్ మలింగ్ వేసిన 17వ ఓవర్ అద్భుతంగా మారింది. ఆ ఓవర్‌లో రెండు వికెట్లు దక్కాయి. ఒక్క పరుగు తీసేందుకు హార్దిక్ పాండ్యా సిక్స్‌కు ప్రయత్నించగా అది ఇషాన్ కిషన్ చేతిలో పడింది. దీంతో పాండ్యా విన్నింగ్ షాట్ ఆడదామనే ఆశ తీరలేదు. ఆ తర్వాత వచ్చిన బ్యాటర్ నమన్ ఎల్‌బీడబ్ల్యూ కావడంతో ముంబై అభిమానులు షాక్‌కు గురయ్యారు. గెలుపు ముందర రెండు వికెట్లు ఏమిటని విస్తుపోయారు. ఒక్క పరుగు రాకపోవడమేమిటని పిచ్చిలేసిన తిలక్ వర్మ 18వ ఓవర్ తొలి బంతికే ప్రపంచం ఎదురుచూడగా ఆరెంజ్ ఆర్మీ పూర్తి నిరాశపర్చింది. ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఏమాత్రం పోరాటం చేయకుండా చేతులెత్తేశారు. బ్యాటింగ్‌లో బద్ధకం.. సత్తువ లేని బౌలింగ్‌తో ముంబై ఇండియన్స్ అద్భుత విజయం సాధించింది. వాంఖడే స్టేడియంలో జరిగిన పోరులో 4 వికెట్ల తేడాతో నెగ్గి సొంత గడ్డపై ముంబై మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. తప్పక నెగ్గాల్సిన మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటింగ్‌కు దిగింది. 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 162 పరుగులు చేసింది. టాపార్డర్ బ్యాట్ ఝళిపించడంలో పూర్తిగా విఫలమయ్యారు. పవర్ ప్లేలో రికార్డు స్కోర్ చేసిన బ్యాటర్లు తడబడ్డారు. గత మ్యాచ్ సెంచరీవీరుడు అభిషేక్ శర్మ అర్ధ సెంచరీ కూడా చేయలేకపోయాడు. 28 బంతుల్లో 40 పరుగులు చేసి ఔటవగా.. ట్రావిస్ హెడ్ 28 పరుగులకే పరిమితమవగా.. ఇషాన్ కిషన్ 2 పరుగులకే ఔటవడంతో ఆరెంజ్ ఆర్మీకి భారీ దెబ్బ తగిలింది. నితీశ్ కుమార్ రెడ్డి (19) భారీ స్కోర్ చేయలేకపోగా.. హెన్రిచ్ క్లాసెన్ 37 పరుగులతో పర్వాలేదనిపించాడు. యువ బ్యాటర్ అనికేత్ వర్మ చివర్లో మెరుపులతో 18 పరుగులు చేయగా.. పాట్ కమిన్స్ (8) ఆఖర్లో సిక్స్‌తో ఇన్నింగ్స్ పూర్తి చేశాడు. తమ సొంత గడ్డపై ముంబై బౌలర్లు అద్భుతమైన బౌలింగ్‌తో సన్‌రైజర్స్ బ్యాటర్లను బెంబేలెత్తించారు. భారీ స్కోర్‌పై కన్నేసిన ఆరెంజ్ ఆర్మీని తక్కువ స్కోర్‌కు పరిమితం చేశారు. మొదటి బంతి నుంచి ఆఖరి బంతి వరకు పరుగుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించిన ముంబై బౌలర్లు తమ వ్యూహంలో విజయం సాధించారు. విల్ జాక్స్ 2 వికెట్లతో సత్తా చాటగా.. సీనియర్ బౌలర్ బుమ్రాతోపాటు బౌల్ట్, కెప్టెన్ హార్దిక్ పాండ్యా తలా ఒక్కో వికెట్ తీశారు. తక్కువ స్కోర్ ఛేదించడానికి బరిలో దిగిన ముంబై ఇండియన్స్ సునాయాసంగా మ్యాచ్‌ను చేజిక్కించుకుంది. 18.1 ఓవర్లకు 4 వికెట్లు కోల్పోయి 166 పరుగులు సాధించి మూడో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. ప్రత్యర్థి బ్యాటర్ల మాదిరిగానే ముంబై బ్యాటర్లు కూడా పరుగులు తీసేందుకు కష్టపడ్డారు. ఏ బ్యాటర్ కూడా భారీ స్కోర్ చేయలేక తడబడి 6 వికెట్లు కోల్పోయింది. రియాన్ రికల్టన్ (31), రోహిత్ శర్మ (26), విల్ జాక్స్ (36), సూర్యకుమార్ యాదవ్ (26) తక్కువ స్కోర్ అయినా కూడా విజయంలో కీలక పాత్ర పోషించారు. కెప్టెన్ హార్దిక్ పాండ్యా 21 పరుగులు చేయగా.. నమన్‌ధీర్ పరుగు చేయకుండానే వెనుదిరగా.. తిలక్ వర్మ 21 పరుగులు చేసి మ్యాచ్‌ను ముగించాడు.



# ఐదు వికెట్ల తేడాతో పంజాబ్ కింగ్స్ గెలుపు

### నెహాల్ వధేరా మెరుపు ఇన్నింగ్స్

ఐపీఎల్ 2025లో వర్షం కారణంగా 14 ఓవర్లకు కుదించిన మ్యాచులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ)పై పంజాబ్ కింగ్స్ మ్యాచు ఐదు వికెట్ల తేడాతో గెలుపొందింది. 96 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ కింగ్స్ 12.1 ఓవర్లలోనే 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. 98 పరుగులు చేసింది. పంజాబ్ విజయంలో నెహాల్ వధేరా (33 నాటౌట్) ఆఖర్లో మెరుపులు మెరిపించి కీలకంగా వ్యవహరించాడు. ఆర్సీబీ బౌలర్లలో జోష్ హేజిల్ వుడ్ 3 వికెట్లు, భువనేశ్వర్ కుమార్ 2 వికెట్లు తీశాడు. కాగా, ఆర్సీబీకి ఇది మూడో ఓటమి. పంజాబ్ కు ఇది ఐదో విజయం.లక్ష్య ఛేదనలో మొదటగా.. భువనేశ్వర్ కుమార్ బౌలింగ్‌లో 2.4 ఓవర్ వద్ద భారీ షాట్ కు యత్నించి టిమ్ డేవిడ్ కు క్యాచ్ ఇచ్చి ఔట్ అయ్యాడు ప్రభిసిమ్రాన్ సింగ్ (9 బంతుల్లో 2 ఫోర్ల సాయంతో 13 పరుగులు). దీంతో 22 పరుగుల వద్ద తొలి వికెట్ కోల్పోయింది పంజాబ్ కింగ్స్. ఆ తర్వాత జోష్ హేజిల్ వుడ్ బౌలింగ్ లో 3.4 ఓవర్ దగ్గర టిమ్ డేవిడ్ కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ కు చేరాడు ప్రియాంశ్ ఆర్య (11 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్ సాయంతో 16 పరుగులు). దీంతో 10 బంతుల తేడాలోనే.. 32 పరుగుల వద్ద రెండో వికెట్ కోల్పోయింది పంజాబ్ కింగ్స్.ఆ తర్వాత మళ్లీ జోష్ హేజిల్ వుడ్ ఏడో ఓవర్ లో ఒక్క బంతి వ్యవధిలో రెండు వికెట్లు తీసి అదరగొట్టాడు. 7.4 ఓవర్ దగ్గర అద్భుతమైన బంతికి శ్రేయస్ అయ్యర్ (7) వికెట్ కీపర్ జితేశ్ శర్మకు క్యాచ్ ఇచ్చి ఔట్ అయ్యాడు. దీంతో 20 బంతుల తేడాతో 52 పరుగుల వద్ద పంజాబ్ కింగ్స్ మూడో వికెట్ కోల్పోయింది. అనంతరం 7.6 ఓవర్ దగ్గర సుయాంశ్ శర్మకు క్యాచ్ ఇచ్చి జోష్ ఇంగ్లిస్(14) వెనుదిరిగాడు. దీంతో 53 పరుగుల వద్ద నాలుగో వికెట్ కోల్పోయిన పంజాబ్. ఐదో వికెట్ గా శశాంక్ సింగ్ (1).. భువనేశ్వర్ బౌలింగ్ లో భారీ షాట్ కు యత్నించి ఔట్ అయ్యాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన నెహాల్ వధేరా దంచి కొట్టాడు. 19 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సుల సాయంతో 33 పరుగులు సాధించాడు. తన జట్టుకు విజయాన్ని అందించాడు.అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన ఆర్సీబీ.. పంజాబ్ బౌలర్లు ధాటికి వరుసగా వికెట్లు కోల్పోయింది. బెంగళూరు జట్టు.. నిర్ణీత 14 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 95 పరుగులు చేసింది. ఆఖర్లో టిమ్ డేవిడ్ (26 బంతుల్లో 50లి: 5 ఫోర్లు, 3 సిక్స్‌లు) హాఫ్ సెంచరీతో చెలరేగడంతో ఈ మాత్రం స్కోరు చేసింది. కెప్టెన్ రజత్ పటీదార్ (23) ఫర్వాలేదనిపించాడు. మిగతావారు విఫలమయ్యారు. మొదటి ఓవర్ నాలుగో బంతికే అర్షదీప్ బౌలింగ్‌లో ఫిల్ సాల్ట్ (4) క్యాచ్ ఔటవ్వగా... మరో ఓపెనర్ కోహ్లి (1) కూడా అర్షదీప్ బౌలింగ్‌లోనే పెవిలియన్ చేరాడు. ఆ వెంటనే బార్ట్‌లెట్ బౌలింగ్‌లో లివింగ్ స్టోన్ (4) వెనుదిరిగాడు. ఆరో ఓవర్ ఆఖరి బంతికి జితేశ్ శర్మ (2), ఏడో ఓవర్ తొలి బంతికి కృనాల్ పాండ్య (1) పెవిలియన్ చేరాడు. దీంతో 7 ఓవర్లు పూర్తవ్వకముందే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో వెళ్లింది ఆర్సీబీ. ఆ తర్వాతి ఓవర్లో కెప్టెన్ రజత్ పటీదార్ (23) చాహల్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. 9వ ఓవర్లో భాండగే ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. అప్పుడు క్రీజులోకి వచ్చిన టిమ్ డేవిడ్ కాసేపు దూకుడుగా ఆడి అర్ధ శతకం బాదాడు. మరోవైపు 12వ ఓవర్లో హర్‌ప్రీత్ వరుస బంతుల్లో భువనేశ్వర్, యశ్ దయాల్ ఔట్ అయినా కూడా డేవిడ్ ముందుకు సాగాడు. ఈ క్రమంలోనే 13 ఓవర్లో రెండు ఫోర్లు, ఆఖరి ఓవర్లో చివరి మూడు బంతుల్లో మూడు సిక్సులు బాది.. జట్టుకు కాస్త ఊరటకలిగించాడు. పంజాబ్ బౌలర్లలో అర్షదీప్ సింగ్ 2, యాన్సెన్ 2, చాహల్ 2, హర్‌ప్రీత్ బ్రార్ 2, బార్ట్‌లెట్ ఒక వికెట్ దక్కించుకున్నారు.

# చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి డివాల్డ్ బ్రెవిస్


### గాయం కారణంగా టోర్నీకి దూరమైన గుర్జప్‌నీత్

చెన్నై సూపర్ కింగ్స్ అభిమానులకు అదిరే న్యూస్. గాయం కారణంగా టోర్నీకి దూరమైన పేసర్ గుర్జప్‌నీత్ సింగ్‌కు రిప్లేస్‌మెంట్ ప్రకటించింది. అతడి స్థానాన్ని సౌతాఫ్రికా 21 ఏళ్ల యంగ్ బ్యాటర్ డివాల్డ్ బ్రెవిస్ భర్తీ చేయనున్నట్లు వెల్లడించింది. బ్రెవిస్‌ను చెన్నై రూ.2.2 కోట్ల ధరకు తీసుకుంది. దీంతో ప్రస్తుత సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లకు బ్రెవిస్ చెన్నై జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. 81 టీ20లు ఆడిన బ్రెవిస్ 1787 పరుగులు చేశాడు. ఇందులో 162 స్కోర్ అత్యధికం. ఇక 2022లో ఐపీఎల్ లో అడుగుపెట్టిన బ్రెవిస్ మూడు సీజన్లలో ముంబయి ఇండియన్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఐపీఎల్‌లో మొత్తం 10మ్యాచ్‌ఆడిన ఈ యంగ్ డైనమిక్ 230 పరుగులు చేశాడు. టీ 20ల్లో దూకుడుగా ఆడడం బ్రెవిస్ స్పెషాలిటీ. క్రీజులో ఉన్నంతసేపు ధనాధన్ షాట్లతో అలరిస్తుంటాడు. దీంతో ఈ చిచ్చర పిడుగు బ్రెవిస్‌కు 'బేబీ ఏబీడీ' అనే పేరు వచ్చింది.బ్రెవిస్ రాకతో చెన్నై జట్టు బ్యాటింగ్ బలం పెరగనుంది. ఆటు ఫ్యాన్స్ కూడా హ్యాపీగా ఫీలవుతున్నారు. ఇకపై ఆడనున్న మ్యాచ్‌ల్లో అద్భుతంగా రాణించాలని ఆశిస్తున్నారు. అయితే గతేడాది జరిగిన మెగా వేలంలో డివాల్డ్ బ్రెవిస్‌ను ఏ ఫ్రాంఛైజ్ కూడా కొనుగోలు చేయలేదు. దీంతో ఈ యంగ్ స్టార్ అన్ సోల్డ్‌గా మిగిలిపోయాడు. తాజాగా గుర్జప్‌నీత్ సింగ్ గాయంతో దూరం కాగా, బ్రెవిస్‌కు మళ్లీ ఐపీఎల్ ఆడే ఛాన్స్ దక్కింది. అయితే రిప్లేస్‌మెంట్‌లో బ్రెవిస్‌ను తీసుకోవాలన్నది ధోనీ ఆలోచన అని తెలుస్తోంది! కాగా, చెన్నై తమ తదుపరి మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్‌ను ఢీ కొట్టనుంది. ఆదివారం (ఏప్రిల్ 20) వాంఖడే స్టేడియం వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. ప్రస్తుత ఐపీఎల్‌లో చెన్నై పేలవ ప్రదర్శన కొనసాగిస్తోంది. ఇప్పటివరకు 7 మ్యాచ్‌లు ఆడగా, అందులో సీఎస్కే రెండే విజయాలు నమోదు చేసింది. ఫలితంగా 4 పాయింట్లతో పట్టికలో అట్టడుగు (10వ స్థానం)లో ఉంది. ఈ సీజన్‌లో చెన్నై ఇప్పటికే సగం మ్యాచ్‌లు ఆడేసింది. ఇక ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించాలంటే ఇకపై ఆడనున్న ఏడు మ్యాచ్‌ల్లో కనీసం ఆరింట్లో నెగ్గాల్సిందే!



## చాహల్ నువ్వంటే చాలా ఇష్టం!

### పంజాబ్ కింగ్స్ ఓనర్ ప్రీతి జింటా



ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్ మంచి ప్రదర్శన చేస్తూ ముందుకెళ్తోంది. ఇటీవలే కోల్‌కతా నైట్‌రైడర్స్‌పై అత్యంత స్వల్ప స్కోరును (112) కాపాడుకుని అదిరే విజయాన్ని సాధించింది. ఈ మ్యాచ్‌లో చాహల్ 4/28 దెబ్బకు కేకేఆర్ 95 పరుగులకే చాపచుట్టేసింది. దీంతో చాహల్ పై పంజాబ్ కింగ్స్ ఓనర్ ప్రీతి జింటా ప్రశంసల వర్షం కురిపించింది. ఈ క్రమంలోనే 2009లో తామిద్దరు కలిసి దిగిన ఫొటోను కూడా షేర్ చేసింది. ప్రస్తుతం ఆ పిక్ వైరల్ గా మారింది. అలాగే ఇప్పుడు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో కలిసి పంజాబ్ మ్యాచ్ ఆడుతోన్న సందర్భంగా చాహల్ తో కలిసి చేసిన చిట్ చాట్ వీడియోను విడుదల చేసింది. ఈ వీడియో కూడా ఫ్యాన్స్ ను ఆకట్టుకుంటోంది."ఎలా మొదలైంది ఇప్పుడు ఎలా సాగుతోంది. అప్పుట్లో 2009లో కింగ్స్ కప్ సందర్భంగా చాహల్ ను కలిశాను. అప్పుడు నేను క్రికెట్ కు కొత్త. అతనేమో అండర్ 19 క్రికెటర్. ఇన్నేళ్ల ప్రయాణంలో అతడు అద్భుతమైన క్రికెటర్ గా ఎదిగాడు. అతడి పోటీతత్వం నాకు నచ్చుతుంది. అందుకే అతడు నా జట్టులో ఉండాలని అనుకుంటాను. నేను చాహల్ కు బిగ్ ఫ్యాన్. ఎందుకంటే గత మ్యాచులోని అతడి ప్రదర్శనే ఇందుకు కారణం. ఎన్నో ఏళ్లుగా అతడు ఇలానే రాణిస్తున్నాడు." అని క్యాప్షన్ కూడా రాసుకొచ్చింది ప్రీతి జింటా.

## ఐపీఎల్ గ్రౌండ్‌లో 'కెమెరా డాగ్'



ఈసారి ఐపీఎల్‌మాచ్‌ల్లో విభిన్నమైన %a% ఆసక్తికరమైన విషయం కనిపించింది. మ్యాచ్ సమయంలో మైదానంలో ఉన్న ఆటగాళ్లే కాదు, ఒక అందమైన రోబోటిక్ కుక్క కూడా క్రికెట్ ప్రేమికుల దృష్టిని ఆకర్షిస్తోంది. అది సాధారణ శునకం కాదు, సాంకేతికత %a% కెమెరాతో కూడిన ప్రత్యేకమైన రోబోటిక్ డాగ్. ఈ రోబోటిక్ డాగ్ పరిగెత్తగలదు, దూకగలదు %a% దాని పాదాలతో హార్ట్ ఎమోజీ ని కూడా సృష్టించగలదు.రోబోటిక్ కెమెరా డాగ్‌కు సంబంధించిన వీడియోను %a% ఖాతాలో (గతంలో ట్విట్టర్) షేర్ చేశారు. ఈ వీడియోలో, ప్రముఖ కామెంటేటర్ డానీ మోరిసన్ ఈ కొత్త కెమెరా కుక్కను పరిచయం చేశారు. అక్కడ ఉన్న వాళ్లు కెమెరా కుక్కతో కలిసి సరదాగా గడిపారు, దానితో పాటు పరుగెత్తారు. ఆ కుక్క తన పాదాలతో 'హార్ట్ ఎమోజిని సృష్టించగలదని కూడా ప్రూవ్ చేశారు.ఈ రోబోట్ శునకానికి గోధుమ రంగు చర్మం లాంటి పూతను అతికించారు. దాని ముఖం స్థానంలో ఒక కెమెరాను ఫిక్స్ చేశారు. గోప్రో లాంటి యాక్షన్ కెమెరా లాగా ఈ కెమెరా పని చేస్తుంది. ఐపీఎల్ మ్యాచ్ జరుగుతున్నప్పుడు మైదానంలోని అన్ని మూలలకు తిరుగుతూ, 'పెట్ విజన్' అందించడం దీని పని. అంటే, ప్రేక్షకులు ఇప్పటి వరకు చూడని కోణాల నుంచి మ్యాచ్‌ను చూపిస్తుంది. ఢిల్లీ క్యాపిటల్స్ %a% ముంబై ఇండియన్స్ మధ్య మ్యాచ్‌కు ముందు, ఆటగాళ్ల సమీపంలోకి ఈ కుక్క వెళ్లింది. దీనిని చూసి చూసిన తర్వాత ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా సంతోషంగా కనిపించగా, ఢిల్లీ క్యాపిటల్స్ ఆటగాడు అక్షర్ పటేల్ కాస్త అయోమయానికి గురయ్యాడు. ఈ రోబో కుక్క అకస్మాత్తుగా తన వెనుక కాళ్లపై నిలబడినప్పుడు %vi% బౌలర్ రీస్ టోప్లీ షాక్ అయ్యాడు.ఈ అద్భుతమైన రోబోటిక్ డాగ్ %ar a జాక్% మధ్య జరిగిన మ్యాచ్‌లో కూడా మైదానంలో కనిపించింది. ఇది మహేంద్ర సింగ్ ధోని వైపు వెళ్ళినప్పుడు, అతను సరదాగా దాన్ని ఎత్తి కింద పెట్టాడు. ఈ దృశ్యాన్ని చూసిన అభిమానులు విరగబడి నవ్వారు. ఈ కొత్త రోబో శునకానికి మంచి పేరు సూచించమని ఐపీఎల్ అభిమానులకు విజ్ఞప్తి చేసింది. దీంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. సోషల్ మీడియా ప్రజలు దీనికి నవ్వు తెప్పించే %a% అందమైన పేర్లను సూచిస్తున్నారు. ఈ రోబోటిక్ డాగ్ కేవలం వినోదం కోసం మాత్రమే కాదు, ఇది క్రీడా ప్రసార ప్రపంచంలో మరో పెద్ద మార్పు. కెమెరా, గ్రాఫిక్స్, బాల్ ట్రాకింగ్ %a% వీడియో నాణ్యత మెరుగుపడుతున్న కొద్దీ క్రికెట్ %a% ఇతర క్రీడలను చూసే విధానం మారుతుంది %a% ఆనందం రెట్టింపు అవుతోంది.

## గ్లెన్ ఫిలిప్స్ స్థానంలో దాసున్ షనక

### గుజరాత్ టీంలో కీలక మార్పు

గుజరాత్ టైటాన్స్ తన స్క్వాడ్ లో ఒక మార్పు చేసింది. గాయపడిన ఆల్ రౌండర్ గ్లెన్ ఫిలిప్స్ స్థానంలో మరో ఆటగాడిని తీసుకుంది. సన్ రైజర్స్ హైదరాబాద్ తో జరిగిన మ్యాచ్ లో ఫిలిప్స్ గాయపడ్డాడు. ప్రసిద్ధ్ కృష్ణ బౌలింగ్ చేస్తున్నప్పుడు ఇషాన్ కిషన్ పరుగు కోసం ప్రయత్నించగా, రనౌట్ చేసే క్రమంలో తొడ కండరాలగాయానికి ఫిలిప్స్ గురయ్యాడు. దీంతో వెంటనే అతడిని డ్రెస్సింగ్ రూంకి తరలించి, చికిత్స అందించారు. ఆ తర్వాత గాయం తీవ్రత తెలియడంతో మెరుగైన చికిత్స కోసం తనని న్యూజిలాండ్ పంపించారు. ఈ సీజన్ లో గుజరాత్ తరఫున ఆడుతున్న ఫిలిప్స్ కు తుదిజట్టులో ఆడే అవకాశం రాలేదు. సన్ పై మాత్రం ఫీల్డింగ్ చేసి, అన్ లక్కీగా గాయపడ్డాడు. అతని స్థానంలో శ్రీలంకకు చెందిన మాజీ కెప్టెన్ దాసున్ షనకను గుజరాత్ టీమ్ తీసుకుంది. దీనికి ఐపీఎల్ మేనేజ్మెంట్ కూడా ఆమోదం తెలిపింది.



ఐపీఎల్లో ఇప్పటివరకు మూడు జట్ల తరఫున ఫిలిప్స్ ప్రాతినిధ్యం వహించాడు. గతంలో రాజస్థాన్ రాయల్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ తరఫున ఆడినా, తుది జట్టులో ఎక్కువ అవకాశాలు రాలేదు. తుదిజట్టులో చాన్స్ దొరకలేదు. గత చాంపియన్స్ ట్రోఫీలో ఫీల్డర్ గా అందరి దృష్టిని ఫిలిప్స్ ఆకర్షించిన సంగతి తెలిసిందే. ఇక సబ్ స్టిట్యూట్ ఫీల్డర్ గా గాయపడటంతో ఈ సీజన్ లో ఫిలిప్స్ ఇప్పటివరకు కేవలం 8 మ్యాచ్ లే ఆడాడు. ఇక గతేడాది మెగావేలంలో తనను గుజరాత్ రూ.2 కోట్లకు కొనుగోలు చేసింది. ఇప్పటివరకు ఆరు మ్యాచ్ లు ఆడినప్పటికీ, ఫిలిప్స్ కు ప్రస్థానం ముగిసినట్టయ్యింది. మరోవైపు షనకతో రూ. 75 లక్షలకు జీటీ ఒప్పందం చేసుకుంది. లంక ఆల్ రౌండర్ షనకకు ఆల్ రౌండర్ గా మంచి గుర్తింపు ఉంది. జాతీయ జట్టు తరఫున 102 టీ20 మ్యాచ్ ల్లో 5 అర్ధ సెంచరీలు చేయగా, 33 వికెట్లు తీశాడు. అలాగే 71 వన్డేలు, 6 టెస్టులు ఆడాడు. ఇక టీ20 ఫార్మాట్ లో జరిగిన ఆసియా కప్ 2022ను లంక గెలవడంతో సారథిగా షనక కీలకపాత్ర పోషించాడు. ఇక 2023లోనూ రీప్లేస్ మెంట్ గా షనక.. గుజరాత్ తరఫున ఆడాడు. ఆ సీజన్ లో కేన్ విలియమ్సన్ గాయపడటంతో అతని స్థానంలో షనకను తీసుకున్నారు. ఈ సీజన్ లో గుజరాత్ అద్భుత ప్రదర్శన చేస్తోంది. ఇప్పటివరకు ఆడిన ఆరు మ్యాచ్ ల్లో నాలింగింటిలో గెలుపొంది, రెండింటిలో ఓడిపోయింది. దీంతో 8 పాయింట్లతో పాయింట్ల పట్టికలో నెం. 2 పొజిషన్ లో ఉంది. 2022 లో చాంపియన్ గా నిలిచిన గుజరాత్.., తర్వాత ఏడాది రన్నరప్ తో సరిపెట్టుకుంది. ఇక తర్వాతి మ్యాచ్ ను శనివారం అహ్మదాబాద్ లో టేబుల్ టాపర్ ఢిల్లీ క్యాపిటల్స్ తో గుజరాత్ ఆడనుంది.

## సమంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ మీద నిర్మించిన చిత్రం 'శుభం'.. మే 9, 2025న గ్రాండ్‌గా విడుదల

ప్రముఖ నటి సమంత నిర్మాతగా మారిన సంగతి తెలిసిందే. సమంత సొంత ప్రొడక్షన్ కంపెనీ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ మీద శుభం అనే సినిమాను నిర్మించారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన విడుదల తేదీని ప్రకటించారు. శుభం చిత్రాన్ని మే 9న శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేయబోతోన్నట్టుగా ప్రకటించారు. ఆల్రెడీ శుభం టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. సెన్సిబుల్, హ్యూమర్‌తో శుభం చిత్రం అందరినీ పాత కాలానికి తీసుకు వెళ్లేలా ఉంది. ఫ్యామిలీ మొత్తం కలిసి చూడదగ్గ చిత్రంగా 'శుభం'ను మేకర్లు రూపొందించినట్టుగా కనిపిస్తోంది. ఈ



చిత్రానికి యువ ప్రతిభావంతులంతా కలిసి పని చేశారు. వివేక్ సాగర్ ఆకర్షణీయమైన నేపథ్య సంగీతం, క్లింటన్ సెరెజో అందించిన మెలోడీ పాటలు ఈ చిత్రానికి హైలెట్ కాబోతోన్నాయి. ఆకర్షణీయమైన కథ చెప్పడంలో 'శుభం' సినిమాతో నిర్మాణంలోకి అడుగు పెట్టిన సమంత నిబద్దత అందరికీ అర్థం అవుతోంది. 'ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్‌తో వినోదాన్ని అందించే చిత్రాలను రూపొందించడమే తన లక్ష్యం. 'శుభం' ఆ కోవలోకి చెందే చిత్రం అవుతుంది. 'శుభం' కోసం తన టీం ఎంతో కష్టపడింది. ఈ ప్రత్యేకమైన కథను అందరితో పంచుకోవడానికి మేము సంతోషిస్తున్నాము' అని సమంత అన్నారు.మే 9న ప్రపంచవ్యాప్తంగా 'శుభం' విడుదలకు సిద్ధమవుతోంది. ఇది ప్రేక్షకులను పూర్తిగా సంతృప్తి పరిచే చిత్రం అవుతుందని మేకర్లు చెబుతున్నారు. ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్ నుంచి మరిన్ని ఎంటర్టైన్మెంట్ చిత్రాలు రానున్నాయని, ఇలానే వినోదాన్ని అందిస్తామని మేకర్లు చెబుతున్నారు.



## మధురం సినిమా రివ్యూ:
## చూడదగిన నాస్టాల్జిక్ లవ్ ఎంటర్‌టైనర్

★ సినిమా★ మధురం
విడుదల తేదీ★ 18-04-2025

స్కూల్ లవ్ స్టోరీలకు ఎప్పటికీ ఒక ప్రత్యేక స్థానం ఉంటుంది. అవి మన హృదయాల్లో మధురమైన జ్ఞాపకాలను గుర్తు చేస్తాయి. గోదావరి పరిసరాల్లో 90ల నేపథ్యంలో రూపొందిన మధురం సినిమా, యువ హృదయాల ప్రేమ ప్రయాణాన్ని, వారు ఎదుర్కొనే భావోద్వేగ సవాళ్లను అందమైన రీతిలో చిత్రీకరించింది. ఈ చిత్రం ఈ రోజు (18-04-2025) గ్రాండ్‌గా విడుదలైంది. కొత్త తారాగణం, సాంకేతిక బృందంతో రూపొందిన ఈ నాస్టాల్జిక్ లవ్ ఎంటర్‌టైనర్ గురించి వివరంగా తెలుసుకుందాం.

కథ:
రామ్ (ఉదయ్ రాజ్) మరియు మధు (వైష్ణవీ సింగ్) ఒక రొమాంటిక్ కామెడీ సన్నివేశంలో కలుస్తారు. వారి అమాయకమైన హృదయాలు తక్షణమే ఒకరినొకరు ఆకర్షిస్తాయి. 10వ తరగతి అమ్మాయి, 9వ తరగతి అబ్బాయితో ప్రేమలో పడటం వల్ల ఈ యువ జంట అనేక సంఘర్షణలను ఎదుర్కొంటారు. వారి నాస్టాల్జిక్ ప్రేమ కథ ఏమవుతుంది? తల్లిదండ్రులు, సమాజం నుంచి వారు ఎదుర్కొనే సవాళ్లు ఏమిటి? వాటిని ఎలా అధిగమించి, తమ ప్రేమను గెలిపిస్తారనేది సినిమా ముఖ్య కథాంశం. ఈ ప్రశ్నలకు సమాధానం తెలుసుకోవాలంటే సినిమా చూడాల్సిందే!

నటీనటుల ప్రదర్శన:
డెబ్యూ హీరో ఉదయ్ రాజ్ హృదయస్పర్శిగా నటించాడు. గతంలో ఆచార్య, ఆర్ఆర్ఆర్ వంటి చిత్రాల్లో చిన్న పాత్రల్లో కనిపించిన అతను, ఈ సినిమాలో భావోద్వేగ సన్నివేశాల్లో తన నటనా నైపుణ్యాన్ని చాటాడు. వైష్ణవీ సింగ్‌తో అతని కెమిస్ట్రీ అద్భుతంగా ఉంది. వైష్ణవీ సింగ్ తన అందమైన రూపంతో, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ 90ల నాస్టాల్జిక్ లవ్ స్టోరీకి ఆమె ఆత్మగా నిలిచింది. ఆమె సూక్ష్మమైన హావభావాలు, భావోద్వేగ లోతు సినిమాకు గొప్ప విలువను జోడించాయి.
బస్ స్టాప్ కోటేశ్వర రావు, కిట్టయ్య, ఎఫ్ఎం బాబాయ్, దివ్య శ్రీ లాంటి నటులు మంచి పాత్రల్లో కనిపించి, తమ నటనతో ఆకట్టుకున్నారు.

విశ్లేషణ:
మధురం యువ ప్రేమకు నాస్టాల్జిక్ ఒడె, మొదటి భావోద్వేగాల సున్నితత్వాన్ని, గోదావరి ప్రాంతం యొక్క శాశ్వత సౌందర్యాన్ని అందంగా ఆవిష్కరిస్తుంది. గోదావరి దాదాపు ఒక పాత్రలా కనిపిస్తూ, సినిమా యొక్క సహజ ఆకర్షణను, దృశ్య సౌందర్యాన్ని మరింత ఉన్నతంగా నిలిపింది.

కొత్త తారాగణం, సాంకేతిక బృందం ఇంత అందమైన కాన్సెప్ట్‌ను ఎంచుకొని, హృదయపూర్వకంగా అందించినందుకు ప్రశంసలు అర్హిస్తారు. కథ సరళంగా ఉన్నప్పటికీ, 90ల తరం ప్రేక్షకులతో సమర్థవంతంగా కనెక్ట్ అవుతుంది. కొన్ని రిపీటెడ్ సన్నివేశాలు, రెండు భాగాల్లో కొంత లాగ్ ఉన్నప్పటికీ, దర్శకుడు రాజేష్ చికిలే అందించాల నుకున్న అనుభవాన్ని ఇవి దెబ్బతీయ లేదు.
కథలో కొన్ని భాగాలు ప్రత్యేకంగా బలంగా ఉన్నాయి, ప్రధాన పాత్రల భావోద్వేగ సందిగ్ధతను ప్రేక్షకులు అనుభవించేలా చేస్తాయి. వెంకీ వీణ సంగీతం మాయాజాల క్షణాలను మరింత ఆకర్షణీయంగా మార్చింది. స్క్రీన్‌పై రెండు పాటలు మాత్రమే ఆకట్టుకున్నాయి.

నందమూరి తారక రామారావు ఎడిటింగ్ మరింత కస్టాగా ఉండి ఉంటే, కొన్ని రిపీటెడ్ సన్నివేశాలను కత్తిరించి సినిమా పేసింగ్‌ను మెరుగు పరచి ఉండేది. అయినప్పటికీ, సినిమా యొక్క భావోద్వేగ సారాంశాన్ని అతను కాపాడాడు. మనోహర్ కొల్లి సినిమాటోగ్రఫీ గోదావరిని అద్భుతంగా చూపించి, సినిమా యొక్క దృశ్య సంపదను జోడించింది. నిర్మాణ విలువలు డీసెంట్‌గా ఉన్నాయి, మరియు నిర్మాత ఎం. బంగ్రరాజు తన బృందంపై నమ్మకం ఉంచి, దృశ్యాల కోసం ఉదారంగా పెట్టుబడి పెట్టాడు.
మొత్తంగా:
మధురం ఒక ఉత్సాహవంతమైన యువ బృందం చేసిన ప్రశంసనీయ ప్రయత్నం. వారి కృషి, నిజాయితీ, మరియు నాస్టాల్జిక్ లవ్ ఎంటర్‌టైనర్‌ను అందించడంలో విజయం కోసం ఈ సినిమా చూడద గినది. 90ల ప్రేమ కథలను ఇష్టపడే వారికి, గోదావరి సౌందర్యాన్ని ఆస్వాదించాలనుకునే వారికి ఈ చిత్రం ఒక మంచి ఎంటర్‌టైనర్‌గా నిలుస్తుంది.

రేటింగ్ - 3 /5
(మధురం చూసిన తర్వాత మీ అభిప్రాయాలను #Madhuram హ్యాష్‌ట్యాగ్‌తో సోషల్ మీడియాలో షేర్ చేయండి!)

ఈ రివ్యూ సినిమా యొక్క నాస్టాల్జిక్ ఆకర్షణ, తారాగణం ప్రదర్శన, సాంకేతిక అంశాలను హైలైట్ చేస్తూ, ప్రేక్షకులను ఆకర్షించేలా రాయబడింది.

RATING:3.5/5



## దూరదర్శని నుంచి 'అపనా తనామనా' లిరికల్ వీడియో విడుదల చేసిన బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్

సువిక్షిత్ బొజ్జ, గీతిక రతన్ జంటగా నటిస్తున్న చిత్రం 'దూరదర్శని'. కలిపింది ఇద్దరిని అనేది ఉపశీర్షిక. కార్తికేయ కొమ్మి దర్శకుడు. వారాహ మూవీ మేకర్స్ పతాకంపై బి.సాయి ప్రతాప్ రెడ్డి, జయ శంకర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపుకుంటోంది. 1990వ నేపథ్యంలో అందరి హృదయాలను హత్తుకునే ప్రేమకథగా ఈ చిత్రం రూపొందుతుంది. ఇటీవల విడుదలైన ఈ చిత్రం టైటిల్ టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. దీంతో పాటు నానీడ వెళుతుందా అనే లిరికల్ వీడియో సాంగ్‌కు కూడా అనూహ్యమైన ప్రశంసలు లభించాయి.

తాజాగా ఈ చిత్రం నుంచి అనే లిరికల్ వీడియోను పాన్ ఇండియా దర్శకుడు పుష్ప, పుష్ప-2 చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా అందరి ప్రశంసలు అందుకున్న బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్ విడుదల చేశారు. సింధుజ, శ్రీనివాసన్ ఆలపించిన ఈ బ్యూటిఫుల్‌సాంగ్‌కు సురేష్ బనిశెట్టి సాహిత్యం అందించారు. ఆనంద్ గుర్రాన బాణీలు సమకూర్చారు. ఈ సందర్భంగా దర్శకుడు సుకుమార్ మాట్లాడుతూ " ఈ సినిమా హీరో సువిక్షిత్ నా రూపం వచ్చేటట్లు వరిపొలంలో ఫామింగ్ చేశాడు. నాకు అప్పట్నుంచి పరిచయం ఉంది. తనకి సినిమా అంటే పాషన్. సాంగ్ చాలా బాగుంది. ఈ సినిమా పెద్ద సక్సెస్ కావాలి. ఈ సినిమా అందరికి మంచి విజయం అందించాలి' అన్నారు. హీరో సువిక్షిత్ మాట్లాడుతూ
" నా అభిమాన దర్శకుడు, నాకు ఎంతో ఇష్టమైన వ్యక్తి సుకుమార్ చేతుల మీదుగా మా సాంగ్ ఆవిష్కరణ జరగడం ఎంతో సంతోషంగా, గర్వంగా ఉంది. ఈ సినిమా అందరిని 90వ దశకంలోకి తీసుకెళ్లి మీ జ్ఞాపకాల్ని గుర్తుకు తెస్తుంది. అందరికి వాళ్ల వాళ్ల ప్రేమకథలు కూడా గుర్తుకు వస్తాయి. తాజాగా విడుదలైన ఈ లిరికల్ వీడియో అందరి హృదయాలకు హత్తుకుంటుంది.1990వ నేపథ్యంలో అందరికి కనెక్ట్ అయ్యే కథ ఇది. బ్యాక్‌డ్రాప్‌కు తగ్గ నటీనటులతో, లోకేషన్స్‌తో ఎంతో సహజంగా తెరకెక్కించిన సినిమా ఇది. ఈ సినిమా కోసం ఎంతో రీసెర్చ్ చేసి దర్శకుడు చిత్రాన్ని రూపొందించాడు. తప్పకుండా చిత్రాన్ని అందరూ ఎంతో బాగా ఎంజాయ్ చేస్తారు.

## అల్లు అరవింద్ ప్రజెంట్స్, శ్రీ విష్ణు, కార్తీక్ రాజు, గీతా ఆర్ట్స్, కళ్యా ఫిల్మ్స్ '#సింగిల్' నుంచి ది ఫ్రస్టేషన్ యాంథమ్- సిర్రాకైంది సింగిల్ బతుకు సాంగ్ రిలీజ్

కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీ విష్ణు ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్ లో హోల్సమ్ ఎంటర్‌టైనర్ #సింగిల్‌తో అలరించబోతున్నారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్స్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు.

ఈ చిత్రానికి విశాల్ చంద్ర శేఖర్ సంగీత దర్శకుడు. ఫస్ట్ సింగిల్ ఒక సోల్ ఫుల్ రొమాంటిక్ మెలోడీ. సెకండ్ సింగిల్ గ్రూవ్ టు ది ఫ్రస్ట్రేషన్ యాంథమ్ సిర్రకైంది సింగిల్ బతుకు కొద్దిసేపటి క్రితం విడుదలైంది. "ఫ్రస్ట్రేషన్ యాంథెమ్"గా ఈ పాట, ఒంటరి జీవితాన్ని ఒక వేడుకలా చూపిస్తుంది.
పాటలో సరదా సాహిత్యం, ఆకట్టుకునే మాస్ అప్పీల్ ఉన్నాయి. రాహుల్ సిప్లిగంజ్ వోకల్స్, రామజోగయ్య శాస్త్రి చమత్కారమైన సాహిత్యంతో ఈ సాంగ్ అలరిస్తోంది. శ్రీ విష్ణు, వెన్నెల కిషోర్‌తో కలిసి ఒంటరితనం ని హ్యూమర్ తో జోడిస్తూ చెప్పడం హిలేరియస్ గా వుంది.



## గుడి కావాలంటున్న ఊర్వశి రౌతేలా

వెండితెరపై హీట్ పుట్టించే ఊర్వశి రౌలేతా... ఆఫ్ స్క్రీన్ లో తన నోటి దురదతో వివాదాలు కోరి తెచ్చుకుంటుంది. మొన్నామధ్య తాను నటించిన సినిమా వందకోట్లు రాబట్టింది, కియార నటించిన సినిమా ఫ్లాప్ అయిందని కామెంట్స్ చేసింది. రోజు రోజుకి ఈ బ్యూటీకి పైత్యం పెరిగిపోతుందనే చెప్పాలి. తాజాగా మరోసారి అతిగా అనిపించే కామెంట్స్ చేసింది ఊర్వశి. ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూ లో మాట్లాడుతూ' నార్త్ ఇండియాలో నా పేరు మీద ఒక గుడి ఉంది. బద్రీనాథ్ టెంపుల్ పక్కన ఉన్నఊర్వశి టెంపుల్ నా కోసం కట్టారు. అలాగే టాలీవుడ్ లో చిరు సీనియాతో ఎంట్రీ ఇచ్చి బ్యాక్ టు బ్యాక్ స్టార్ హీరోల సినిమాలతో నాకు ఫ్యాన్స్ వచ్చారు. నార్త్ లో లాగే నాకు సౌత్ లో కూడా నా ఫ్యాన్స్ గుడికట్టాలని కోరుతున్నాను' అని చెప్తోంది. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. పైత్యం ఎక్కువైతే ఇంతే ఇలానే మాట్లాడుతారని బాలీవుడ్ బ్యూటీపై నెటిజన్స్ ట్రోలింగ్ చేస్తున్నారు.



## కన్నప్ప అద్భుతంగా ఉంటుంది
### నటుడు మంచు మనోజ్ వెల్లడి

మంచు విష్ణు కీలక పాత్రలో ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'కన్నప్ప' ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్ర ప్రచారంలో భాగంగా మంచు విష్ణు పలు విషయాలపై మాట్లాడారు. ముఖ్యంగా దక్షిణాది చిత్రాలను హిందీ ప్రేక్షకులకు మరింత చేరువ చేయాలన్నారు. అన్ని వర్గాలు, భాషల వారు చూసేలా మనం సినిమా తీస్తున్నప్పుడు హిందీ ప్రేక్షకుల వద్దకు కూడా వెళ్లి మన సినిమాను ప్రచారం చేసుకోవాలని అన్నారు. అందుకే 'కన్నప్ప' నా గత చిత్రాల మార్కెట్‌కన్నా మించిపోవడమే కాదు, భారీ బడ్జెట్‌తో రూపొందించాం. ఈ సినిమాను ఎక్కువ మంది ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్లాలన్నది మా ఆలోచన. మా 'కన్నప్ప' ప్రేక్షకులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తుంది. ఎన్నో అద్భుతమైన కథలు ఇంకా ఉన్నాయి. అవి కార్యరూపం దాల్చే విషయమై బాలీవుడ్ స్టార్స్‌తో ఇప్పటికే చర్చలు కొనసాగిస్తున్నాం అని మంచు విష్ణు అన్నారు. ప్రజలెప్పుడూ వీళ్లు దక్షిణాది, వాళ్లు ఉత్తరాది నటులు అని చూడరు. అందరూ మన నటులే అనుకుంటారు. దర్శక-నిర్మాతలు మూలాలకు వెళ్లి కథా రచనపై దృష్టిపెట్టాలి. అప్పుడే అందులోని భావోద్వేగాలను కథలోకి తీసుకురాగలరు. ప్రస్తుతం దక్షిణాది చిత్రాలు ఇదే పంథాను అనుసరిస్తున్నాయి. అదే సమయంలో విజయాల రేటు మాత్రం అన్ని ఇండస్ట్రీల్లోనూ ఒకేలా ఉంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ ఇండస్ట్రీలను బాలీవుడ్‌కు వ్యతిరేకంగా చూపించడం సరైనది కాదని నా అభిప్రాయం అని అన్నారు.





## విజయవాడలో కీర్తి సురేశ్
# సందడి

విజయవాడలో టాలీవుడ్ మహానటి కీర్తి సురేశ్ సందడి చేశారు. నగరంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఓ షాపింగ్ మాల్ ఓపెనింగ్‌కు వచ్చారు. ఈ సందర్భంగా కీర్తి సురేశ్‌ను చూసేందుకు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. నటితో సెల్ఫీలు, ఫొటోలు దిగేందుకు ఎగబడ్డారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. నేను శైలజా' అనే మూవీతో తెలుగు ప్రేక్షకులని పలకరించింది కీర్తి సురేశ్. ఆ తర్వాత 'మహానటి'తో ప్రేక్షకులకు మరింత దగ్గరైంది. ఈ సినిమాతో జాతీయ ఉత్తమనటిగా అవతరించింది. ఆ తర్వాత తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో వరుస పెట్టి సినిమాలు చేస్తోంది. ప్రస్తుతం కీర్తి ఓ క్రేజీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. కీర్తి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా వెబ్ సిరీస్‌లో బాలీవుడ్ నటి రాధికా ఆప్టే కీలక పాత్రలో నటించబోతుంది.



## 'థగ్ లైఫ్' ఫస్ట్ సింగిల్ 'జింగుచా'ను రిలీజ్ చేసిన కమల్ హాసన్, మణిరత్నం, ఎ.ఆర్. రెహమాన్,శింబు, త్రిష

కమల్ హాసన్ నటించిన థగ్ లైఫ్ నుంచి మొదటి సింగిల్ 'జింగుచా'ను గ్రాండ్‌గా రిలీజ్ చేశారు. లెజెండరీ దర్శకుడు మణిరత్నం తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో కమల్ హాసన్, శింబు, త్రిష వంటి వారు ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు. ఫస్ట్ సింగిల్ లాంచ్ కోసం నిర్వహించిన ఈవెంట్‌తో దేశం మొత్తం థగ్ లైఫ్ వైపు చూసింది. ఈ వేడుకల్లో కమల్ హాసన్, మణిరత్నం, ఎ.ఆర్. రెహమాన్ సందడి చేశారు. రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, ఆర్. మహేంద్రన్, మద్రాస్ టాకీస్, శివ అనంత్ నిర్మించిన థగ్ లైఫ్ ప్రస్తుతం అందరి అంచనాలను అమాంతం పెంచేసింది. పెళ్లి వేడుకల్లో మార్మోగిపోయేలా 'జింగుచా' అనే ఫస్ట్ సింగిల్‌ను కాసేపటి క్రితమే రిలీజ్ చేశారు. ఈ పాటకు కమల్ హాసన్ సాహిత్యాన్ని అందించారు. ఇక రెహమాన్ బాణీ ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసభరితంగా ఉంది.

థగ్ లైఫ్ చిత్రాన్ని తమిళనాడులో రెడ్ జెయింట్ మూవీస్, ఓవర్సీస్‌లో హోమ్ స్క్రీన్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో, AP ఇంటర్నేషనల్ సంయుక్తంగా రిలీజ్ చేస్తున్నాయి. ఇక నార్త్ ఇండియాలో పెన్ మరుధర్ సినీ ఎంటర్‌టైన్‌మెంట్, తెలుగులో శ్రేష్ట్ మూవీస్ ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నాయి. కర్ణాటకలో ఫైవ్ స్టార్ సెంథిల్ భారీ ఎత్తున విడుదల చేస్తోంది.

థగ్ లైఫ్ ఆడియో హక్కులను సారెగామా భారీ రేటుకి సొంతం చేసుకుంది. ఈ చిత్ర డిజిటిల్ హక్కుల్ని నెట్‌ఫ్లిక్స్ చేజిక్కించుకుంది. జూన్ 5, 2025న ప్రపంచవ్యాప్తంగా థగ్ లైఫ్ థియేటర్లలో విడుదలకు సిద్ధం అవుతోంది. జస్ట్ గ్రో ప్రొడక్షన్స్ సహకారంతో థగ్ లైఫ్ ఫెస్టివల్‌ను కూడా టీం ప్రకటించింది. ఇది మే 23వ తేదీన శుక్రవారం నాడు ఆస్ట్రేలియాలోని సిడ్నీలో ఈ ఈవెంట్ జరగనుంది. ఆ మ్యూజికల్ ఈవెంట్‌లో ఏఆర్ రెహమాన్ కూడా ప్రదర్శన ఇవ్వనున్నారు.

థగ్ లైఫ్‌లో కమల్ హాసన్ రంగరాయ శక్తివేల్ నాయకర్‌గా నటించారు. శింబు, త్రిష కృష్ణన్, ఐశ్వర్య లక్ష్మి , అశోక్ సెల్వన్, అభిరామి, జోజు జార్జ్, నాసర్, అలీ ఫజల్, సన్యా మల్హోత్రా వంటి అనేక మంది ప్రశంసలు పొందిన నటీనటులు ముఖ్య పాత్రలను పోషించారు.


Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756